RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 10(1) Monthly October 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



తురగా జానకీ రాణి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 10 (1) - October 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu &
Chairman, BOS Philothrophy& Religion Studies,
Andhra University, Visakhapatnam.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) Ph.D
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.
7. **Prof. T. Ramaprasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani,** M.Sc., M.Ed., M.Phil., Ph.D.
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P. R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

రేడియో అక్కయ్య తురగ జానకీరాణి

సామాజిక కార్యకర్తగా, రేడియో అక్కయ్యగా, రచయిత్రిగా ప్రసిద్ధి గాంచిన తురగా జానకిరాణి 1936 వ సంవత్సరం ఆగష్టు 31న కృష్ణా జిల్లా మచిలీపట్టణంలో జన్మించారు. ఈమె విద్యాభ్యాసం మచిలీపట్టణంలోనే సాగింది. తెలుగు మరియు అర్థశాస్త్ర విభాగాల్లో స్నాతకోత్తర విద్యలను అభ్యసించారు. ఈమె ప్రముఖ స్త్రీవాద రచయిత చలంకు స్వయానా మనుమరాలు.

సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమంకోసం అహర్నిశలు శ్రమపడేవారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తుండేవారు. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థ సంక్షేమాధికారిగా బాధ్యతలు చేపట్టారు. బాగా వెనుకబడిన గిరిజన తెగలకు కూడా తన సేవలందించారు. వాంభిడి, అడ్డ తీగలు, అశ్వారావుపేట మొదలగు గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు కుటుంబ మరియు శిశు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. జానకీరాణి 'సుభాషిణి' బోర్డు అధికార పత్రికకు సంపాదకత్వం వహించారు. గిరిజన తెగలకు చేయూతనిస్తూ వారి హక్కులను వారికి తెలియజేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేశారు. 1974 సంవత్సరంలో ఆల్ ఇండియా రేడియోకి ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆమె పదవిలో ఉన్నంతకాలం మహిళల కోసం కొత్త ప్రయోగాలు చేశారు. స్త్రీల సమస్యలపై ముప్పై సంవత్సరాల క్రితమే "ఇది నా సమస్య అనే స్త్రీల కార్యక్రమం నిర్వహించారు. అప్పట్లో ఈ కార్యక్రమం పాఠకుల్ని విశేషంగా ఆకర్షించింది.

ఒకవైపు వృత్తిరీత్యా సంఘసేవా కార్యక్రమాలు, రేడియో కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరొకవైపు ప్రవృత్తిపరంగా తనకు ఎంతో ఇష్టమైన సాహిత్యంపై కూడా తనదైన ముద్రను వేసుకున్నారు. చలం మనుమరాలు కావడంతో సాహిత్యపు వాసనలు అబ్బి మూడు కథా సంకలనాలు, రెండు నవలలు, రేడియో నాటకాలను సంకలనం చేశారు. చేతకాని నటి కవితా సంకలనం వెలువరించారు. తరుగా జానకీ రాణి కథల సంపుటి, మా తాతయ్య చలం అనే లేఖా సాహిత్యాల అనువాద గ్రంథాలు, 35 పిల్లల పుస్తకాలు, వివిధ అంశాలపై దేశ విదేశాలలో వందలకొద్దీ సందర్భాల్లో పాల్గొని వ్యాసాలు సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం, పింగళి వెంకయ్య స్మారక సత్కారం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాలు, బాలబంధు, బాల సాహితీరత్న, సుశీల నారాయణరెడ్డి సాహితీ సన్మానం మొదలగు గౌరవ సన్మానాలను అందుకున్నారు. ఆంధ్ర మహిళా సభ, ఆంధ్ర యువతీ మండలి, శ్రామిక విద్యాపీఠం వంటి సంస్థల్లో ప్రముఖ పాత్ర పోషించారు. లోక్‌సత్తాలో క్రియాశీలక సభ్యురాలు. యూనిసెఫ్ సేవ్ ది చిల్డ్రన్, యూకే, ఎన్‌సీఈఆర్‌టి వంటి సంస్థలకు సమాచార సలహాదారుగా సేవలందించారు. ఆరున్నర దశాబ్దాల పాటు తెలుగు సాహిత్యంలో కలిసి పయనించిన జానకీరాణి విలక్షణ రచయిత్రి, రేడియో అక్కయ్యగా, సామాజిక కార్యకర్తగా పేద బడుగు బలహీన వర్గాల వారికి సేవలందిస్తూ అక్టోబర్ 15, 2014 సంవత్సరంలో హైదరాబాద్‌లో పరమపదించారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Contents (విషయ సూచిక)

1.	వేంకట పార్వతీశ్వర కవులు - ఏకాంతసేవ	- డా॥. డి.ఉదయకుమారి	6
2.	జయంతి ప్రకాశ శర్మ కథలు-కుటుంబం, మానవతా విలువలు	- మొండి స్వామి	8
3.	సి.నా.రె. వచన కవితలో భావ చిత్రాల వైవిధ్యం	- ఆలకుంట్ల యాదయ్య	14
4.	బహుజనులు - సాంఘిక జీవన చిత్రణ	- బి. సత్యనారాయణ	19
5.	స్వర్గారోహణ పర్వము - కథా కథనం	- జక్కె పద్మ	26
6.	అంతరించిపోతున్న మానవత్వం - ఆచరించాల్సిన మార్గం	- డా॥. జె. వి. సుధీర్ కుమార్	29
7.	సిద్దిపేట సాహితీ వనంలో తొంభైరెండేళ్ళ గాంధీ	- పరుమల భరత్	31
8.	ప్రపంచీకరణ - వ్యవసాయ రంగం - గ్రామీణ స్థితిగతులు		
9.	ఆనందరావు పట్నాయక్ కథలు - సామాజిక విశ్లేషణ	- తోట రామకృష్ణ	38
10.	దేశ భక్తిని ప్రబోధించే ఖండ కావ్యం - పృథ్వీసూక్తమ్	- యాదగిరి	43
11.	తెలంగాణ దళిత కథ - విమర్శ, ప్రతి విమర్శ	- భీమరాం దిలీప్‌చంద్ర	52
12.	గ్రామదేవత - దండు మారెమ్మ గేయాలు	- పి. శాలిని	58
13.	మౌఖికం నుండి దృశ్య మాధ్యమంలోకి జానపద సాహిత్యం, కళలు	- డా॥. సకినాల పౌలు	61
14.	కొర్రాజుల పటం కథ - చారిత్రక నేపథ్యం	- డా॥. పిట్టా శాంతి & - డా॥. పెండ్యాల లావణ్య	69
15.	Understanding Cultural Poetics in Pedigree	- Aditi Bist & - Dr. Hemalatha K	73
16.	Kurt Vonnegut's Breakfast of Champions - A Metafictional Study	- Ch. Maruthi	76
17.	Power of Female Agency : Writing the Self and the Body in Devotion	- Disha Pokhriyal	80
18.	Tribal and Non Tribal Secondary School Teachers Effectiveness of using Information and communication Technology (ICT) in Relation to Usage of Computers	- Dr. Sridevi Gugulothu	85
19.	Documenting Subaltern Music Instruments	- Dr. Chandraiah Gopani	90
20.	Conflict of Man and Nature in Earnest Hemingway's novel *The Old Man and the Sea*	- Dr. Narasimha Murthy S V	95

21.	Representation of Cultural identity in Malayalam movie: A special reference study with the movie *Angamaly Diaries*.	- Arya M & - Dr.S. Rajesh Kumar	104
22.	An Introduction to Sandesakavya	- Dr. Asa Devi. G	112
23.	Work Place Harassment Impact on Organisation (Care about WHAT you say HOW you say it... Before you say it)	Dr. Shanmukha Rao Padala	115
24.	Four Decades of Writing Poetry	- K. Naresh & - Dr. G. Hampamma	122
25.	Achievement Motivation of Prospective Teachers in Relation to their Lifestyle	- Dr. Sandeep Kumar	134
26.	A Brief note on Phonological Processes of Lambada	- Krishna Banothu	146
27.	Smart and Assistive Technology for Creating Inclusive School Learning Spaces	- Dr. P. William Benarji, - Dr.R.S.S. Nehru & - Dr. P. Janardhana Kumar Reddy	151

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వేంకట పార్వతీశ్వర కవులు - ఏకాంతసేవ

- డా॥. ఓ.ఉదయకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్-కం-డిప్యూటీ డైరెక్టర్, ప్రసారాంగ,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ఆధునిక తెలుగు సాహిత్యంలో మధురభక్తిని స్పష్టంగా ప్రకటించిన కవులలో ప్రథమగణ్యులు వేంకట పార్వతీశ్వర కవులు. ఈ ప్రణయశాఖలో అగ్రగణ్యమైనది వీరి 'ఏకాంతసేవ'. మధురభక్తి శాఖకు ప్రతినిధి కావ్యంగా సినారె దీనిని తమ సిద్ధాంత వ్యాసంలో వర్ణించారు. 1922లో ప్రచురింపబడిన ఈ కావ్యమే తదనంతర కవులను, కావ్యాలను ఈ శాఖవైపు మళ్లించిందనడం అతిశయోక్తి కాదు.

"ఏకాంతసేవ యట్టి మహాగ్రంథాలలో నగ్రస్థానమున లంక రించినవానిలో నొకటి.
కవనమున కుండవలసిన లక్షణము లన్నియు నిద్దానికి సంపూర్ణంగా కలవు.
నూతనాంధ్ర సారస్వతములో నిట్టి కావ్యము వేరొకటి లేదని నా నమ్మకము ఇది
భాగవతమువలె పఠింపదగినది. ప్రేమింపదగినది. శిరసావహింపదగినది. వేయేల
.....!? ఇదివిమర్శాతీతము. వంగభాషకు రవీంద్రుని గీతాంజలి యెట్టిదో మన
యాంధ్రమునకీ మహాకవుల యేకాంతసేవ యట్టిదని నా యభిప్రాయము..."

కృష్ణశాస్త్రి గారి ఈ మాటలు 'ఏకాంతసేవ' విశిష్టతను స్పష్టం చేస్తున్నాయి. పై వ్యాఖ్యలో ఏకాంతసేవను భాగవతంతో పోల్చారు కృష్ణశాస్త్రి. అంటే మధురభక్తి విషయంలో ఈ కావ్యం ఏ స్థాయిని అందుకొన్నదో గ్రహించవచ్చు. భక్తుడు తనను తాను ప్రేయసిగా సంభావించుకొని జీవితేశునికోసం వేదన పడడం, పరితపించడం, అన్వేషించడం, కోకిలలు - తుమ్మెదలను సఖులుగాను, పూవులను రథాలుగాను అనుకొని సందేశాలు పంపడం వంటి ఇతివృత్తంతో ఈ కావ్యం సాగింది. కవి(కవులు) స్వయం నాయికగా భావించుకొని నాయకుడైన పరమాత్మ కృష్ణుని కోసం పడే వేదన వివిధ స్థితులను, వివిధ రీతుల్లో వర్ణింపబడిందీ కావ్యంలో! కేవల విరహ వర్ణనమే కాక అందందు సాయుజ్య విషయం కూడా ప్రసక్తమైనది. ఇందలి అన్వేషణము భౌతికము, లౌకికము కాదు. అనిర్వచనము అవ్యక్తము అయిన అనుభూతిని కలిగించే రచన ఇది. అదే మధురభక్తికి ప్రధాన లక్షణం.

"ఈ అల్పశక్తితో నీ రేనుకణము ఈ మహత్తత్వము నందెనసిన దాక
ఈ ప్రేమరసముతో నీ యల్లవీచి ఈ సుధార్ణవము సందెనసిన దాక
ఈ సేహారనముతో నీ దీపకళిక ఈ దివ్య తేజమునందెనసిన దాక
ఈ పరీమళంబుతో నీ కప్పురంబు ఈ మహా నిలమునం దెనసిన దాక
ఈ చిన్ని.... సుడులతో ఈ ప్రేమగీతి ఈ దివ్య నాదమం దెనసిక దాక
ప్రాణేశ! నీ దివ్యపాద పద్మముల భావించి సేవించి భక్తి బూజింతు..."

మధురభక్తికి ఆత్మసమర్పణ ప్రధాన లక్షణం. ప్రేమ అహంకారాన్ని సహించదు. ప్రియుని పాదరేణువైపోతే చాలనే భావనతో, అంకితమైపోవాలనే తపనతో వెలువడిన ఈ వాక్యాలలో ప్రాణేశ్వరునికి ఉత్తమత్వ, ఉన్నతత్వం కూడా ప్రకటింపబడుతున్నాయి. అటువంటి నిరంహంకార, అవ్యాజస్థితిలోనే భక్తికి లేదా ప్రేమకు సార్థకత ఏర్పడుతుంది. రేణుకణము, అల్లవీచి పదాలు పై వివరణకు సమర్థనాలు. తన ప్రాణాంతం వరకు నిరంతరం ప్రాణేశ్వరుని ఆరాధనలోనే మునిగిపోవాలని

ప్రేయసి భావన.

జీవితేశునికి ప్రేయసియే భార్య అయినా, తల్లైనా, తండ్రైనా అన్నీ తానే అయి, అతడే తన సర్వస్వమని సకల సేవలతో ప్రియుని లాలిస్తుంది. సేవిస్తుంది. తరిస్తుంది. దానికై తపిస్తుంది.

''ఆకలైన యెఱుంగనైతివేమయ్య
అరగింపగ వేళయయ్యె రావయ్య...,''
అనడంలో ఈ భావమే వ్యక్తమౌతోంది.
ప్రకృతి యదియేమొ రాగసంపన్నమయ్యె
భావమదియేమొ ఆనందడభరితమయ్యె
జిత్తమదియేమొ ప్రేమ సంసిక్తమయ్యె
దేహమదియేమొ సాత్వికాధీనమయ్యె
విభుని శ్రీ పాదముల గొల్చు వేశయేమొ
రమణు నేకాంత సేవకు సమయమయ్యె...''

విభు సేవకై వేగిరపడే ప్రేయసి (గోపిక) చిత్తస్థితి ఇక్కడ వర్ణింపబడింది. మన మనసులో మెదిలే భావాలే లోకమంతా నిండినట్లు భావించడం లోక సహజం. తన మనసులోని పరవశం, చిత్తమందలి 'ప్రేమ సంసిక్త' భావం వంటి వాటితో పాటు దేహం 'సాత్వికాధీనం' కావడం వంటి అన్ని విషయాలు విభుసేవకు సమయమైందని భావించింది గోపిక. సాత్వికాధీనం అనడంలో అహంకార రాహిత్య భావన ప్రతిబింబిస్తున్నది. ఇది కూడ మధురశక్తి లక్షణంగా భావించవచ్చు.

''ఆత్మ సాక్షిగా నంతరంగాల యమున
జెలగు నీ మూర్తినే బెండ్లి చేసికొంటి
ప్రియుడనగు నీకె నను సమర్పించుకొంటి...''

ఆత్మార్పణము మధురభక్తికి చివరి గమ్యం. అత్యంత ప్రధాన లక్షణం. అదే సాయుజ్యం.

''హృదయేశ నీ విచ్ఛయింపని నాడు
బంగారు వీణతో బనియేమి నాకు....''

కేవలం ప్రియునికే తనసర్వస్వమును ధారవోసి తపించిన ప్రేయసి భావమిది. బంగారు వీణె ఆమె జీవితం. ఆమె సర్వస్వం. హృదయేశుడు కాదనినపుడు ఆమెకా జీవితంతో పనిలేదు. విభునికోసమే తన జీవనము అని ఆమె భావించి తత్సమర్పణకై ఆమె పరితపించినది. ఇది మధురభక్తికి పరాకాష్ట.

ఈ కావ్యంలో గోచరజగత్తును, అలౌకిక తత్త్వంతోను, అధిభౌతిక స్థితులను ఆధాత్మికంతోను సమ్మేళనం చేసిన రచనా విధానం కనిపిస్తున్నది. ప్రతీకాత్మకంగాను, సంకేత రూపంగాను ఈవిషయం వివరింపబడింది. ఇది భావ తీవ్రతకై కవులు ఎంచుకొన్న మార్గమే కాని అస్పష్టత కాదన్నది వాస్తవం.

''ప్రాచీనాంధ్ర శతకకర్తల భక్తిపాకము, కృష్ణ కర్ణామృతము,
కృష్ణలీలాతరంగిణి మున్నగు వానిలోని రాధామాధవుల శృంగారము మిళితమై 'ఏకాంతసేవ'గా వెలువడింది.''

కేవల గోపీకృష్ణ ప్రణయాన్ని వివరించిన ఈ కావ్యం మధురభక్తికి ఒక నిర్మాణాత్మకమైన రూపమిచ్చినట్లుగా చెప్పడం తప్పకాదు. తదనంతర కవులను ప్రభావితం చేసిందనడం అతిశయోక్తి కాదు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జయంతి ప్రకాశ శర్మ కథలు – కుటుంబం, మానవతా విలువలు

– మొండి స్వామి, పరిశోధక విద్యార్థి , తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

జయంతి ప్రకాశ శర్మ విజయనగరం జిల్లా బొండాడ వీధిలో పుట్టారు. విజయనగరంలోనే విద్యాభ్యాసం గడిచింది. తండ్రిగారు జయంతి కామేశ్వరరావు, తల్లిగారు జయంతి రామలక్ష్మి. జయంతి ప్రకాశశర్మ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేసారు. ఈయన రచనలు 1) ఎడారి పరుగు (కథల సంపుటి) 2) అయ్యకోనేరు గట్టు కథలు.

'మనష్యా మానుషా మర్త్యా మనుజా మానవా నరాः' అని అమరకోశం పేర్కొంటుంది.

మనువు వలన పుట్టినవారు మనుష్యులు, మృత్యువును పొందువారు మానవులు, మర్త్యలోకము (భూలోకము) నందు పుట్టినవారు మానవులు. మానవునిగా జన్మనొందిన తరువాత భూమిపై కొన్ని సంబంధాలు ఏర్పడతాయి. అవే మానవ సంబంధాలు. ఒక మనిషికి సాటి మనిషితో ఉండే సంబంధాలు 3 విధాలుగా ఉంటాయి. దేహ సంబంధాలు, వైదిక సంబంధాలు, మనోగతమైన సంబంధాలు.

జీవుడు ఒక శరీరంలో ప్రవేశించగానే ఏర్పడే అనుబంధాలు, జీవుడు ఉన్నంతకాలం ఉండే అనుబంధాల దేహ సంబంధాలు, అమ్మ, నాన్న, అక్క, అన్న చెల్లి, తమ్ముడు మొదలైనవి. వేద మంత్రముల ప్రమాణంగా వేసిన మూడు ముళ్ళ అనుబంధంతో ఏర్పడే సంబంధాలు వైదిక సంబంధాలు భర్త, అత్త, మామ మొదలైనవి. జన్మత: కానీ, వైవాహిక బంధం వల్ల కానీ కాక మనుసు రీత్యా, ఆచరించేటటువంటి పనులు రీత్యా పరిచయమై మనసును, మనుగడను ప్రభావితం చేసే సంబంధాలు. గురువు, స్నేహితులు, వృత్తిరీత్యా ప్రవృత్తి రీత్యా పరిచమయ్యేటటువంటి వ్యక్తులు.

ఈ మానవ సంబంధాల మధ్య మనుగడ సాగించే మనిషి పాటించే విలువలను బట్టి అతడు ఉన్నత పథానికి, హీన పథానికి, పునరావృత్తి రహిత పథానికి చేరుకుంటాడు. ఆయా కర్మలను ఆచరించేటపుడు అనుసరించే మంచి చెడు మార్గాలు అతని గమ్యాన్ని నిర్ధేశిస్తాయి. సాటివారితో సత్సంబంధాలు కలిగిన వారు మాత్రమే సఫలీకృతులు కాగలరనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

మనం చిన్నతనం నుండి నిరంతరంగా, స్థిరంగా మన తల్లిదండ్రుల నుండి, పెద్దల నుండి, ఇరుగు పొరుగు వారి నుండి సమాజం నుండి విలువలను నేర్చుకుంటూనే ఉంటాము. ఇవి అంతర్గతంగా మనలోని వ్యక్తిత్వాన్ని, మనలోని ఆలోచనలను, కార్యాచరణను ప్రభావితం చేస్తాయి.

కృతజ్ఞత భావంతో, స్నేహపూర్వకంగా, మర్యాద పూర్వకంగా ఉదాత్తమైన భావాలను కలిగి ఉంటూ, ఇతరులతో మంచి సంబంధాలు కలిగి ఉండటం, మంచి నిర్ణయాలలో పాలు పంచుకోవడం, హృదయ పూర్వక పరివర్తనను కలిగి ఉండడం మొ॥ విలువలను వ్యక్తి తప్పక అలవరచుకోవాలి. వ్యక్తి కలిగి ఉండవలసిన మానవీయ, నైతిక విలువలను గూర్చి తెలుగు సాహిత్యంలో పలుచోట్ల, పలుమార్లు అనేక మంది కవులు ప్రస్తావించారు. ఆంధ్ర సాహిత్యంలో విశేష ప్రాచుర్యం పొందిన 'కథా ప్రక్రియ'లో జయంతి ప్రకాశ శర్మగారు 100కు పైగా కథలు రాశారు. వాటిలో కొన్ని కథలను పరిశీలించి వాటిలోని మానవతా విలువలను విశ్లేషించే క్రమంలో కుటుంబ వ్యవస్థలోని మానవ విలువలను అంచనా వేస్తున్నాను.

దారి తప్పిన మనుషులు :

కథానాయకుడు చిన్న కంపెనీకి మేనేజర్‌గా ఉంటాడు. అతనికి సంస్కరణ భావాలు అంటే మిక్కిలి

ఎక్కువ. ఎవరైనా ఏదైనా కొంచెం పొగిడితే చాలు ఎంత సహాయం చేయడానికైనా వెనుకాడడు. దీన్ని ఆసరాగా చేసుకుని కంపెనీలో పని చేసే వాళ్ళందరూ ఈయన్ని ఏదో విధంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నం చేస్తుంటారు. కానీ మానవతా సంబంధాలు పెంపొందించాలనే ఆలోచన గలవాడు కావడంతో అందరితో ఆ విధంగానే కలిసిపోతూ పని చేస్తుంటాడు. కంపెనీలో ప్రమోషన్ ఇప్పించటం, ఎవరైనా పెళ్ళిళ్ళకి, పండగలకి ఆర్థిక సహాయం చేయటం, ఆఫీస్‌కి వచ్చి అవసరం కోసం అడుక్కునే వాళ్ళకి అందరి దగ్గర డబ్బులు వసూలు చేసి ఇవ్వడం లాంటివి చేస్తూ ఉంటాడు. ఒక సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా అతనికి గుర్తింపు లభిస్తుంది. ఈ విషయంలోనే అతనికి తన భార్యకు అనేక పొరపొచ్చాలు వస్తాయి.

ఒకరోజు ఆఫీస్ అవ్వగానే ఇంటి ముఖం పడతాడు. ఆ దారిలో ఒక కొండ అడ్డుగా ఉంటుంది. కానీ రిక్షా వాళ్ళు కడుపు నింపుకోవడం కోసం ఎంత పెద్ద ఘాటీ అయినప్పటికీ రిక్షా లాగుతూనే ఉంటారు. ఇలా ఒక వ్యక్తి రిక్షా లాగటం చూసి అతని మనసు చలించి పోతుంది. ఆ కొండ దగ్గర్లోనే నాయకుని ఇల్లు కావడంతో ప్రతీ రోజు వచ్చే ముందు వెళ్లే ముందు ఇలాంటివి చూస్తూనే ఉంటాడు. అవసరం ఉన్నప్పుడు సహాయం కూడా చేస్తుంటాడు. ఆ మార్గంలో రిక్షా ఎక్కి వెళ్లడం అంటే తనకు మహా ఇబ్బంది అనిపిస్తుంటుంది. రిక్షా వాళ్లు పడే అవస్థలు చూసి, రిక్షా బేరమాడినప్పటికీ, ఆ డబ్బులు ఇచ్చేసి వెనక్కు తిప్పి పంపిన సందర్భాలు అనేకం ఉంటాయి.

ఒక రోజు ఇలాంటి పరిస్థితిలోనే నడుచుకుంటూ వస్తూ ఉంటాడు. ఒక రిక్షా వ్యక్తి రోడ్డు మీద బండి లాక్కుంటూ వస్తుండటం గమనిస్తాడు. అస్థిపంజరానికి అటు ఇటుగా ఉన్న అతనికి 50 సంవత్సరాలు పైనే ఉంటాయి. రిక్షానిండా సామాన్లు ఉంటాయి. బరువు ఎక్కువగా ఉందని గుర్తిస్తాడు. ఆ ఎత్తులో లాగలేక తెగ అవస్థ పడుతుంటాడు. ఐదడుగులు ముందుకు వేస్తే అర డుగులు వెనక్కి పోతుంటుందా బండి. జనమంతా అలా చూస్తుంటారు తప్ప ఎవరూ సహాయం చేయరు.

వెంటనే అప్రయత్నంగా కథానాయకుడు వెళ్లి అతని హోదాను పక్కనపెట్టి, అక్కడి పరిస్థితులన్నీ మర్చిపోయి, బ్రీఫ్ కేస్‌ని బండి మీద పెట్టి రిక్షాబండిని కొండ ఎక్కేవరకూ తోస్తాడు. సూటుబూటు వేసుకుని బండి తోస్తూ వస్తున్న అతన్ని జనం వింతగా చూస్తారు. వారిని అతను పట్టించుకోడు. బండి తోస్తూనే ఆ రిక్షా వ్యక్తి గురించి అడుగుతాడు. రోజంతా కష్టపడితే ఐదు రూపాయలు వస్తుంది అని చెప్తాడు. నలుగురున్న సంసారాన్ని ఈ ఐదు రూపాయలతోనే పోషించాలని చెప్తాడు. అతని కష్టాలు తెలిసి చాలా బాధపడతాడు కథానాయకుడు. చివర్లో వెళ్ళిపోతూ జేబులో నుంచి పది రూపాయలు తీసి అతనికిచ్చి వెళ్ళిపోతాడు. కృతజ్ఞతగా ఆయన వంక చూస్తూ ఉండిపోతాడు. ఆ సంఘటన జరిగిన తర్వాత ఇంటికి వచ్చి ప్రశాంతంగా నిద్రపోతాడు. గంట తర్వాత లేచి చీకట్లు కొద్దిగా కమ్ముతూ ఉన్న సమయంలో ఇంటి ఆవరణ బయటకు వచ్చేసరికి, అక్కడ ఒక సారా కొట్టు, ఒక బ్రాందీ కొట్టు కనిపిస్తుంటాయి. ప్రతి రోజు ఈ సమయానికి బయటికి వచ్చి ఒక గంట సేపు నడవడం అతనికి అలవాటుగా ఉండడంతో ఆ మార్గంలో నడుస్తూ ఉంటాడు. అదే రోజు అతను ముందు ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి అతనికి దారివ్వకుండా మాట్లాడుకుంటూ పోవడం చిరాకు కలిగిస్తుంది. అయినాసరే వాళ్ళ వెంటే తన పని తాను చేసుకుంటూ వెళ్తుంటాడు. వాళ్ళు మాట్లాడుకుంటున్న మాటలు ఇతని చెవిలో సూటిగా పడుతుంటాయి. ఆ ఇద్దరిలో ఒకతను ఓ ఎర్రి బాగులోడు రిక్షాబండి వెనక నుంచి తోయడమే కాకుండా, నా మీద జాలి పడి ఓ పది రూపాయలు కూడా ఇచ్చాడు.ఆ డబ్బుతోనే ఈ రోజు పుల్లు కొట్టాను అనేసరికి ఒక్కసారిగా మధ్యాహ్నం జరిగిన సంఘటన గుర్తొస్తుంది కథానాయకునికి. ఆ మనిషి ఈ

మనిషని నమ్మకం కుదుర్చుకుని, తనలోతాను ఆవేదన పడతాడు.

సమీక్ష :

సమాజంలో మానవతా విలువలు గురించి కనీసం ఆలోచించాల్సిన అవసరముందని తెలియజెప్పిన కథ ఇది. మానవత్వం అనే మాటను తుంగలో తొక్కుతున్న మనుషులు వ్యవస్థలో విపరీతంగా పెరగటం ఈ మధ్యకాలంలో కనిపిస్తున్న వైనం. సాటి మనిషిని మనిషిగా గుర్తించని మనుషులు తనని మాత్రం మనిషిగా గుర్తించాలని కోరుకుంటారు. తన వరకూ వస్తే మానవ విలువలు పాటించాలని ఆరాటపడుతుంటారు. నిజానికి ఇలాంటి వ్యక్తుల్లో మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఉండదు. విలువలకు అసలు ప్రాముఖ్యత ఉండదు. అందుకే రచయిత జయంతి ప్రకాశశర్మ 'దారి తప్పిన మనుషులు' అనే కథను నేటి సమాజానికి అనుగుణంగా చిత్రించారు. కథలోని పాత్రలు మూడే అయినప్పటికీ ఆ పాత్రల ద్వారా చెప్పిన విశేషాలు మాత్రం పరిశీలిస్తే మానవ విలువలు ఏ విధంగా ఉన్నాయనేది స్పష్టంగా తెలియవస్తుంది. ఈ కోణంలో పరిశీలన చేస్తే మానవ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే పాత్ర ఒకటైతే, అసలు మానవతా విలువలు అంటే తెలియని పాత్ర మరొకటి ఈ కథలో దర్శనమిస్తుంది. పాత్రలపరంగా వైవిధ్య భరితమైనదిగా తీర్చిదిద్దినప్పటికీ, రెండింటి పాత్రల మధ్య వైవిధ్యం చూపించి చిత్రించిన విధానం ఆసక్తిగా కనిపిస్తుంది. ఈ రెండు పాత్రలకు పేరు పెట్టలేదు రచయిత. కానీ ఒక పాత్ర ఒక చిన్న కంపెనీకి యజమాని. మరొక పాత్ర రిక్షా నడుపుకునే వ్యక్తిగానే పరిచయం చేశాడు. ఒక పక్క కథానాయకుడైన కంపెనీ యజమాని మానవతా విలువలకు ప్రాధాన్యత ఇస్తూ జీవితాన్ని గడుపుతుంటే, మరోపక్క రిక్షా నడుపుకునే వ్యక్తి వాటిని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తూ ఉంటాడు. ఈ రెండు పాత్రల్లో వైవిధ్యం సమాజంలో అనేక వ్యక్తుల్లో కనబడుతుంటుంది. ఈ రెండూ ఇలా చిత్రించడానికి ప్రధాన కారణం కూడా నేటి వ్యవస్థలో మనుషుల తీరుని తెలియజెప్పడం కోసమేనని అర్థం చేసుకోవచ్చు.

ఎక్కడైనా సహాయం కావాలని అని ఎవరైనా అడిగితే ముందు వెనుక ఆలోచించకుండా సహాయం చేసే మనస్తత్వం కలిగినవాడు కంపెనీ యజమాని. ''ఈ సమాజంలో బ్రతుకుతున్నందుకు సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు మనిషికి చేతనైన సహాయం చేయటం మన విధి అనేదే నా సిద్ధాంతం'' అని కంపెనీ యజమాని చేత చెప్పించిన మాటలు బట్టి సమాజంలోని మనుషుల దృక్పథాలను పూర్తి స్థాయిలో అంచనా వేసినట్లుగా రచయితను అర్థం చేసుకోవచ్చు. అలాగే ''నా నడవడికలో గాని, దృక్పథంలో గాని మార్పు రాలేదు. మార్చుకోవాల్సిన అవసరం కూడా లేదు'' అనే మాటలు మానవతా విలువలు కలిగిన యజమానికి అన్వయించడం అక్కడ చెప్పుకోదగ్గ విషయం. అయితే ఇలాంటి తత్వం ఉన్న వాళ్ళని మానవ సంబంధాలకు విలువ ఇవ్వని వారిగానే పరిగణించాలి.

మానవతా కోణంలో ఆలోచించే వాళ్ళు చాలా సులభంగా మోసపోతుంటారు. అటువంటి మోసాన్ని ఈ కథలో చెప్పించి, నిత్యం మనకు ఎదురయ్యే విషయాలను తెలియజెప్పే ప్రయత్నం రచయిత చేయటం ప్రధానంగా కనిపిస్తుంది. లాగలేక లాగలేక లాగుతున్న రిక్షా బండి వ్యక్తిని చూసి, అతని కష్టాన్ని గమనించి సహాయం చేయడానికి వెళ్తాడు కంపెనీ యజమాని. అతని కష్టాన్ని తెలుసుకుని కొంత సొమ్మును కూడా ఇస్తాడు. ఇలా ఇవ్వడంలో అతనిలో ఉన్న మానవతా దృక్పథాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రతి మనిషి కూడా ఇలాంటి తత్వాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పడంతో పాటు చేసే సహాయంలో మంచి చెడ్డలను గమనించాల్సిన అవసరం ఉందని కూడా ఈ పాత్ర చిత్రణలోనే తెలియజేశాడు రచయిత. సహాయం చేసి ఇంటికి వచ్చిన కంపెనీ యజమాని అదే రోజు సాయంత్రం తన ఇంటి ముందు ఇద్దరు వ్యక్తులు కడుపునిండా మద్యం

సేవించి వెళ్తున్నట్లు గమనిస్తాడు. అందులో ఒక వ్యక్తి మాటలు అతనికి బాధ కలిగిస్తాయి కారణమేంటంటే, అదే రోజు అతని కష్టాన్ని చూసి సహాయం చేసిన వ్యక్తి ఇతను. అలాగే సహాయం పొందిన వ్యక్తి అతను. ఇలాంటి వ్యక్తికా నేను సహాయం చేసింది అని అతను ఆలోచించుకుంటే నిజానికి ఇలాంటి దృశ్యాలు సమాజంలో అనేక చోట్ల దర్శనమిస్తూనే ఉన్నాయి.

కంపెనీ యజమానిలో ఉన్న మానవతా పరిమళాలు సమాజానికి పరిచయం చేయాలనే ఆలోచనతో పాటు, వ్యవస్థలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉందని, రచయిత ఇతివృత్తాన్ని ఈ విధంగా మలిచారనిపిస్తుంది. కథానాయకుడు లాంటి వ్యక్తులు ఇంకా ముందు వెనక ఆలోచించడం సమాజంలో కనిపిస్తూనే ఉంది. అందుకే మనిషిని మనిషిగా గుర్తించే ప్రయత్నం చేశాడు రచయిత. గుర్తింపు ఉంది కాబట్టే ఆ రిక్షా మనిషికి సహాయం చేయగలిగాడు. కానీ అతను చేసిన సహాయాన్ని బూడిదలో పోసిన పన్నీరులా తీసిపారేసాడు రిక్షా నడిపే వ్యక్తి.

కంపెనీ యజమానిలో ఉన్న మానవతా దృక్పథం కనీసం ఒక్క శాతం కూడా రిక్షావాడిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. మొత్తానికి రెండు పాత్రల మధ్య వ్యత్యాసం గమనిస్తే మానవ సంబంధాలకు విలువిచ్చే పాత్ర ఒక పక్క చిత్రిస్తూనే, వాటిని తుంగలో తొక్కే పాత్ర మరొక పక్కన చిత్రించి సమాజపు తీరుని ఎండగట్టినట్లు అర్థం చేసుకోవచ్చు. సమాజం మీద, వ్యవస్థ మీద ఇంత లోతైన విశ్లేషణ, పరిశీలన రచయితకు ఉంది కాబట్టి ఈ విధమైన పాత్రల ద్వారా, ఈ రకమైన ఇతివృత్తాన్ని స్వీకరించి ఈ కథను మలిచారని అర్థం చేసుకోవచ్చు.

సగం మనిషి :

ఇద్దరు భార్యాభర్తలు బంధువుల ఇంట్లో పెళ్ళి కోసమని రైల్లో విజయవాడ బయలుదేరుతారు. రైలెక్కిన దగ్గర నుంచి ఇద్దరి మధ్య లోపల అనేక బేధాభిప్రాయాలతో గొణుక్కుంటుంటారు. బయటకి వ్యక్తం చేసుకోరు గానీ భార్యాభర్తలుగా కలిసిమెలిసి వెళ్లే ప్రయత్నం చేస్తారు. భర్త చేసే పనులు మంచివే అయినప్పటికీ అవి అర్థం చేసుకోలేని మనసు భార్యది. వ్యవస్థను వ్యవస్థలా నడిపించాలనేది ఆమె మనస్తత్వం. కొన్ని సందర్భాల్లో మనుషులందరినీ సమానంగా చూడ కూడదనేది కూడా ఆమె అభిప్రాయం. కానీ ప్రతీ మనిషి మీద నమ్మకం ఉంచాలనేది భర్త ఉద్దేశ్యం. ఈ ఇద్దరి దృక్పథాలు వేరు వేరు అవటం వల్ల వివిధ సందర్భాల్లో అనేక పొరపొచ్చాలు వచ్చినప్పటికీ, భార్యభర్తలుగా 40 సంవత్సరాలు గడపడం వల్ల అర్థం చేసుకునే ప్రయత్నం ఇద్దరిలోనూ కనిపిస్తుంది.

రైలు బయలుదేరే ముందే అవసరానికి చిల్లర తీసుకురమ్మని భార్య చెప్తే, అతను పట్టించుకోడు. ఎవడైనా అవసరం అనుకుంటే వాడే ఇస్తాడులే అంటాడు. పిఠాపురం వచ్చాక స్టేషన్లో టీ తాగి, అతనికి 50 రూపాయలు ఇస్తే మళ్ళీ వస్తానని బయటికి దిగిన వ్యక్తి ట్రైన్ బయలుదేరే సమయానికి కూడా రాడు. దాంతో భార్య నేను చెప్పిన మాట మీరు వినరని, అన్ని సందర్భాల్లో మనుషుల మీద నమ్మకం ఉంచుకోవడం సమంజసం కాదని చెప్తుంటే, అదే సమయానికి చిల్లర ఇస్తానన్న వ్యక్తి మరల ప్రత్యక్షమయ్యి చిల్లర ఇస్తాడు. కానీ చిల్లర 50 రూపాయలకు ఇవ్వడం మానేసి, 10 రూపాయలకు మాత్రమే చిల్లరిస్తాడు. దీంతో అక్కడ కూడా కొంత నమ్మకాన్ని కోల్పోయినట్లవుతుంది. దీంతో ఇద్దరి మధ్య మళ్ళీ మళ్ళీ గొడవ మొదలవుతుంది.

ఇలా కాసేపటికి మౌనం ఆవరిస్తుంది. ఇద్దరిలో కూడా కొంత లోపం కనిపించేసరికి, ఆలోచనలలో ఉండాల్సిన తీరు ఇది కాదనిపిస్తుంది. చివరికి రైలు బయలుదేరి వెళ్ళిపోతుంది.

సమీక్ష :

ఈ కథలో ప్రధానంగా చెప్పుకోవాల్సిన అంశం మనిషి మీద నమ్మకం కలిగి ఉండటం. సాటి మనిషిని మనిషిగా గుర్తించనంత కాలం అతను కూడా మనిషి కాదు అనేది

రచయిత అభిప్రాయంగా వెల్లడవుతోంది. అయితే ప్రతీ మనిషి మన రక్త సంబంధీకులు అవ్వాల్సిన అవసరం లేదు గాని, మన అనుకునేవాళ్ళు కొంతమంది ఉన్నా, మరికొంతమంది మీద ఎంతో కొంత నమ్మకం ఉండాలనేది మనం అర్థం చేసుకోవాల్సిన ముఖ్య విషయం. అసలు నమ్మకమే లేకపోతే సమాజంలో బ్రతకటం చాలా కష్టం. ఇదే విషయాన్ని భర్త పాత్ర చేత చెప్పించిన రచయిత, కొన్ని సందర్భాల్లో మితిమీరిన నమ్మకం కూడా అనర్థాలకు దారి తీస్తుందని, అలాంటప్పుడు మానవతా దృక్పథం అనేది కనీసం ఒక స్థాయిలో కూడా చూడలేమని చెప్పడంలో రచయిత ఉద్దేశ్యం, అతను చేసిన ప్రయత్నం అవగతమవుతున్నాయి. ఇదంతా ఈ పాత్ర ధోరణిలోనే చిత్రింపజేశాడు రచయిత.

భార్య హెచ్చరించినప్పటికీ ఆ మాటను పరిగణలోకి తీసుకోకుండా, టీ అమ్ముకునే వ్యక్తిపై నమ్మకం ఉంచి యాభై రూపాయల నోటు ఇచ్చి ధీమాగా కూర్చోవడంలోనే అతని అతి నమ్మకం ఏంటో అర్థమవుతుంది. నిజానికి సాటి మనిషి మీద నమ్మకం ఉంచాల్సిన అవసరం ఉన్నా, ఆ సమయంలో అది ఎంతవరకు సమంజసమనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. అయితే ప్రతి మనిషి మోసం చేస్తాడనే దృష్టితోనే మనం జీవనం సాగిస్తే సమాజంలో ఎవరినీ నమ్మలేము. శాంతియుతంగా, ప్రశాంతంగా బ్రతకడం అనేది కష్టమవుతుంది. అలాగని ముందు వెనుకా ఆలోచించకపోతే ఉన్న జీవితాన్ని కూడా కోల్పోవాల్సిన అవసరం వస్తుందనేది రచయిత అభిప్రాయంగా తెలియవస్తుంది. కాబట్టి అదే అభిప్రాయాన్ని భార్య పాత్ర ద్వారా చెప్పించి, తను మోసపోయిన విధానాన్ని వ్యక్తీకరించే ప్రయత్నం చేశాడు రచయిత.

రైల్లో చిల్లర కోసం వెళ్లిన వ్యక్తి తిరిగి రాకుండా పోయినప్పుడు తన భార్యలో ఉన్న ముఖకవళికలు అతను తిరిగి డబ్బులు తీసుకువచ్చిన తరువాత కొంత ఊపిరి సలిపినట్లైంది. అయితే అంతకుముందు పారిపోయిన వ్యక్తిని చూసి, మానవత్వం ఉన్నవాళ్ళు చాలా తక్కువ అన్న భార్య కళ్ళల్లో మీరు మోసపోయారు అనే మాట పెదాల దగ్గరకు వచ్చి పోవడం స్పష్టంగా కనిపిస్తుంది. అయితే ఈ రెండు పాత్రల ద్వారా రచయిత చెప్పాలనుకున్న సందేశం పరిశీలిస్తే, మానవ విలువలు అనేవి మనం ఎదుటి వారి మీద ఉంచే నమ్మకం మీద ఆధారపడి ఉంటాయని, అవి లేనప్పుడు మనిషిని మనిషిగా గుర్తించే అవకాశం కోల్పోతామని తెలియజెప్పడమేనని అర్థమవుతుంది. అందుకే ''మనిషి మీద నమ్మకం ఉంచడం మన కనీస కర్తవ్యం అనేది నా వాదన'' అనే భర్త మాటల్లో ఎంతైనా నిజం లేకపోలేదు. ఆ నిజాన్ని సమాజంపై ఉన్న పరిశీలన మీదే అర్థం చేసుకోవాలి గాని, ఆలోచన లేకుండా గర్వంతో ముందుకు వెళ్ళకూడదనేది రచయిత ఉద్దేశ్యంగా అర్థం చేసుకోవచ్చు.

ఒక సందర్భంలో భార్య ఇలా అంటుంది ''మీరు అందరినీ నమ్ముతూ కూర్చోండి. ఎప్పుడో ఒక రోజు ఈ నమ్మిన మనుషులే మిమ్మల్ని నట్టేట్లో ముంచేస్తారు. అనేది ఆవిడ నమ్మకం, ప్రగాఢ వాంఛ కూడానేమో'' అనే మాటల్లో కూడా నూతన పరిశీలన కనిపిస్తుంది. కానీ వారి మనస్తత్వాలు పరిశీలిస్తే, ముఖ్యంగా భార్య పాత్రను అధ్యాయనం చేస్తే, సమయం సందర్భాన్ని బట్టి మనం ఇతరులను బేరీజు వేసుకుని ముందుకు వెళ్ళాలనేది ఈ మాటలను బట్టి అవగతం చేసుకోవచ్చు. మొత్తానికి మనిషిపై నమ్మకం ఉంటేనే మనిషి మనిషిగా గుర్తింపు పొందుతాడనేది ఇతివృత్తంగా, మానవతా విలువలను పెంపొందించే లక్ష్యంలోనే ఈ కథను ఇలా మలిచినట్లు అర్థం చేసుకోవచ్చు.

జయంతి ప్రకాశశర్మ గారి 'వీక్షణ' కథలో కూడా ఇలాంటి మనవతా విలువలే ఇతివృత్తంగా కనబడుతున్నాయి. ఇలాంటి వస్తువును తీసుకుని కథలు రాసే రచయిత ఒక సున్నితమైన సందేశాన్ని ఖచ్చితంగా ఇవ్వగలుగుతాడు. ఒక చిన్న విషయం తీసుకుని, అది మానవతా విలువలకు అనుబంధంగా, చక్కని విశ్లేషణతో

నడిపించి, మనుషుల తత్వాలను, వాటి లోతులను, మానవుల మధ్య ఉండాల్సిన సంబంధాలను తెలుపుతూ ఈ కథను మలిచారు. రచయిత దృక్కోణం పరిశీలిస్తే, సంప్రదాయాన్ని వదిలి నాగరికత పేరుతో అతికించుకుంటున్న కొన్ని కొత్త పోకడల వలన ఎదురయ్యే సున్నితమైన కష్టాలను, అంతే సున్నితంగా ఎత్తి చూపారు. తననుతాను సంస్కరించుకున్నానే పేరుతో సమాజంలోని వ్యక్తులకు సంస్కరణ దారి చూపి విలక్షణమైన రీతిలో పాత్రలను పరిశీలించి ఈ కథను మలిచారు రచయిత.

అలాగే మానవ సంబంధాలను ఎన్ని రకాలుగా పెంపొందించే ప్రయత్నం చేసినప్పటికీ, సమాజంలో మోసాలు మరో రకంగా దర్శనమిస్తాయని, వాటిని పాత్రల సంభాషణల ద్వారా చూపిస్తూ పరోక్షంగా మానవతా విలువలు నశించిపోతున్న విధానాన్ని పలు కథల్లో ఆవిష్కరించారు. అలాంటి వాటిల్లో 'మద్రాసి కామాల్', 'కొత్త బిచ్చగాడు' లాంటి కథలను చెప్పుకోవచ్చు. ఈ మానవీయ కోణాన్ని ఇతివృత్తంగా తీసుకున్న కథల్లో పాత్ర చిత్రణ, సంభాషణలు, సన్నివేశాలు చాలా అద్భుతంగా ఆవిష్కరించారు. ఇలాంటి అంశాలన్నిటినీ పరిశీలించాక రచయిత జయంతి ప్రకాశశర్మ గారి కథలు మానవ సంబంధాలు, మానవతా విలువలు, మానవతా దృక్పథం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యమిచ్చినట్లు తెలుస్తుంది. కథా రచయితగా ఆయన చేసిన మానవతా విశ్లేషణ సమాజంలో మంచి మార్పును తీసుకొస్తుందని అనుకోవచ్చు.

ఈ విధంగా జయంతి ప్రకాశశర్మ గార కథల్లో చాలా వరకు కుటుంబ విలువలతో పాటు మానవ విలువలను కూడా అంచనా వేసే కథలున్నాయి.

ఆధార గ్రంథాలు :

1) అమర కోశం - అమర సింహుడు
2) ఎడారి పరుగు - జయంతి ప్రకాశ శర్మ
3) కథాశిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సి.నా.రె. వచన కవితలో భావ చిత్రాల వైవిధ్యం

– ఆలకుంట్ల యాదయ్య, తెలుగు సహాయాచార్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, జడ్చర్ల.

తెలుగు సాహిత్యంలో జ్ఞానపీఠ పురస్కారాన్ని పొంది కవితా జగత్తులో మానవతా దృక్పథానికి మనోజ్ఞరూపాన్ని దిద్దుతున్న శిల్పి సి.నా.రె. ఉత్తర, దక్షిణ ధ్రువాల్లా ఉండే సంప్రదాయం, ప్రయోగాలు ఆయనలో ఒక్కటిగా కలిసి పార్వతీ పరమేశ్వరుల్లా సమన్వయంతో దర్శనమిస్తాయి. మనిషిలోని మమతను, బాధను, విప్లవాన్నీ తన కవితలో కీర్తించడం ఈయన మతం. తెలుగు సాహితీ చరిత్రలో సుస్థిరమైన స్థానాన్ని పొందింది. సుదీర్ఘ సాహితీ జీవితం సి.నా.రె. సొంతం. ఆరు దశాబ్దాల సుదీర్ఘ రచనా జీవితంలో సి.నా.రె. అక్షరసృష్టి అనితరసాధ్యం అన్నట్టుగా సాగింది. మనిషిని మహోన్నతంగా నిలిపే మానవత్వం గల సమర్థుడైన సమగ్రకవి. మానవతను ధరించిన అభ్యుదయవాది. కవితాశిల్ప శాస్త్రంలోను, ప్రపంచ సాహిత్యాలలోనూ, లలితకళల్లోనూ లోతుపాతులు తెలిసిన నిరంతర చైతన్యశీలి.

ఆధునికాంధ్ర సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞా పాటవాలతో అజరామరమైన వచన, కవితాశిల్పంతో, అసాధారణమైన విమర్శనాదృష్టితో, విశ్వమానవ హృదయాంత రాళాల్లోని చైతన్య జలపాతాల సవ్వడితో, సంప్రదాయం నుండి ప్రయోగాలకు ప్రస్థానం సాగించిన అత్యాధునిక కవి సి.నా.రె. మానవతాన్వేషణలో మానవతా దృక్పథానికి మనోజ్ఞరూపాన్ని దిద్దుతున్న అక్షరశిల్పి సి.నా.రె. జాతి, మత, కుల భాషాప్రాంతీయ దురభిమానాలకు దూరంగా ఉంటూ, నిష్కలుషిత విశ్వమానవతను మహోన్నతంగా నిలిపిన అభ్యుదయవాది. అతడు ఎంత గొప్పకవో, అంత గొప్ప విమర్శకుడు. వచన కవిత్వంలో మేరు పర్వతం లాంటి సినారె అదే ప్రక్రియను శ్వాసగా, ధ్యాసగా అనేక వచన కవితా రచనలను రచించి భాషను, భావాన్ని రెండింటిని నవ్యంచేసి వచన కవితకు స్థిరత్వాన్ని కల్పించారు. శ్లిష్టా, కుందుర్తి మొదలైనవారితో ప్రారంభమైన వచన కవితా వికాసానికి జవజీవాలు కల్పించి వచన కవిత్వానికి కొత్త భాషను, చూపును అందించిన వాడు సి.నా.రె. వచన రచనలు సుదూర తీరాలకు పయనించి అందరిమెప్పును పొందాయి.

కవి పదాల ద్వారా భావానికి బమ్మను చిత్రిస్తాడు, 'ఇమేజరీ' అను నాంగ్ల పదమునకు మన్ననకల్పనము లేదా సృష్టి అని అర్థము. సృష్టికి సాధన సామగ్రియుండవలెను కదా ! కావుననే ఉపమాద్యలంకార సామగ్రితోనే కవి రూపకల్పనము చేయును. ఈ రూపకల్పనమునకే పదచిత్రమనిగాని భావచిత్రమని గానియనవచ్చును అని డా॥కె.వి.ఆర్. నరసింహంగారి వివరణ.

1913 నుంచి 1915 వరకు ఈ భావచిత్రవాదానికి మూలపురుషుడు టి.ఇ.హల్మె (ఒ.జు.ఎబశ్రీఎవ). తర్వాత 'ఎజ్రాపౌండు'. దీని వ్యాప్తికి చాలా కృషి చేశాడు. అతడు '×ఎుస్రవతీఎ'ని ఇలా నిర్వచించాడు, 'An image is that which presents an intellectual and emotional complex in an instant of time' ఏకకాలంలో బుద్ధికీ హృదయానికీ అసాధారణ మానసిక స్థితిని లక్షణ మాత్రంలో ప్రకటించేది 'ఇమేజరీ' అని అనవచ్చు. సినారె భావచిత్రాల ద్వారా దేశ, కాల, ప్రాంత, సమాజ చిత్రణలను ఎలా బమ్మ కట్టించాడో ఆయన కవిత్వంతో చూడవచ్చు. సినారె కవిత్వానికి భావచిత్రాలు అదనపు విలువను సమకూర్చాయి. వచన కవితా ప్రక్రియలో కవి శక్తి పెరగడానికి భావచిత్రాలు దోహదం చేస్తాయని కుందుర్తి భావించినట్లు చెప్పవచ్చు.

సి.నా.రె. కవిత్వం ప్రగతిగామిగా అభ్యుదయ కంఠంతో అవని నుంచి ఆకాశానికి అక్షరాల నిచ్చనలేసింది. కొండవాగు, చెట్లు, పిడుగులు వంటి ప్రకృతి వస్తువులతో రాసిన కవితలో కూడా మనిషిని మున్ముందుకు నడిపించే ఉద్దీప్తి కన్పిస్తుంది. ఏ ప్రతికూల వాతావరణంలోనైనా

సంకల్పమే కవచంగా ధరించి సాగిపోవాలనీ, పరిధులు దాటి, పదుగురికీ కాంతిసుధలు పంచాలనీ ప్రబోధించిన పురోగామి కవి సినారె. 'రవి గాంచనిచో కవి గాంచును' అంటారు. సామాన్యుల దృష్టికీ, కవి దృష్టికీ చాలా అంతరముంటుంది. మహాకవుల చూపును ఎవ్వరూ తెల్సుకోలేరు. చెట్టులో దాగిన చివురునూ, వెదురులో మురళిని, మతంలో మంచినీ అంతర్నేత్రంతో చూడగల కవికి ప్రతి కణంలో ఏం కన్పిస్తోందో చూడండి.

పొగ రేపే కాలంతో చూపుచితికి
ప్రగతి మూల్గుతున్నది ప్రతి కణంలోన.
ఇది సినారె కలం చూపు.
పాత డప్పును గతం గోతిలో పూడ్చేసి
కొత్త చరితకు భేరి కొట్టింది.

సినారె భావచిత్రాలు అద్భుత 'అక్షర చిత్రాలు'. ఆకాశం మ్యూజియంలో ప్రతి మేఘాన్ని ఓ శిల్పంలా మలుస్తూ కవిలోని సామాజిక చైతన్యం మేలుకొంది. నారాయణరెడ్డి గారు రాస్తున్న నిరంతర కవిత్వంలో ఇంతవరకూ ఎప్పుడూ పలాయనం గానీ, నిరాశను గానీ గమనించం. చుట్టూ ఉన్న అశాంతినీ, అల్లకల్లోలాన్ని చెప్తూనే వెలుగు కోసం అన్వేషించే కవి సినారె. ఆ వెలుగు లభిస్తుందనే బలమైన ఆశను దశాబ్దాలుగా తన కవితా శ్వాసగా నిలబెట్టారు.

బలిస్తాన్ వేర్పాటువాద ధోరణి, ఆ పేరు మీద జరిగిన హింస ఆయన్ని బాగా కదిలించింది. ఒక కవితలో చిచ్చుగొంతుకతో ఇలా హెచ్చరించారు-

స్వర్ణాలయమా!
నాభి గూటిలో ఎలా దాచుకున్నావు
నరహంతకులనుగ?
'గురుబాణి' ధ్వనించే నీ గుండెలో
పరమ కిరాతకుల హుంకారాలా?
అవి అర్చనలా
హత్యాశిబిర శిక్షణలా?
తమాషా చూస్తున్నావా!
పారెయ్యి మతం ఆసరాగా
తల్లి నేలను చీల్చే దగాకోరుల్ని.

హైదరాబాదు నగరంలో జరిగిన మతకల్లోలాలను చూసి సినారె చాలా సార్లు స్పందించారు. ఆ అంశం మీద విలువైన కవిత్వం అందించారు. ఆయనెపుడూ రాజకీయాన్ని, రాజకీయ నాయకుల్ని ఓ కంట కనిపెడుతూనే ఉంటారు. వాళ్ళ ఊకదంపుడు ఉపన్యాసాల వల్ల లాభం లేదని ఆయనకు బాగా తెలుసు. ఈ అసహనం అన్యాపదేశంగా ఆయన కవిత్వంలో చాలా చోట్ల వ్యక్తమవుతూనే ఉంటుంది. ఈ పంక్తులు చూడండి. అవి ఈనాటికీ వర్తిస్తాయి.

వీధులు చెవుల్ని విసిరేసుకుంటాయి
ఎక్కడో పొగలా మూగిన కర్ఫ్యూ
ఇక్కడ భగ్గుమనే దొమ్మీల కుంపట్లు
ఏ సందులోనో ఓ చిన్న కత్తిపోటూ
ఇక్కడ నగరం నడిబడ్డులో హత్యాకాండలు
మైకుల్లోంచి కురుస్తూనే ఉంటాయి
మత సామరస్య హితధారలు
సామరస్యం సహజీవనం
అరిగిపోయిన రికార్డుకి రెండు పక్కలు
ప్రజాస్వామ్యం ప్రజా సంక్షేమం
పాలకవర్గం జపించే రెండు ముక్కలు

సినారె కవిత్వంలో నన్నయ 'అక్షర రమ్యత', తిక్కన 'లోకజ్ఞత' కనిపిస్తాయి. సినారె శాబ్దిక దృష్టి అంతా ప్రతీకలమయం. అలాగే ఆయన కవిత్వంలో భావచిత్రాలు ఇబ్బడి ముబ్బడిగా కనబడతాయి. అవి అర్థం చేసుకుంటే భావం సుబోధకమవుతుంది. ఈ లక్షణాలతో ఉన్న ఈ కవిత చదవండి సినారె భావార్థయుక్తి, కవితాశక్తి తెలుస్తాయి.

ఎన్ని బల్బులు కట్టినా
ఎన్ని వెలుగు కడ్డీలు పెట్టినా
దీపం దీపమే.

వత్తి మూలం లోంచి కొత్త నెత్తురు చేదుకునే దీపం
మార్క్సిజం బళ్లో
వర్గ సంఘర్షణ పాఠాలు నేర్చుకునే విద్యార్థి
కటిక చీకటి కారడవిలో

జ్యోతిలా తుపాకి ఎత్తిన గెరిల్లా.
పాగడ్తలు మూగుతాయి దీపం చుట్టూ
పురుగుల మందల్లా.
లాంగదు సరికదా దీపం
పాగిడే నాల్కల రెక్కల్ని తగలేసి పంపిస్తుంది
పైసాలకూ పదవీ విలాసాలకూ అమ్ముడుపోని
ప్రజాప్రతినిధి దీపం.

'కాలం అంచుమీద' కవితా సంపుటిలోని కవితలకు ఆధారాలన్నీ స్పందనలు, సంఘటనలు, లోకానుభవాలుగా గుర్తించాలి. సి.నా.రె. కవితా వస్తువులు విలక్షణంగా ఉంటాయి. తన కవిత్వంలో అంతగానే స్పందిస్తారు. పరిష్కారం కూడా ఆయనే ప్రకటిస్తారు. అంతిమంగా ఆయన ప్రజల పక్షమే వహిస్తారు. కొన్నిచోట్ల ఆయన భావాలు చాలా తీవ్రంగా ఉంటాయి. సినారె కవిత్వంలో కొన్నిచోట్ల బల్లగుద్ది ప్రశ్నించే ధోరణి కనబడుతుంది.

ఎంత వారలు ఏమనుకున్నా కవిగా ఆయన లెక్క చేయరు. ఈ కింది పాదాలు ఆయనలోని తెగువని బయటపెడతాయి.

మతముందా బుద్ధికి?
కులముందా సిద్ధికి?
మాణిక్యవీణా స్వరంలో
మాతంగ కన్యా స్మరణం
అగ్ర వర్ణాల కొవ్వుమంటలో
అంతిమ వర్ణాల దహనం.

'కాలం అంచుమీద' కవితా సంపుటిలో చాలా శక్తిమంతమైన కవితలు కనబడతాయి. ఏ కవితనూ తీసిపారేయలేము. ఏ కవితనూ చూసి వదిలేయలేము.

'కవిత్వం' ఒక 'ఆల్కెమి' అన్నాడు తిలక్. ఆ రహస్యం తెలిసిన కవులు అతికొద్ది మంది. వారిలో అగ్రగణ్యులు ఆచార్య సి.నారాయణరెడ్డిగారు. 'ఆల్కెమి' అంటే రసవిద్య. స్పృశించినంత మాత్రాన ఏ లోహాన్నయినా 'సువర్ణం'గా మార్చే 'సృష్టిలోని భౌతికావరణంలో' 'సజీవ చైతన్యాన్ని ఉద్దీప్తం చెయ్యటమే' రసవిద్య (ఆల్కెమి)' అని Polocoelho అనే పోర్చుగీస్ రచయిత చెప్తాడు. సినారె

ప్రగతిశీల మానవతావాదం
ప్రతిఘటన ఉండాలి
దుర్మార్గుల నిర్మూలనానికి కాదు
వారిని నిర్వీర్యులను చెయ్యటానికి.
పోరాటం జరగాలి
నెత్తురుటేరులు పారించటానికి కాదు
శాంతి కోసం! సుస్థిరత కోసం!
కవిత నా చిరునామా

లో కవితా ఖండికలెన్నో ఇదే సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నాయి. ఈ అంశాన్ని సమాజంలోని అనేక కోణాలలోంచి లోతైన భావచిత్రాలతో, ఆహ్లాదకరమయిన రసధ్వనులతో, అచ్చమయిన ప్రకృతి ప్రతీకలతో, పాఠకులకు సాక్షాత్కరింప చేస్తాయి. ఈ సంకలనంలో కవితల్లో ఈ దర్శనానుభూతిని విశ్లేషించి చూపటం కష్టమే అయినా ప్రయత్నిస్తాను.

తలుపుతెరిస్తే వీధి అద్దంలో ముఖంలో
వీధిలేని యిల్లు బోసిది తృప్తిలేని సుఖంలా
అడుసు పక్కలో వెల్లకిలా పడుకుని
ఆకాశాన్ని పీల్చుకుంటుంది వీధి
మల్లెపూలు మాగుడు వాసనలను చెమటలో ముంచి
ఒళ్ళంతా పులుముకుంటుంది వీధి
గుడిసె బరలో పదును పెట్టుకుంటున్న
ఖడ్గస్వప్నం వీధి.

'వీధి' కవితలో వీధి సమాజానికి ప్రతీక..' 'తలుపు' తెరిస్తే వీధి అద్దంలో ముకంలా..' అంటారు. సినారె భావచిత్రాలలో గాఢత ఉంటుంది. కాని అస్పష్టత ఉండదు. ఆలోచిస్తే అర్థం అవగతమవుతుంది. మనసు తలుపులు తెరిస్తే సమాజ స్వరూపం తెలుస్తుంది. దానిలోని కల్మషమూ కనిపిస్తుంది. 'సమాజం అంత దౌర్భాగ్యస్థితిలో ఉండటానికి మన బాధ్యత కూడా అర్థమవుతుంది. అదే 'అద్దంలో కనిపించే ముఖంలా వీధి'. సమాజంలో ఎన్నెన్నో జరుగుతున్నాయి. పెళ్ళిళ్ళు, చావులు, నేరాలు, ఘోరాలు, ఎన్నెన్నో. అయితే అణచివేయబడ్డవారు

తిరగబడకమానరు. ఆ సన్నాహాలు సమాజంలో కని పిస్తాయి. దీనినే 'గుడిసె ఒరలో పదును పెట్టుకుంటున్న ఖడ్గ స్వప్నం వీధి' అన్నారు. సమాజం ఎప్పుడు స్తబ్దంగా ఉండదు. కాలంలో ఎన్నో మార్పులు. సమాజంలోనూ ఎన్నో పరిణామాలు. దీనినే 'కాలాన్ని జిహ్వ అంచుకు గుచ్చుకున్న కటిక నిజం వీధి' అన్నారు. సమాజాన్ని నిశితంగా పరిశీలించటానికి వీధిని మించిన విజ్ఞానం లేదు. అందుకే 'ఇప్పుడు చూసిన వీధి ఎప్పటికప్పుడు మహాబోధి' అనే బోధ ఆ కవితలో. వీధిని (సమాజాన్ని) సూది మందులా శరీరానికెక్కించుకోగలిగితే (సామాజిక చైతన్యం లోపల ఉంటే) అంతకు మించిన జవసత్వాలు అవసరం లేదని కవి విశ్వాసం. ఉద్యమించేది సమాజం కోసమే అయితే, చైతన్యం అదే వస్తుంది. గొంతులో పలికేది సమాజంలోని శోకమే అయితే, విశ్వమంతా ఆ మహానాయకుని అనుసరిస్తుంది.

వీధిని నడుముకు చుట్టుకుని నడువు
వెయ్యి వాల్టుల వేడి పుడుతుంది.
వీధిని గొంతులో తొడుక్కుని అరువు
విశ్వమే నీ వెంట పడుతుంది.

అని ముగింపు. సమాజంతో నిమిత్తం లేని భావ చైతన్యమో, అలౌకిక చైతన్యమో సినారెకి అక్కర్లేదు. సామాజిక ప్రగతి ఆయన లక్ష్యం. సినారె కవిత అంతా ప్రతీకాత్మకమూ, ధ్వనిమయమే. మానవులలోని వివిధ కుత్సిత ప్రవృత్తులకు సాక్షులు మెట్లు. ప్రతి మనిషికి ఎదగాలని వాంఛ. అందుకు ఎవరి ధోరణిలో వారు మెట్లు నిర్మించుకుంటారు. ప్రకృతి సహితం ఎదుగుతూనే ఉంటుంది.

మట్టిలో పొంగే మనుష్యుల తరంగాలు
సముద్రం ప్రసవించిన శిశువులు.

అద్భుతమయిన భావచిత్రం. అపూర్వం కూడా. సముద్రాన్ని సాధారణంగా 'సముద్రుడు' అని పురుష వాచకంగా ప్రయోగిస్తారు. బహుశ్ణ దాని కల్లోల గాంభీర్యాన్ని బట్టి కావచ్చు లేదా సకల నదీనదాలకు అంతిమ ధ్యేయం కావటం వల్ల కావచ్చు. సముద్రం భూమిలో ఒక భాగమే. భుజలాల సమ్మేళనం లేక సజీవ పాంచ భౌతిక సృష్టి సాధ్యం కాదు -అందుకే సముద్రం మానవ సమాజంలో ఎప్పటికప్పుడు సహానుభూతి పొందు తూనే ఉంటుంది.

ఆధునిక కాలంలో ఇంటర్వ్యూలు కపట నాటకాలుగా తయారవుతున్నాయి. ఉద్యోగం ఇయ్యాలో, ఇయ్య కూడదో ముందే నిర్ణయించుకుంటున్నారు. ఇంటర్వ్యూ దాని కనుగుణంగా సాగుతోంది. అభ్యర్థికి ఎంత వచ్చో తెలుసుకోవటానికి కాక, ఏమీరాదని నిర్ణయించటానికి వర్తమాన విషయంలో సంబంధం లేని ఏవో మూల మూలల విషయాలకు సంబంధించిన ప్రశ్నలడుగుతారు. ఈ వ్యవహారాన్నంతటినీ 'నిన్నటి ప్రశ్న కవితలో' ఇంటర్వ్యూల నిజ స్వరూపాలు బట్టబయలు చేశారు.

పొద్దులాంటి పసివాడా?
''ఇంటర్ వ్యూహ''ల మధ్య
ఇవాళ నువ్వు కోల్పోయిన అవకాశం
రేపటి సూర్యుణ్ని కుదిపేసిన ఆకాశం.

అని అభ్యర్థికి ఊరట కలిగిస్తున్నారు. కవి ఆశావాది కావటమే కాదు. అందరిలోను ఆశావాదాన్ని నింపుతారు.

'పడి ఉండటం కాదు. ప్రవహించాలి. అదే 'ప్రగతి' అంటున్నారు కవి. 'ప్రగతికి సంతకాలు' కవితలో. కవి సృష్టించిన భావ చిత్రం ప్రకృతిలోంచి వచ్చినది. చదువులు పరిశోధనలు అన్నిటి ఫలితంగా వ్యవస్థలో ఒక బోధి వృక్షం పెరిగి, ఒక జ్ఞాని వెలిగితే, అంతకు మించిన సార్థక్యం విద్యలకు లేదు. వెలుగు దిశగా నిరంతరారోహణే జీవిత లక్ష్యం. ఈ ఆరోహణలో 'తృప్తి'కి స్థానం లేదు. కవి దృష్టిలో 'వెలుగు' అంటే ప్రగతి.

ఉచ్ఛ్వాసల రెక్కలతో
ఊర్ధ్వముఖంగా సాగినప్పుడే
ప్రతి చూపు దీపాంజలి
ప్రతి దిక్కు సూర్యోదరి
కోటి ఉద్యమాలు ఒక్క ప్రగతిగా
వెలగాలని కవి ఆకాంక్ష

భూతకాలపు వైభవాలలోనో, ఆగామి సుందర స్వప్నాల

లోనో, తేలిపోవటం కాదు, జీవితం. త్రికాలాలలోనూ, ఏదో సాధించాలనే కసితో నిర్విరామంగా ఘోషించే సముద్రమే మానవ జీవితానికి ప్రతీక. కదలిక, పురోగమనం, వ్యక్తిత్వ శక్తి విస్తృతి, సి.నారాయణరెడ్డి కవిత్వంలోని అంతస్సవంతి. అయితే, సామాజకమైన అనేక అంశాలు కూడా ఆయన కవితలలో మనస్సు కదలిస్తాయి. అవి కూడా నినాదాల్లో, నిర్వచనాల్లో పర్యవసించవు. భావచిత్రాల్ని స్పష్టమైన సామాజికతతో అల్లుకుని ప్రయోజనాన్ని నెరవేర్చుకుంటై. కవి గుండెలోని భయం, అందరి గుండెలోనూ ప్రతిధ్వనిస్తుంది.

ప్రాణాలు నురగలకంటే తేలికయ్యాయి
చేతికందించిన పూలగుత్తిని నిమిరితే
పచ్చి నెత్తురంటుకుంటున్నట్లుంది
అడుగు చప్పుడైతే
మృత్యువు తలుపు తట్టినట్లు
అగ్గిపుల్ల గీకిన శబ్దం వింటే
తల మీది కప్పు తగలబడినట్లు
క్షణాలకు కంపరమెత్తించే కాలం
నరాలను కాల్చుకుతినే కల్లోలం
సహనం, సభ్యత, సంస్కృతి
బతుకు ముంగిళ్ళను వదిలేసి ఎప్పుడో పారిపోయాయి
హత్యలు, మానభంగాలు, దహనాలు
వర్తమానం నెత్తికెక్కి వీరంగం వేస్తున్నాయి...'

ఇలాంటి రక్తసిక్త వాతావరణమంతటికీ కలిపి, ఒక గొప్ప భావచిత్రం వేస్తారు కవి.

మారణశక్తుల పాశవిక జ్వాలల్లో
మానవాంకురం మసి కాకముందే
విరిచేయండి ఈ విషవాతావరణాన్ని
ఒక్కొక్కరూ ఓ అమృత బిందువులా మారి!

స్పష్టమైన వస్తువుల మీదనే కాకుండా, అలవోకగా తప్పించుకుపోయే సూక్ష్మాంశాలను కూడా కవితా వస్తువుగా చేసుకోవడం, ఈనాటి కవిత్వంలో పూర్వం కంటే విస్తృతంగా ఉంది. అటువంటి వస్తువులెన్నో సి.నారాయణరెడ్డి స్వీకరించారు.

అందుకే కవిత నిండా అనేక భావచిత్రాలు పరంపరగా వస్తాయి.

ఇదుగో ఇలాంటప్పుడే
గదులు గంగలై కదుల్తాయి

ఆ క్షణాల్లో కవికి, తాను చూచే ప్రతి వస్తువూ స్థిరంగా కాకుండా కదలికతో కూడి కనిపిస్తుంది. అందరికీ యిది అనుభవసిద్ధమే, 'కదలికతో' అంటే 'కదుల్తున్నట్లు' అని అర్థం కాదు. సంచలన భావకేంద్రాలుగానే అన్ని వస్తువులూ కనిపిస్తాయి. అదివరకు ఏ ఆలోచనలూ ఇవ్వనివి హఠాత్తుగా అనేక ఆలోచనల్నిస్తాయి. ఆ సంచలనానికి ఇచ్చిన భావ చిత్రాలే ఈ కవిత. ఉద్రిక్త క్షణాల్లో ప్రేమగాని, ప్రతీకార భావన గాని, సృజనాత్మకత గాని, ఏదైనా సరే, చరమసీమల్లో ప్రత్యక్షమౌతుంది. ఈ భావాలకి కవి యిచ్చిన రెండు మూడు భావ చిత్రాలు చూడండి.

పుస్తకాలు టేబుల్ మీంచి ఎగిరి దూకి
అక్షరాల పాదాలతో పరుగెడతాయి
క్షణాలు రగిలే ఇంధనాలై
చల్లబడ్డ కాలం కాళ్ళుచేతుల్లో
సంచలన శిఖలను ముట్టిస్తాయి
కండల కడుపులను చీల్చుకుని
భూమ్మీద రాలిపడే చెమట శిశువులు
నిప్పుకణికల భాష నేర్చుకుంటాయి.

ప్రత్యేకమైన వస్తువు, నిర్వహణ - ఈ కవితను జ్వలింపజేస్తున్నాయి.

ఆధార గ్రంథాలు :

1. ఆధునికాంధ్ర కవిత్వం- సంప్రదాయాలు, ప్రయోగాలు, సినారె సిద్ధాంతగ్రంథం
2. తెలుగు సాహిత్య సమీక్ష, ఆచార్య జి.నాగయ్య
3. తెలుగు సాహిత్య చరిత్ర, ద్వానాశాస్త్రి

★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బహుజనులు – సాంఘిక జీవన చిత్రణ

– ఖి. సత్యనారాయణ

బహుజనులు అనే పదానికి బహుళ సంఖ్యలో, అధిక సంఖ్యలో ఉన్న వారన్న అర్థముంది. ఈ పదాన్ని భారత దేశంలో మొట్ట మొదటగా వాడిన తాత్వికుడు గౌతమ బుద్ధుడు. ఈ దేశంలోని మూల వాసులను, మూల జాతులనందరినీ బహు జనులుగా గుర్తించాడు బుద్ధుడు బుద్ధని కాలం నాటికున్న వ్యవస్థలో బహుజనుల హితం చూడబడలేదు.

ఈ దేశ వాసులంతా సేవకులుగా. అన్ని కఠినాతి కఠినమైన పనులు చేసే పీడితులుగా ఉన్నారు. కుల వివక్ష విశృంఖల విహారం చేస్తుంది. అందుకే బోధి సత్వుడు. గణశాఖ ల నుండి వచ్చిన గౌతమ బుద్ధుడు బహుజన హితాయ బహుజన సుఖాయ: అన్నాడు. అంటే కుల పీడితులైన ఆర్యేతరులందరి నీ బహుజనులన్నాడు.

"విద్య ద్వారా సముపార్జించినటువంటి జ్ఞానం ఎవరి దగ్గర ఉంటుందో వారు ఈ విశ్వాన్ని శాసిస్తారు" అని 1845వ సంవత్సరంలో మహాత్మా జ్యోతిబా పూలే చెప్పాడు. "ఉత్పత్తి సాధనాలపై ఎవరిచెకైతే అజమాయిషీ ఉంటుందో వారు ఈ ప్రపంచాన్ని శాసిస్తారు" అని 1830 లో చెప్పారు. కానీ ప్రపంచ వ్యాప్తంగా మార్క్స్ కున్న ప్రచారం పూలేకు జరగలేదు. దానికి కారల్ మార్క్స్ కారణ మేమిటో మనం అర్థం చేసుకోవాలి.

సర్వ సంపదల సృష్టికర్తలు బహుజనులు సమాజ పురోగమనానికి ఉపయోగపడే అన్ని పనులు చేసేది బహుజనులు, సర్వ కళలను సృష్టించింది బహుజనులు. ఈ బహుజనులే కళాకారులు, సామాజికావసరాలను తీర్చే అన్ని పనులు చేసేది బహుజనులే. ఒక్కప్పటి జాంబవతీయులు, పాలకులు బహుజనులే అన్ని సంపదలను సృష్టించేది, అన్ని పనులను చేసేది బహుజనులే అయినపుడు ఏళ్ళ దగ్గర సంపద ఉండాలి కదా కాని ఇవేవీ వీరి దగ్గర లేవు వీళ్ళంతా వెనుకబడున్నారు. వెనుక బడిన కులాలుగా ఉన్నారు.

వెనుక బడిన జాతులుగా ఉన్నారు. అంటరాని కులాలలుగా షెడ్యూల్డ్ క్యా స్టుగా ఉన్నారు. అడవుల్లో నివసించే షెడ్యూల్డ్ ట్రైట్స్‌గా ఉన్నారు. ఒకప్పుడు పాలకులుగా ఉన్న ఈ దేశపు మూల జాతుల వారైన బహుజనులు మరెందుకు వెనుకబడున్నారు.

జంబూద్వీపే భరతఖండే భరతవర్షి అని మన పంచాంగ కర్తలు మంత్రాలు చదివే బ్రాహ్మణులు చదవడం మనందరికీ తెలిసిందే. అంటే భారత దేశం ఒక్కప్పుడు జబూ ద్వీపంగా ఉండేదని, పిలువబడేదని అర్థం. జంబూ ద్వీపంగా పిలువ బడుతున్న కాలంలోని ఈ దేశ పౌరులు, వారి సంతానమంతా బహుజనులే ఈ దేశపు మూల జాతులే. వీరే సింధూ నాగరికత లాంటి అద్భుత నాగరికత నిర్మాతలు. ఆ కాలంలో కులాలు లేవు. మతాలు లేవు. దేవుడు కూడా లేదు. ఉండేదల్లా ప్రకృతి ఆరాధనే, కులాలు లేవు కాబట్టి తామే రాజులు, మంత్రులు, పాలకులు, పాలితులు. అంతా వీళ్ళే. భారత దేశం సంపద్వంతమైన దేశం అద్భుతమైన నదులు, సారవంతమైన భూములు స పరివాహక ప్రాంతాలు, పర్వతాలు, విశాలమైన సముద్ర తీరం, చెట్లు, అడవులు, ఖనిజాలు ఉన్న దేశం. పమ సంపద, వ్యవసాయిక నేల ఉన్న ప్రాంతం. ఉత్తరాన హిమాలయ పర్వతాలు. దక్షిణాన హిందూ మహా సముద్రం తూర్పున బంగాళా ఖాతం, పడ మరన అరేబియా సముద్రం ఎల్లలుగా ఉన్న భూమి. భారత దేశంపై మొట్ట మొదటగా కన్నేసిన వారు ఆర్యులు పశువుల పెంపకం దార్లుగా వచ్చిన ఆర్యులు పశ్చిమాసియా ప్రాంతం నుండి వచ్చిన శ్వేత జాతీయులు. భారత దేశపు మూల జాతులన్నీ నల్ల శరీరం

కలవారు. కష్ట జీవులు, పని సంస్కృతిని స్వంతం చేసుకున్న వాళ్ళు. ఆర్యులకు ఈ దేశీయులు అనాగరికులుగా కనబడ్డారు. అప్పటికే బాణాలను ఉపయోగించే విద్య వచ్చిన ఆర్యులు తమను తాము ఉన్నతులుగా భావించారు. ఈ దేవ సంపదను, అసంఖ్యాకంగా ఉన్న మూల జాతీయులను చూసింతర్వాత. వారి భోళా గుణాన్ని. మంచి తనాన్ని చూసింతర్వాత వీళ్ళను జయించడం సులభమనుకున్నారు. దేశ పాలకులుగా మారాలనుకున్నారు. సంఖ్యలో అతితక్కువే అయినా ఈ దేశ వాసులను జయించడం సులభమే అనుకున్నారు. ఆధిపత్యం కోసం ఈ దేశ ప్రజలతో యుద్ధాలు చేసారు. భారతీయుల్నుండి ఆర్యులకు తీవ్రమైన ప్రతిఘటన ఎదురైంది. దేశ మూలజాతులన్ని ఒక్కటై ఆర్యుల నెదిరించారు. వీళ్ళు ఇ లాగే ఐక్యంగా ఉంటే జయించడం కష్టమని అర్ధమైపోయింది ఆర్యులకు వీళ్ళలో విభజన తీసుకు రావాలని ఆలోచించాడు. తత్ఫలితమే వర్ణాల సృష్టి.

వర్ణాల్లోంచి వచ్చినవే కులాలు. అప్పుడైనా. ఇప్పుడైనా ఈ దేశ మూల జాతి ప్రజలు సహజంగానే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. ఉంటారు. కాని తమ దేశంలో తాము పాలితులుగా, కుల వివక్షకు గురవుతూ సేవకులుగా బతకడం ఈ దేశం లోని ప్రధాన వైరుధ్యం. ఈ కులాల విభజన భారత దేశ ఆదిమ జంబూద్వీప నాగరికతను ధ్వంసం చేసి ఆర్య నాగరికతను, బ్రాహ్మణీయ నాగరికతను, వేద నాగరికతను ఈ దేశ నాగరికతగా చలామణి చేయడం పెద్ద కుట్ర అంటే బహుజను లంటే ఈ దేశంలోని ఆర్యేతర కులాల వారన్న మాట త్రివర్ణాలను అంటే బ్రాహ్మణ క్షత్రియ వైశ్యలను మినహాయించి ఈ దేశ పౌరులైన కులాలన్నీ కలిసి బహుజనులు.

స్వాతంత్ర్యానంతరం కూడా రాజ్యాలేలుతున్న అగ్రవర్ణ శూద్రులు బ్రాహ్మణీకరణం చెంది త్రివర్ణాల్లో చేరి పోయారు. త్రివర్ణాలను నయా క్షత్రి యులను కలిపి అగ్రవర్ణాలుగా, మిగతా శూద్ర అతి శూద్రులను బహుజనులుగా పేర్కొనడం జరుగుతుంది. విస్తృతార్థంలో బహుజనులంటే ఈ కాలపు బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలన్న మాట ఈ దేశంలో ముస్లింలుగా, క్రైస్తవులుగా మతం మార్చుకున్న వారిలో 5% మంది అంటరాని కులాలు, పీడిత బి.సి. కులాలకు చెందిన వారే కాబట్టి, వాళ్ళూ ఈ దేశ మూల వాసులే కాబట్టి మైనారిటీలు కూడా బహుజనులే అవుతారు. బుద్ధుని కాలంలోని శూద్రులు, అతిశూద్రుల్లోంచి వచ్చిన వారే ఈ దేశ మైనారిటీలు.

బుద్ధుని కాలం నాటికి ఈ దేశ పౌరులైన బహుజనులు కుల వివక్షకు గురవుతూ, అంటరాని తనం దుర్మార్గంలో బలవుతూ, సేవకులుగా, బానిసలుగా, పెట్టేవారుగా దుఃఖితులై ఉంటున్నారు. కా బట్టి బహుజన హితం బహుజన సుఖమౌదేశ హితం అన్నాడు. దేశం సుఖంగా ఉన్నది అని చెప్పాలంటే బహుజనులంతా సుఖంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని బుద్ధుని అంతర్యం. అందుకే బుద్ధుడు తన బౌద్ధధర్మం:లో హిందూ మతంలో చోటు అభించని అస్పృశ్య కులాలకు చోటిచ్చాడు. ఆర్యేతర బహుజనుల పాలనను కోరుకున్నాడు కాబట్టి బహుజన హితాయ బహుజన సుఖాయ అన్నాడు. ఇలా బహుజను లంటే, ఈ దేశ పౌరులు, కుల పీడితులూ అయిన బి.సి, ఎస్సీ, ఎస్టీ. బహుజనులు (ఎస్.సీ ఎస్.టీ. బీ.సీ మైనారిటీ) అంతా ఈ దేశపు 'మూల వాసీలు ' దేశ జనాభాలో 95 శాతం వున్న బహుజనులను 5 శాతం ఉన్న మనువాదులు కొన్ని వందల సంవత్సరాలుగా బానిసలుగా పరికరాలుగా ఓటర్లుగా వాళ్లకు అనుగుణంగా మార్చుకుని పాలన కొనసాగిస్తున్నారు.

ప్రవాహంలో కొట్టుకుపోతున్న వాడు ఏం జరుగుతున్నదో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటాడు.

గట్టు మీద ఉన్న వాడే ప్రమాదం పసిగట్టగడు. ప్రత్యామ్నాయం ఆలోచించి సహాయం చేయగలడు. నిన్నటి వరకు బహుజనులంతా ఆ ప్రవాహంలో కొట్టుకు పోయిన వాళ్లే. అయోమయంలో ఉన్న వాళ్లే, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ వంటి వారు ఇంగ్లీషు వారి మిషనరీ విద్యవల్ల మనువాదులు చేసిన కుట్రను, వారి ద్రోహ పూరిత వ్యూహాలను అర్థం చేసుకుని పుట్టుకతో అందరూ సమానమే అందరూ అన్ని పనులు చేయగలరు'' అని ఆత్మవిశ్వాసాన్ని, చైతన్యాన్ని కలిగించే ప్రయత్నం చేశారు.

చైతన్యపరచడమనే ప్రక్రియ సుదీర్ఘంగా నిరంతరం కొనసాగించవలిసినది. ఏదో ఒక సమయంలో సందర్భంలో రచనలు చేయడం, సంకలనాలను వేయడంతో పూర్తయ్యేది కాదు. ఐదు శాతం మను (వు)షులు ఎక్కడి నుండో వలస వచ్చి పుక్కిటి పురాణాలతో, ఆధ్యాత్మికత పేరుతో మూడు కోట్ల దేవుళ్ల పేరుతో మతం మత్తెక్కించి బహుజనులను విభజించి అణిచి వేస్తున్నారు. ప్రశ్నించిన వారిని వారి అధికారం ముందు తలెత్తిన వారిని వెంటపడి వేటాడుతుంటే 'మనని కాదులే అని తమలో ఒకరి 'బలి'కి అంగీకరిస్తూ వారిని బలపరిచిన వాళ్ళు శూద్రులు అతిశూద్రులు , వాడిపాప భీతికి కర్మ సిద్ధాంతానికి భయపడి పరలోక సుఖానికి ఆశపడి వాడికి లొంగిపోయిన వాళ్ళు బౌద్ధులు, ముస్లింలు, క్రిస్టియన్ మైనారిటీల్లో 5% మంది మూలాలు ఈ దేశ మూల జాతుల, బహుజన కులా ల్లో ఉన్నాయి. అందు కొరకు వీరంతా బహుజనులే. బహుజనులనే పదమే ఈ దేశ మూల జాతులకు సరైంది. అంటే త్రివర్గాలు, అగ్రవర్ణాలను మినహాయించి ఈ దేశ పౌరులంతా బహుజనులు: అన్న మాట.

దాదాపు రెండు వందల కులాల బానిసలుగా బీసీలు చేతివృత్తులతో వస్తుత్పత్తులు చేసి ఐదు శాతం ఉన్న వారికి సేవలు చేస్తూ ఉత్పత్తి. కులాలుగా, సేవా కులాలుగా మిగిలి పోయారు. తమ గురించి తమ సేవ గురించి తమ పై జరిగిన దోపిడీ గురించి తమ అణిచివేత గురించి మాట్లాడే అవకాశమే లేని చోట సాహిత్య సృష్టి జరగలేదనే చెప్పవచ్చు. కొండొకచో ప్రస్తావించబడినా అలంకార ప్రాయంగా పొడరెద్దినట్లే కాని మరొకటి కాదు. బహుజనలు సేవకులుగా మారి పోయారు. పీడితులుగా మారి పోయారు. జంబూ ద్వీప కాలంలో పాలకులుగా ఉన్న ఈ చరిత్ర నిర్మాతలు రాక్షసులుగా, హీనులుగా, చండాలురుగా, సేవకులుగా బానిసలుగా చిత్రింపబడి పాలితులయ్యారు. అంటరాని వారయ్యారు పెట్టి వారయ్యారు. చేపలు పట్టేవారయ్యారు. డప్పులు చెప్పులు కుట్టేవారయ్యారు. బండలు కొట్టే వారయ్యారు. గొర్లు, బర్లు, పశువులు, పందులు మేపే వారయ్యారు. చెమటోడుస్తూ రాళ్ళు కొట్టి వారయ్యారు. నాగలి దున్నే వారయ్యారు. నేత పని వార య్యారు. జానపద బిచ్చగాళ్ళ య్యారు. సంచార తెగల వారయ్యారు. పాములు పట్టేవారు. గుడ్డేలుగుల నాడించే వాయ్యారు.

సర్వ సంపదలను సృష్టించే ఉత్పత్తి కులాల వారు. సర్వ కళలను కాపాడే కళాకారులయ్యారు. సైనికు లయ్యారు. ప్రాణాలర్పిం చారు. వీరి దగ్గర పనులుం టాయి కాని సంపదుండదు. సేవకులుగా ఉండాలి కాని అధికారాలుండవు. వీరిలో కొందరు అంటరాని వాడుగా ఊరికి దూర ముంచబడ్డారు. పెట్టితో జీవితాలను అర్పణం చేసారు. విదేశాల్లోని బానిస సమాజపు వాళ్ళకంటే కూడా హీనంగా దీనంగా చూడబడ్డారు. శూద్రులంతా ఖండింప బడ్డవాళ్ళే. ఆ శూద్రుల్లోంచి విభజింపబడ్డ వాళ్ళే అతిశూద్రులు. అతి శూద్రులు ఇపుడు ఎస్సీలుగా పిలువబడుతున్నారు. ఈ ఎస్సీల జాబితాలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా బహుజనులు సంపద సృష్టించే, సర్వ కళలను సృష్టించిన సృష్టి కర్తలు. డప్పులు కొడుతూ. చెప్పులు కుడుతూ, మనిషి పుట్టుక నుండి చావు వరకు గల అన్ని పనులు చేస్తూ వెట్టి చేస్తూ, కొల్లు గుంటలు తవ్వడం మొదలుకొని శ్మశానంలో శవం కాల్చేవరకు ఆరికవసరమయ్యే అన్ని పనులు చేస్తూ అంటరాని వారిగా పరిగణింపబడే మాదిగలు మాదిగ ఉప కులాలకు

చెందిన వాళ్ళంతా బహుజనులే. సాయఖానలు కడిగే వాళ్ళు జమిడిక వాయిస్తూ కతలు చెప్పే పందాలవాళ్ళు చండాలురుగా హీన దీన స్థితిలో ఉన్న వారు, వెట్టి చేసే మాదిగ జాతి వాళ్ళంతా బహుజనులే. సుంకరితనం, బొందలు తవ్వడం పాలేరు తనం, నీరటి తనం, వ్యవసాయ కూలీలుగా చేసే మన్నె పోల్లు, మాలోల్లంతా బహుజనులే. మాదిగల నడుక్కుంటూ భాగోతులాడే చిందోల్లు, మాలల నడుక్కొనే మాట్లోల్లు, బాగోతులాడే మిత్తర య్యోర్లు, అర్జున కళాకారులు, వీధులూడ్చే పాయకాన్లు కడిగే పార మోతి వామిత్రి వాళ్ళంతా బహుజనులే. దొంబర, పైడి. గోసింగి, దాగా, రెల్లి, డక్కలి లాంటి హీన దీన మానవులంతా బహుజనులే. ముందుకు అడవుల్లో ఉంటూ అటవీ సంపదకు రక్షకులుగా ఉంటూ ఆదిమ భారతీయ జాతికి చెందిన ఎస్టీ కులాల వారంతా బహుజనులే. అడవుల్లో ఉంటూ నాగరికతకు దూరమై తమదైన ప్రత్యేక సంస్కృతిలో బతుకుతు న్న గిరి పుత్రులంతా బహుజనులే అడవిలో ఉంటున్నా అటవీ సంపదకు రక్షకులైనా చీరా సంపదను అనుభవించే వారు కారు. వీరు అమాయక జీవులు, అడవి అడవి జీవాలు వీరికి నేసాలు వీరిపై మెదాన ప్రాంతాల దోపిడీ విప రీతంగా ఉంటుంది. అటవీ ఉత్పత్తులన్నిటికీ కర్తలుగా ఉండవలసిన వీరు ఒంటి నిండా బట్ట కూడా లేని స్థితిలో ఉన్నారు. చదువుకు దూరంగా ఉన్నారు. బిల్లులు, చెంచులు, కోయలు, గోండులు, ఈ దేశ మూల జాతుల్లో ముఖ్యులు వీళ్ళంతా బుద్ధుడు చెప్పిన అంబేద్కర్ విభజించిన, వారు. ఆర్యుల రాకకు ముందు పాలకులుగా ఉన్నా. ఆ తర్వాత స్వాతంత్ర్యానంతరం కూడా పీడితులుగానే ఉన్నారు. వీరంతా గిరిపుత్రులు, గిరిజనులుగా పిలువబడుతారు. ఈ మైనారిటీలు ముస్లింలుగా, క్రైస్తవులుగా, బౌద్ధులుగా పిలువబడు తున్నారు. ఈ దూదేకుల, లాయిష్ పింజారీ, నూర్ భాషా, ముస్లింలు, క్రైస్తవ మతంలోకి మారిన భారతీయ క్రైస్తవులంతా ఈ దేశంలో మైనారిటీ మతస్థులుగా లెక్కింపబడుతున్నారు. అలాగే బౌద్ధులు కూడా. వీళ్ళలో కామంది దళిత కులాల నుంచి, అణగారిన బి.సి. కులాల నుంచి వచ్చిన వారే, హిందూ మతంలో ఉన్న భారత దేశపు మూల జాతులే ఆర్యులతో శూద్రులుగా ముద్ర వేయబడి చదువుకు, పాలనాధికారాలకు దూరంగా ఉంచబడి సేవకావృత్తిలో ఉంచబడిన వారే. కఠినతరమైన పనులన్నీ వీరే చేయాలి. దేశ ఉత్పత్తిని పెంచే ఆదాయ సంబంధమైన పనులన్నీ చేయాలి. కాని వాటి కర్తవ్యం. మాత్రం వహించ కూడదు. ఇక శూద్రుల్లోని కొందరు అగ్రవర్ణ శూద్రులుగా మారి నక్షత్రియులై ద్విజ వర్గాల్లో కలిసిపోయారు. సర్వ సంపదల సృష్టి కర్తలు, సర్వ కళాకారులు, సంచార తెగలకు చెందిన వారైన వీళ్ళంతా బహుజనులే. వ్యవసాయ పనులను చేస్తూ పంటలు పండిస్తూ, దేశ ఆకలిని తీర్చే వ్యవసాయదారులైన చిన్న రైతులు. కాపులు ఇతర వ్యవసాయక కులాల వారంతా బహుజనులే.

వ్యవసాయ పనులను చేస్తూ పంటలు పండిస్తూ మాంసం పాల ఉత్పత్తి చేసే గొల్లలు, ఉన్ని గొంగళ్ళను నేసే కురుమలు బహుజనులే. సురాపానంగా పేర్కొనబడే కల్లు ఉత్పత్తి దారులు, ఎన్నో ప్రమాదాల నెదుర్కొని కల్లు గీసే గౌడ కులస్థులు బహుజనులే. బట్టలు వేస్తూ ప్రపంచాన్ని బట్ట కట్టుకొని నాగరికంగా మార్చిన సాలీలు బహుజనులే. చేపలు పడుతూ. పండ్లు ఫలాలమ్ముతూ. ప్రజానీకానికి రుచికరమైన ఆహార పదార్థాల సందించే ముదిరాలు, బెస్తలు బహునులే బంగారు ఆభరణాలు చేసే అద్భుత పని నైపుణ్యం గల అవుసులోల్లు, కట్టె పని చేస్తూ వ్యవసాయ పనిముట్లందించే వడ్రంగులు, చిలలను శిల్పాలుగా చెక్కే ఎల్పులు. టోళ్ళు, కందుతో పాత్రలు చేసే కందరివాళ్ళు. ఇనుప పనిచేసే కమ్మర్లు విశ్వ కర్మ వారసులైన వీరంతా బహుజనులే.

బండలను పిండిచేస్తూ గృహనిర్మాణావసరాలకు కట్టు రవుతు నందించే ఎలా విల్పులు వడ్డెరలు బహుజనులే. మట్టిని మలి చిగృహావసరాలను తీర్చే కుండలు, మట్టి పాత్రలుగా మలిచే అద్భుత శిల్పులు కుమ్మరులు

బహుజనులే పల్లీలు, నువ్వుల నుండి నూనెను తీసే గాండ్ల తెలికల, రేవతికుల వాండ్లంతా బహుజనులే. వ్యవసాయం చేయడం సంచులు, బోరాలు కుట్టడం లాంటి పనులతో వ్యవసాయావసరాలు తీర్చే పెరికలు బహుజనులే. అద్భుత కళాకారులైన భట్రాజులు, మారు వ్యాపారులైన ధర్మ వ్యాధుడి వారసులు కటికలు, ఆరె కటికలు, తోలు బొమ్మలాడించే ఆరోల్లు, సూర్యబలిజ వాళ్ళు, కళా వంతులు బహుజనులే. అలనాటి వాల్మీకి వారసులైన బో యలు ఎల్లలు, కిరాతులు, నిషాదులంతా బహుజనులే. మురికి బట్టలుతుకుతూ తాము నీళ్ళలో నాని అనారోగ్యం పాలవుతూ గ్రామ ప్రజలను పరిశు భ్రంగా ఉంటే చాకలి వాళ్ళు బహుజనులే. అస్తవ్యస్తంగా ఉన్న తల వెంట్రుకలను అందమైన క్రాపులుగా తీర్చిదిద్దే మంగల్లు బహుజనులే. బట్ట ముక్కతో అద్భుతమైన ఆకారాల్లో దుస్తులు కుట్టే మేరన్నలు బహుజనులే. శూద్ర పూజారులు జంగం దేవరలు, తాగట, తొగటి, వేగ క్షత్రియులంతా బహుజనులే. గొల్ల, కుర్మలను అడు క్కుంటూ, కథలు చెపుతూ బతికే అద్భుత కళాకారులు, ఆశు సాంప్రదాయ కళావేత్తలు ఒగ్గువా ళ్ళు, మందెచ్చుల వాళ్ళు, రాజన్న వాళ్ళు, కొమ్మలు, పెద్దమ్మలొల్లు, ఎల్లమ్మలొల్లు, మతాలమ్మలొల్లు, మ్యాజిక్ కళాకారులు కాటిపాపలోల్లు బహుజనులేబికంక బొంగులతో అద్భుతంగా బుట్టలు, గుమ్ములు, చేటలు, గంపలు అల్లే మేదరి, మహేంద్ర కులం వారు బహుజనులే. ఫకీర్ సాలు, గారడి ముస్లింలు, గోసంగులు, గుడ్డేలుగుల నాడిస్తూ బతికే వాళ్ళు. గంగిరెద్దుల వాళ్ళు ఖురేషీలు, బండ గొట్టె తురక కాశవాళ్లు అత్తరు సాయెబులంతా బహుజనులే. చిరునామ కూడా లేకుండా దేశ సంచారం చేస్తూ ఎక్కడ పని దొరికితే అక్కడ పని చేస్తూ బతికే సంచార జాతులు, అద్భుతమైన కళా ప్రదర్శనలతో జనాన్ని రంజింపజేన్ బొమ్మర, కాటిపాపల, ములోల్లు బుక్క లయ్యావార్లు, గంగిరెద్దుల వాళ్ళు, పూసవెర్లోల్లు, నాటకాలోల్లు, తోలు బొమ్మల ఆరోట్లు, పాములోల్లు, గారడోల్లు, ఫకీర్లంతా బహుజనులే. వీరశైవ లింగాయ లు, లింగబలిజలు సాతానులు, దళిత క్రైస్తవులంతా బహుజనులే భారత దేశంలోని 50% ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశమూలవాసులైన బహుజనులే హట్కరి పాట్ర చాదపులి, ఏకిరి దేవాంగులు, కోసి, బుడబుక్కల, అచ్చ కట్ల, తమ్మలి మాలి అతరు సాహదాం మొత్తంగా ద్విజవరాలకు చెందిన బ్రాహ్మణ.అత్తరు సాహెదాం మొత్తంగా ద్విజవర్గాలకు చెందిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు వయా క్షత్రియులైన అగ్రవర్ణ శూద్రులు తప్ప ఈ దేశ శూద్రులు, అతి శూద్రులంతా బహుజనులే. భారతదేశ జనాభాలో 5% జనాలు, తెలంగాణాలో జనం బహుజనులే. అన్ని ఉత్పత్తులు చేసే వాళ్ళు సర్వ కళలను సృష్టించే వాళ్ళు ఈ దేశ చరిత్ర నిర్మాత లంతా బహు జనులే. వేల కులాలుగా విభజింపబడిన ఏళ్ళంతా అంబేద్కర్ పుణ్యాన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలుగా కుదింప బడ్డారు. ఈ నాలుగు గ్రూపులకు చెందిన వాళ్ళు బహుజనులే డప్పులు కొట్టేవాళ్ళు చెప్పులు కుట్టేవాళ్ళు నీ రటి వాళ్ళు సుంకర్లు. గ్రామ రక్షకులు, బట్టలు నేసే వాళ్ళు గొర్లను, బర్లను మేపేవాళ్ళు పాల ఉత్పత్తి దారులు, మాంసం, చేపల ఉత్పత్తి దారులు, కుండలు చేసేవాళ్ళు. బంగారపు పనివాళ్ళు, అడవి రక్షకులు, అటవీ ఉత్పత్తిదారులు, బుట్టలు అల్లేవారు. సర్వ సంపదలను సృష్టించే వాళ్ళు పంటలు పండించే వాళ్ళు. పండ్ల ముత్పత్తి చేసేవాళ్ళు, బండలు గొట్టేవాళ్ళు భవనాలు కట్టేవాళ్ళు, ఇటుకలు గూనపింక లు చేసే వాళ్ళు సురాపానం అందించే వాళ్ళు గొంగళ్ళు నేసే వాల్లు సర్వకళలను పోషించే కళాకారులు, జానపద గాయకులు, కళాకారులు, ఇత్తడి పనిచేసేవాళ్ళు. ఇనుము పనిచేసేవాళ్ళు, శిల్పాలను చెక్కే వాళ్ళు, బట్టలు కుట్టే వాళ్ళు కళ్ళాలు ఉడ్చేవాళ్ళు వేటాడేవాళ్ళు, రంగులు అద్దేవాళ్ళు. బొందలు తవ్వేవాళ్ళు కాట్నం కాల్చేవాళ్ళు క్షవరం చేసేవాళ్ళు బట్టలు ఉతికేవాళ్ళు. తాళ్ళు పేసే వాళ్ళు, కోళ్ళు పశులను పెంచేవాళ్ళు అన్ని రకాల

పనిమంతులు, కళాకారులు సృష్టి కర్తలు, నూనె తీసే వాళ్ళు ఏళ్ళంతా బహుజనులే ఈ దేశపు మూల జాతుల వారంతా బహుజనులే. ఉత్పత్తికుల సృష్టికర్తలైన బిసిలను సబ్బండ కులాల వారనడం సరైందే. ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీలంతా బహుజనులే అయినా ఎస్సీలు దళితులుగా, ఎస్టీలు మూలవాసగిరిజనులుగా, మైనారిటీలు ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ మైనారిటీలుగా పిలువ బడుతున్నారు. బిసిలు సబ్బండకుల సృష్టికర్తలుగా పిలువ బడుతున్నారు. ఈ నలుగురూ ఐక్యంగా బహుజనులుగా ఏకం కావాలి.

జనాభాలో 95 శాతం ఉన్న బహుజనులంతా (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు) ఐక్యంగా వ్యూహాత్మకంగా కార్యచరణ యోగ్యమైన ప్రణాళికను సిద్ధం చేసుకునే రచనలు రావాలి. తమకు జరిగిన జరుగుతున్న అన్యాయాలకు ప్రత్యామ్నాయం రాజ్యాధికారమే. 'పొలిటికల్ పవర్ ఈస్ ద మాస్టర్ కీ' అన్న అంబేద్కర్ సూక్తి మార్గదర్శకం. చట్టసభల్లో తమ గళాన్ని వినిపించి తమ సంక్షేమాన్ని కోరే రాజకీయ ప్రతినిధులను తయారు చేసే సాహిత్యం రావాలి. తమకు సంక్షేమాన్ని కలిగించే అభివృద్ధి పథకాలు రాయాలి. వాటి అమలుకు నిధులు కేటాయించి అమలు పరిచేందుకు కావల్సిన మార్గ దర్శకాలతో కూడిన రచనలు రావాలి. అందు కోసం కావల్సిన కార్యాచరణను సిద్ధ పరుచుకునే రచనలు: రావాలి. సమాచార సేకరణ జరగాలి. పరిశోధన జరగాలి. పర్యటనలు జరగాలి. ఏ.సి. గదుల్లో కూర్చోని వేటగాళ్లు రాసిన కాకి లెక్కలు ముందు పెట్టుకుని తయారు చేసే ఏంటిక చిక్కు' వంటి రచనల వల్ల చైతన్యం రాకపోగా ప్రాథమిక అవగాహన లేని వారికి అయోమయాన్ని కలిగిస్తుంది. గందరగోళం సృష్టిస్తుంది. అనైక్యత మిగులుతుంది. అవగాహన లేని కార్యకర్తలు, నిబద్ధతలేని మేధావులు ఇటువంటి సాహిత్యోద్యోమానికి కీడు కలిగిస్తారు. వారు రోగగ్రస్తశరీరం వంటి వారు. రోగ నిరోధక శక్తికి వీరు ప్రతినిధులమంటూ వ్యాధిని మోసుకొచ్చే వాహకాలుగా మొత్తానికి నష్టం కలిగిస్తారు,

పూలే దంపతులు బ్రాహ్మణ సమూహాల పీష్వాల నుండి సమాజాన్ని రక్షించేందుకు చైతన్య పరిచేందుకు విద్య ఒక్కటే ఆయుధమని గ్రహించి అందరికీ విద్య అందించే ప్రయత్నం చేశారు. జీవిత కాలం కృషి చేశారు.భాగ్యరెడ్డి వర్మ అనేక సభలను నిర్వహించి అది హిందూ మహాసభ ద్వారా 2400 ఉపన్యాసాలతో నిరంతర శ్రమతో నాటి సమాజాన్ని చైతన్య పరిచాడు. 1931 జనాభా లెక్కల్లో శూద్రులను కూడా చేర్చగలిగాడు.

అంబేద్కర్ అధ్యయనం చేస్తూ అనేక వేల ఉపన్యాసాలతో లక్షల మందిని బౌద్ధం వైపు మళ్లించగలిగాడు. స్వయంగా బౌద్ధాన్ని స్వీకరించి ప్రజలకు ముఖ్యంగా శూద్రులకు అవసరమైన మార్గదర్శకం చేశాడు. మాన్య కాన్షీరామ్ బహుజనులకు రాజ్యాధికారం కోసం జీవిత కాలం కృషిచేసి విజయవంతం అయ్యారు ఉత్తర్ ప్రదేశ్.

విద్య అంటే అక్షర జ్ఞానమొక్కటే అనే అజ్ఞానంలో ఉన్న అత్యధిక శూద్ర ప్రజలను మనువాదులు ఉపయోగించుకుంటున్నారు. లౌకిక ప్రజాస్వామిక దేశమయిన భారత దేశంలో సరస్వతీ శిశుమందిర్ వంటి సంస్థ ద్వారా అనేక మందిని మనువాదానికి అనుచరులను తయారు చేస్తూ బహుజనులను విడదీశారు. ఊహ తెలిసినప్పటి నుండి ఛాందస భావజాలాన్ని పెంచుకున్న వారిని చైతన్యపరచడం కష్టమే కాని అసాధ్యమేమి కాదు.

లౌకిక రాజ్యంలో పాఠశాలల్లో మత పరమైన హిందూ దేవుళ్లకు సంబంధించిన పురాణాలను రామాయణం ద్వారా భారత భాగవతా ద్వారా సనాతన మనువాదాన్ని బాహాటంగా ప్రచారం చేస్తున్నా నిస్సహాయంగా చూస్తున్నారు బహుజనులు. అందుకు భిన్నంగా వ్యాసాలు రచనలు బహుజన వాదులు చేయగలగాలి, తమ మూలాల గురించి తమకు జరిగిన జరుగుతున్న అన్యాయాన్ని గురించి మూల వాసులందరిని వలస వచ్చిన మనువాదులు ఏ విధంగా బానిసలుగా మార్చుకున్నది అంటరానితనం పేరుతో విభజించిన విషయం

శూద్రులతో పై శూద్రులతోనే ఏ విధంగా దాడులు చేయించినది సవివరంగా తెలియజేయాలి. చుండూరు కారంచేడు. లక్ష్మీపేట సంఘటనలను. న్యాయస్థానాల్లో జరిగిన న్యాయం గురించి సవివరంగా రచనలు సాగాలి. పురాణాలను ప్రశ్నించినందుకు తపస్సు చేసినందుకు విద్య నేర్చినందుకు వదించబడిన వారి గాధలను చార్వాకుడు శంభూకుడు, ఏకలవ్యుడు, శూర్పణక వంటి కథలను బహుజన కోణంలో ప్రచారం చేయవసి ఉన్నది. అంబేద్కర్ అధ్యయనం వల్ల ఎదిగి మనువాదులకు వత్తాసు పలికే అంబేద్కరిష్టుల పట్ల ఎలా వ్యవహరించాలి. ఆధిపత్య ధోరణులు బహుజనుల్లో ఏ విధంగా ఉన్నాయి. వాటిని అధిగమించడం ఎట్లా విద్య అహంకారాన్ని పెంచినప్పుడు దాన్ని అధిగమించడం కోసం బహీనతలు మన సమాజానికి నష్టం కలిగిస్తే ఏమి చేయాలి.

ఎవరి మీదో అక్కసు వెళ్లగక్కేందుకు కాకుండా బహుజనులను చైతన్యపరిచేందుకు రచనలు కొనసాగాలి. అంతర్జాలలో జరుగుతున్న చర్చల్లో కూడా పాలు పంచుకోవాలి. చెట్టులాగా బహుజన వాదం విస్తరించాలి. రాజ్యాధికారానికి మార్గం చూపే బోధవృక్షమయి జ్ఞాన ప్రచారం చేయాలి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

స్వర్గారోహణ పర్వము – కథా కథనం

– జక్కెపల్లి, పరిశోధకురాలు, కాకతీయ యూనివర్సిటీ

మహాప్రస్థానిక పర్వంలో పంచపాండవులు, ద్రౌపది, ఒక శునకం మహాప్రస్థానానికి బయలుదేరే ముందు ద్రౌపది, సహదేవుడు, నకులుడు, అర్జునుడు, భీముడు ఇలా ఒక్కొక్కరుగా నేలపై పడిపోయి చివరకు స్వశరీరంతో కేవలం ధర్మరాజు మాత్రమే స్వర్గానికి చేరబోయే సమయంలో ఇంద్రుడు ధర్మరాజు ఒక్కడినే రథాన్ని ఎక్కమనటం, శునకంను వదలనని సంభాషణ జరిగిన తరవాత ధర్మరాజు యొక్క ధర్మనిరతికి సంతోషించి శునకం (కుక్క) రూపంలో ఉన్న యమధర్మరాజు నిజరూపం ధరించి, చివరగా ధర్మరాజు స్వశరీరంతో స్వర్గానికి చేరిన తరువాత జరిగిన సంభాషణయే ఈ స్వర్గారోహణ పర్వం.

మహాప్రస్థానం ద్వారా ధర్మరాజు స్వర్గారోహణ చేసిన తరువాత స్వర్గంలో మా కురు వంశీకులు ఎవరెవరు ఏయే స్థానాలను పొందినారో తెల్పండి అని జనమేజయుడు వైశంపాయనుడిని అడుగగా ఆ వైశంపాయనుడు ఈ విధంగా చెప్పడం ప్రారంభించాడు.

ధర్మరాజు కోరిక మేరకు ఇంద్రుడు ఒక దూతను ఇచ్చి ధర్మరాజుతో పంపించగా మొట్టమొదటగా అంగరంగ వైభవంగా ప్రకాశిస్తున్నటువంటి దుర్యోధనుడు కనిపిస్తాడు. దుర్యోధనుడిని ఆ విధంగా చూసిన ధర్మరాజుకు మనస్సు చాలా గాయపడి పరమ దుర్మార్గాలు చేసిన దుర్యోధనుడు ఇలాంటి సుఖాలను అనుభవించడం ధర్మరాజు తట్టుకోలేక పోవడం అనేది ధర్మరాజులో మానవ స్వభావం ఇంకా పోలేదని అర్థమవుతుంది. ఎందుకంటే ధర్మరాజు ఇంకా మానవ శరీరంతోనే ఉన్నాడని మనం గమనించాలి.

అప్పుడు నారదుడు దుర్యోధనుడు వీరమరణం పొందడం వలన ఇలాంటి సుఖాలను అనుభవిస్తున్నాడని వివరిస్తాడు. అయినా నీవు మానవ స్వభావాన్ని మానుకోవాలని చెబుతాడు.

ధర్మరాజు కర్ణున్ని చూడాలన్న కోరిక వెల్లడించుట:

బంధువులందరికీ ధర్మరాజు తిలోదకములు ఇస్తున్న సమయంలో (యుద్ధంలో మరణించిన వారికి) కుంతి ధర్మరాజు వద్దకు వచ్చి కర్ణుడు తన కుమారుడని తన జన్మరహస్యమంతయు వెల్లడించింది. మేమిరువురం కలిస్తే ఆ ఇంద్రుడైన మమ్మల్ని ఎదురించలేడనే ఈ పద్యం ధర్మరాజుకు శత్రువులను జయించాలనే బలమైన కోరిక కలిగివున్న క్షత్రియుడని అర్థమవుతుంది.

సీ॥. సంగ్రామ మృతులైన సకలబంధులకుఁ ది ।
లోదకం బే నిచ్చుచుండ వచ్చి
కుంతి కర్ణుడు తన కొడుకని చెప్పినా । కతని
జన్మము తెఱంగంతవట్టు
విదితంబుగాఁ జేసినది మొదలుగ నమ్మ ।
హావీరుఁ దలచిన యప్పుడెల్ల
నుల్లంబు సంతాప మొందుఁ దదీయపా ।
దంబు లద్దేవి పాదంబులట్ల (14)

ఆ॥. యని సభక్తికముగ నర్చితంబులు సేయ ।
గానకునికి నేను గరము వగతు
నతడు నేను నైన నమరేంద్రుడును మమ్ముఁ ।
జెనయునే త్రిలోకసేవ్యులార

అని అతడి (కర్ణుడి) పాదాలను, మాతృమూర్తి కుంతి పాదాలను దర్శించాలని, వారిరువురు కలిసి ఉంటే ఎంతటి శత్రువులనైన ఎదురించవచ్చని అతనితో ధర్మరాజు తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ తన సోదరులను చూపించమని, ఒక వేళ వారు ఈ స్వర్గంలో లేకుంటే నేను ఇచట ఉండలేను. వారు ఎక్కడ ఉంటే నాకు అక్కడే స్వర్గం అని తెలుపుతాడు.

అప్పుడు ఆ దేవదూత ధర్మరాజును ఒక భయంకరమైన దృశ్యాలు, అరుపులు, దుర్గంధం నెలకొన్న స్థలానికి

తీసుకెళ్ళి ఇదే మనం రావలసిన చోటు అని చెప్పగా ధర్మరాజు మనసు కలత చెందుతుంది. అక్కడికి చేరిన ధర్మరాజు తిరిగి వెళ్ళిపోతున్న క్రమంలో ఓ పుణ్యాత్మ మీరు మరికొంత సమయం ఇక్కడే ఉండండి. మీ నుండి వీచే సువాసనతో మా మనసు ఆహ్లాదపడుతుంది. అని మరలా మరలా అవే మాటలు వినబడి ఆశ్చర్యాన్ని పొందుతాడు ధర్మరాజు. మీరు ఎవరిని వారిని అడుగగా వారందరూ వరుసగా కర్ణుడు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు, ద్రౌపదిని అని చెప్పగానే ధర్మరాజు హృదయం ద్రవించిపోతుంది.

పాపాలు చేసినటువంటి దుర్యోధనుడు సుఖాన్ని అనుభవించడం, పుణ్యాలు చేసినటువంటి పాండవులు నరకాన్ని అనుభవించడమే ఈ పర్వంలో ప్రత్యేకంగా కనబడుతుంది.

ఈ విధంగా పాండవులు కష్టాల్ని, దుర్యోధనుడు సుఖాల్ని అనుభవించడం వలన ధర్మరాజు మనసు గాయపడి ఈ దేవతలకు న్యాయం లేదు. ధర్మం లేదు. నేను కూడా వీరి వద్దనే ఉంటాను. నాకు ఏ స్వర్గసుఖాలు వద్దు నీవు ఎక్కడి నుండి వచ్చావో వారి వద్దకు వెళ్ళి జరిగిన విషయమంతా వివరిస్తాడు.

ఇంద్రుడు వెంటనే వసు, రుద్ర, ఆదిత్య మొదలగు సర్పముల సమూహంతో ధర్మరాజు వద్దకు వచ్చి పాప పుణ్యములను గూర్చి ఈ విధంగా వివరిస్తున్నాడు. భూలోకంలో పుణ్యాలు చేసినవారు మరణించిన తర్వాత మొదట అతి తక్కువ కాలం నరకం అనుభవించి తరువాత స్వర్గ సుఖాన్ని చాలా కాలం అనుభవిస్తారు. అలాగే పాపాలు చేసినవారు మొదట అతి తక్కువ కాలం స్వర్గ సుఖం అనుభవించి తర్వాత ఎక్కువ కాలం నరకం అనుభవిస్తారు. అని చెప్పి నీవు ఇప్పటివరకు ఇక్కడే ఉండటం వలన నీ మానుష్య స్వభావ వికారాలు నశించాయి. యోగం ప్రాప్తించింది. ఇక ఇప్పటివరకు నీవు దు:ఖాన్ని అనుభవించావు, ఇక ముందు స్వర్గ సుఖాన్ని అనుభవించు. అంటూ నీవు ఆకాశగంగలో స్నానమాచరించి సుఖప్రాప్తిని పొందుము. ఇంద్రుడు ధర్మరాజుతో చెప్తాడు. ఇంకా సుఖాలను అనుభవిస్తున్న కర్ణుడు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుళ్ళను, ద్రౌపది, ద్రౌపది పుత్రులను, కుంతి, మాద్రి, పాండురాజు మొదలగు వారిని చూడుము అంటాడు.

అంతటా యమ ధర్మరాజు ధర్మరాజుతో నేను నిన్ను మూడు సార్లు పరీక్షించాను. మొదట ద్వైతవనంలోని అరణి విషయంలో, రెండోసారి మేరు పర్వత సమీపంలో కుక్కతో వచ్చినపుడు, మూడో సారి ఇపుడు నీ సోదరుల స్వర్గప్రాప్తి విషయంలోను పరీక్షించాను. మూడు సార్లు కూడా నిశ్చల స్వభావంతోనే ఉన్నావు కానీ ఎచ్చోటను ధర్మాన్ని తప్పలేదు. కావున అన్నింటిలో విజయాన్ని సాధించావు.

క్షత్రియుడైన వాడు తప్పకుండా నరకం చూడాల్సి ఉంటుంది. కాబట్టి నిన్ను అక్కడికి పంపాల్సి వచ్చింది. నీ సోదరులు, ద్రౌపది పడిన కష్టాలన్ని మేము ఆడిన కపట నాటకములే. వారందరూ పుణ్యలోకాలనే అనుభవిస్తున్నారు అని చెప్పగా ఆకాశగంగలో స్నానమాచరించి మానవ దేహాన్ని విడిచి దివ్యదేహాన్ని పొందాడు ధర్మరాజు అని వైశంపాయనుడు జనమేజయునికి చెప్తూ ధర్మరాజు, ఇంద్రుడు, యమ ధర్మరాజు మొదలగు వారు కలిసి వెళ్తుండగా ఒక సుందరమైన చోట శ్రీమన్నారాయణుడు, అతనితో అర్జునుడు నమస్కరిస్తూ కనబడుతాడు.

సూర్యమండలంలో అద్భుతకాంతితో కర్ణుడు, భీముడు, అశ్వినీ దేవతల వద్ద నకుల సహదేవులను చూచాడు. దివ్యతేజస్సుతో వెలుగొందుతున్న స్త్రీని చూచి ఈమె ఎవరిని అడుగగా, ఈమె శ్రీమహాలక్ష్మీ. ద్రౌపదిగా మిమ్మల్ని వరించి మీకు ధర్మపత్నిగా సేవలందించిన అయోనిజ. ద్రుపదుని కూతురు. ఆమె వద్దనున్న వారు గంధర్వ వరులు ఉప పాండవులు, గంధర్వ పతి ధృతరాష్ట్రుడు, కర్ణుడు, సాత్యకి, కృతవర్మ, అభిమన్యుడు, పాండురాజు, భీష్ముడు మొదలగువారిని చూపించాడు.

జనమేజయుడు వైశంపాయున్ని ఈ కౌరవులందరూ

ఇక మీదట స్వర్గంలోనే ఉంటారా అని అడుగగా దుర్యోధనుడు కలిపురుషుడిలో, దుశ్శాసన మొదలగు వారు రాక్షసులలో కలిసి పోయారు. కర్ణుడు సూర్యుడిలో, భీష్ముడు అష్టవసువులలో ఒకడుగా, విదురుడు, ధర్మరాజు యమ ధర్మరాజుతో కలిసి పోయారు.

మొదట అతి తక్కువ కాలం స్వర్గ సుఖం అనుభవించి తర్వాత ఎక్కువ కాలం నరకం అనుభవిస్తారు. అని చెప్పి నీవు ఇప్పటివరకు ఇక్కడే ఉండటం వలన నీ మానుష్య స్వభావ వికారాలు నశించాయి. యోగం ప్రాప్తించింది. ఇక ఇప్పటివరకు నీవు దు:ఖాన్ని అనుభవించావు, ఇక ముందు స్వర్గ సుఖాన్ని అనుభవించు. అంటూ నీవు ఆకాశగంగలో స్నాన మాచరించి సుఖప్రాప్తిని పొందుము. ఇంద్రుడు ధర్మరాజుతో చెప్తాడు. ఇంకా సుఖాలను అనుభవిస్తున్న కర్ణుడు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుళ్ళను, ద్రౌపది, ద్రౌపది పుత్రులను, కుంతి, మాద్రి, పాండురాజు మొదలగు వారిని చూడుము అంటాడు.

ముగింపు :

ఈ విధంగా చేసిన కర్మ ఫలితములను అనుసరించి స్వర్గములో ప్రాప్తి లభిస్తుంది అని, కష్టము, సుఖము రెండూ జంటగా ఉంటాయని జనమేజయునితో వైశంపాయనుడు ఈ కథ ద్వారా తెలియజేసాడు.

ఆధార గ్రంథాలు :

1. కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతం - తిరుమల తిరుపతి దేవస్థానం
2. తిక్కన కావ్యశిల్పము - కేతవరపు రామకోటి శాస్త్రి
3. శ్రీ మహాభారతం - శాంతి సప్తకము - డా॥ దాశరథి రంగాచార్య
4. కవిత్రమ భారత జ్యోత్స్న - శలాక రఘునాధ శర్మ

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అంతరించిపోతున్న మానవత్వం - ఆచరించాల్సిన మార్గం

- డా॥. జె. వి. సుధీర్ కుమార్, ఆంధ్రోపన్యాసకులు, టి.జె.పి.యస్. కళాశాల, గుంటూరు.

సాహిత్యం సత్యాన్ని దర్శిస్తుంది. శాస్త్రం సత్యాన్ని నిరూపిస్తుంది. సత్యాన్వేషణలో మనిషి దాన్ని గ్రహిస్తూ, దానికి దూరమయ్యాడు. ఫలితంగా శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, మానవీయ విలువలను పాటించడంలో అధఃపాతాళానికి నెట్టబడుతున్నాడు. యాంత్రికతకు దగ్గరై నడిచే యంత్రం అయ్యాడు. అందువల్ల మానవుడు 'సజీవ స్పందనల స్వరూపం' అని కాకుండా 'రోబో' అనే పదానికి నిలువెత్తు నిర్వచనంగా మారాడు.

విద్య ద్వారా వివేకవంతుడు కావడమంటే ఏమిటో స్వామి వివేకానంద ఇలా నిర్వచనమిచ్చారు. "To me the very essence of Education is concentration of mind, not the collecting of facts". సకల విద్యాసారం సత్యాలను గ్రహించడం మాత్రమే కాదు, గ్రహించిన వాటిని ఏకాగ్రచిత్తంతో మన గుణాలుగా మలచుకోవడం అని సందేశమిచ్చారు. ఇటువంటి విధానం మనలో లోపించడంవల్లనే ఇవాళ మనిషిలో పుష్కల జ్ఞాన సంపద ఉంది కానీ, వాటిని అన్వయించుకునే పద్ధతి మాత్రం శూన్యంగా మారింది.

'వాక్కులమ్మ వరపుత్రుడు', 'అభినవ పోతన' బిరుదాంకితుడు అయిన డా॥ అందెశ్రీ ఇదే విషయాన్ని 'మనిషి' అనే గేయంలో సృష్టీకరించారు. ఏ వృత్తిలో మానవుడు జీవిస్తున్నాడో వాటి ధర్మాలను కాపాడుకుంటూ మానవోత్తముడిగా బ్రతకాలి. అలా మనుగడ సాగించేవారు లేకపోబట్టే ...

"మాయమైపోతున్నాడమ్మా
మనిషన్నవాడు
మచ్చుకైనా లేడు చూడూ
మానవత్వం వున్నవాడూ
నూటికో కోటికో ఒక్కడె ఒక్కడు
యాడవున్నాడో కాని కంటికీ కానరాడు"

ఇంతమంది మనుషులున్న ఈ సమాజంలో డా॥ అందెశ్రీ గార్కి మనిషనేవాడు మాయమైనట్లు ఎందుకు అనిపించింది? ఎందుకు కనిపించింది?

ఎందుకంటే ... మనిషంటే - నిస్వార్థత, ఆత్మీయత, ప్రేమ, దయ, నీతిపరుడుగా జీవించడం, కులమత బేధాలకు అతీతంగా జీవించడం, మూఢభక్తి లేకుండా మనగలగడం, సిఫార్సులు లేకుండా దైవాన్ని స్తుతించడం, రూపాయిని ప్రేమించకుండా దాని సృష్టికర్త అయిన మానవుడు గొప్పవాడని గుర్తించడం, స్వచ్ఛత, సత్యత, పవిత్రత, దయ మొదలైన మానవీయ గుణాలకు ఆలవాలమై మానవుడు జీవించగలగడం - అని కవి భావించారు.

పైన పేర్కొన్న గుణ సంపదను సాధించడం ఎవరికైనా సాధ్యం అవుతుందా? అంటే సాధ్యమే అని సాహిత్యం నిరూపించింది. చూస్తున్న, చదువుతున్న, వింటున్న అంశాలను నిష్పాక్షికంగా మొదట గ్రహించాలి. పిదప జీవితానికి వాటిని అన్వయించుకుని ఆచరించాలి.

మానవత్వాన్ని కలిగి ఉండటం గుణ సంపదగా భావించాలి. దేశమంటే మట్టికాదని, మనుషులని తెలుసుకోవాలి. మనుషులంటే కదిలే మరబొమ్మలు కాదని, సౌశీల్య సంపదకు నిలువెత్తు నిర్వచనాలని భావించి జీవించాలి.

15వ శతాబ్దంలో ఆంధ్ర మహా భాగవతాన్ని మన కందించిన 'పోతన' 'వామనావతార ఘట్టం' లో ... రాక్షసుడైన బలిచక్రవర్తితో వామనుడిగా వచ్చిన విష్ణుమూర్తి ఎదుట తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఇలా ప్రకటించాడు.

"నిరయంబైన నిబంధమైన ధరణీనిర్మూలనంబైన దు
ర్మరణంబైన గులాంతమైన నిజము రానిమ్ము
కానిమ్ము పో
హరుడైన హరియైన నీరజభవుండభ్యాగతుండైననౌ
దిరుగన్నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్య ! వేయేటికిన్ !

తన శిష్యుడు మూడడుగుల దానాన్ని ఇవ్వడానికి సిద్ధపడటం గురువైన శుక్రాచార్యుల వారికి నచ్చలేదు. వద్దని నివారించబోయాడు. సుతరామూ నచ్చలేదు ఆచార్యుల వారి మాట బలికి. అందుకే ఎన్ని నష్టాలు, కష్టాలు, విపత్తులు వచ్చినా, ఇస్తానని పలికిన మాట తప్పనని, వచ్చిన యాచకుడు త్రిమూర్తులలో ఎవరైనా తాను పట్టించుకోనని ధీరుడై సత్యసంధుడుగా నిలిచాడు. గొప్ప దేవుడు, గొప్ప మనిషి అని మనం, మన మన విశ్వాసాలను బట్టి ప్రస్తుతి చేస్తాం. భాగవతంలో బలి - 'గొప్ప రాక్షసుడుగా' కీర్తించబడ్డాడు. ఇక్కడ 'గొప్ప' అనే పదానికి గుణాలే తప్ప జన్మలు ప్రతీకలు కాదని సహజపండితుడైన పోతనామాత్యుల వారు శ్లాఘించారు. 'అభినవ పోతన' బిరుదాంకితుడైన 'అందెశ్రీ' కూడా 'మనిషి' గేయంలో ఇదే విషయాన్ని స్థిరపరిచారు. కాలం మారినా ప్రకటించిన అంశం ఒక్కటే. అదే - మానవీయత ప్రధానంగా మనిషి జీవించడం అని.

ప్రపంచంలో ఒకరు గొప్పవారుగా, మరొకరు అల్పులుగా పేర్కొనబడుతున్నారు అంటే అర్థం 'శ్రద్ధ' లోపించడం. మానవీయ విలువలను పెంపొందించడంలో, వాటికై మనం శ్రమించడంలో శ్రద్ధ పెడదాం! విలువైన జీవితాన్ని బ్రతికున్న కాలంలో సాధిద్దాం !

ఆధార గ్రంధాలు :

1. భాగవతం - బమ్మెర పోతన
2. మనిషి - డా ॥ అందెశ్రీ
3. నేను సైతం - డా ॥ బి. వి. పట్టాభిరాం

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సిద్దిపేట సాహితీ వనంలో తొంభైరెండేళ్ళ గాంధీ

– పరుమల భరత్, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట.

ఉద్యమాల పురిటిగడ్డ సిద్దిపేట.పూర్వం నవనాథ సిద్ధుల్లో ఒకరు ఈ ప్రాంతంలో సిద్ధి పొందడం వలన 'సిద్దపురి'గా ప్రసిద్ధి చెంది కాలక్రమేణా 'సిద్దిపేట'గా మారింది.మరో కథనం ప్రకారం నిజాం నవాబుల కాలంలో ఈ ప్రాంతానికి పర్యవేక్షకుడిగా ఉన్న 'సిద్దిఖీ' పేరు మీదుగా 'సిద్దిపేట' పేరు స్థిరపడిందని చెబుతారు. ప్రస్తుతం లభిస్తున్న మిట్టపల్లి, శనిగరం, దుద్దెడ ఏకశిలా శాసనాలు, ఇతర చారిత్రక ఆధారాల ప్రకారం సిద్దిపేటను బాదామీ చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు,కాకతీయులు పాలించినట్లు తెలుస్తున్నది. కొమురవెల్లి మల్లన్న జాతర, కూడవెల్లి జాతర, బందారం దర్గా ఉర్సు ఉత్సవాలు, గజ్వేల్ గ్యారా షాహీద్ జాతర వంటి భిన్న సంస్కృతి సిద్దిపేట సొంతం.అంతర్జాతీయ చిత్రకారుడు కాపు రాజయ్య, సంగీత విద్వాంసులు విశాల చంద్రమౌళి,రాజమౌళి, విధుమౌళి (మౌళిత్రయం), పేరిణి నృత్యంలో ప్రసిద్ధులు గజభీంకార్ రమేష్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి. రమణచారి, తెలంగాణ సాహిత్య అకాడెమీ ఛైర్మన్ డా.నందిని సిధారెడ్డి వంటి ప్రముఖు లెందరో సిద్దిపేట బిడ్డలే.

సిద్దిపేటలో సాహితీ చైతన్యం ఎక్కువ ఉండటానికి కారణం ఇక్కడ స్థాపించి నిర్వహించబడిన సాహిత్య సంస్థల కృషి ఫలితమే.1960లో వేముగంటి నరసింహాచార్యులు, శ్రీహరిపురం వేంకట రామయ్య, జి.గట్టయ్యలు నిర్వహించిన సాహితీ వికాస మండలి, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులుగా పని చేసిన పరాశరం గోపాలకృష్ణమూర్తి 1967 లో స్థాపించిన భారతీయ రచయితల సమితిల ద్వారా కవులు, రచయితలను జాగృతం చేశారు. అనంతరం శ్రీరంగ కృష్ణమాచార్యులు, వేముగంటి నరసింహాచార్యులు, మల్యాల దేవీ ప్రసాద్ కలిసి ఏర్పాటు చేసిన మెదక్ జిల్లా రచయితల సంఘం,1969లో ఉమాపతి పద్మనాభ శర్మ, రుక్మాభట్ల కృష్ణమూర్తి, జాలపల్లి చంద్రారెడ్డి, విశాల శ్రీకాంతశర్మలు స్థాపించిన నవచైతన్య భారతి,1976 నుండి 1982 మధ్య కాలంలో ముదిగొండ ఆంగీరస శర్మ, శాస్త్రుల రఘురామశర్మ నడిపిన మెదకు మండల సాహిత్య పరిషత్తు, 1986లో జాతీయ సాహిత్య పరిషత్ సిద్దిపేట శాఖ,1986లో డా.నందిని సిధారెడ్డి రూపకల్పన చేసిన మంజీరా రచయితల సంఘం(మరసం), 14 అక్టోబర్ 2001లో ఆవిర్భవించిన తెలంగాణ రచయితల సంఘం, 2010లో ఏర్పాటు అయిన యువసాహితీ సంస్థ, హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన నూతన సాహితి సమితి, పర్కపెల్లి యాదగిరి ఏర్పాటు చేసిన వెన్నెల సాహితీ సంగమం, వంగా గాలిరెడ్డి ఏర్పాటు చేసిన మైత్రి మిత్ర మండలి వంటి అనేక సాహితీ సంస్థలు కవులు, రచయితలు అనే మొక్కలను వృక్షాలుగా ఎదిగేలా తోడ్పాటునందించి సిద్దిపేటను సాహితీ క్షేత్రంగా మలిచాయి.

వంగా గాలిరెడ్డి బాల్యం – విద్యాభ్యాసం (జీవితం -విశేషాలు) :

సిద్దిపేట మండలం రంగధాంపల్లి గ్రామంలో వంగా రాధవ్వ, మల్లారెడ్డి దంపతులకు 1930(తేదీ నమోదు చేయలేదు)లో జన్మించిన వంగా గాలిరెడ్డి, తన విద్యాభ్యాసాన్ని గ్రామంలోని కాన్గీ బడిలో 'ఇస్మాయిల్' అనే ఉపాధ్యాయుని వద్ద 3వ తరగతి వరకు ఉర్దూ మీడియంలో పూర్తి చేశారు.అనంతరం వ్యవసాయం పనుల్లో తల్లిదండ్రులకు చేదోడుగా ఉన్నారు. తన 4 వ తరగతిని సిద్దిపేటలోని లాల్ కమాన్ వద్ద నాసర్ ప్రభుత్వ

పాఠశాలలో (నాసర్-భవనం పేరు) పూర్తి చేసి, సిద్ధిపేట లోని మెదక్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు.అప్పటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలుగు అధ్యాపకులు పరాశరం గోపాలకృష్ణ సలహా మేరకు ఆంధ్రమెట్రిక్ పరీక్ష గుంటూరులోని హిందూ కళాశాలలో పరీక్షలు రాస్తుండగా టైఫాయిడ్ వల్ల వాటిని పూర్తి చేయలేక మధ్యలోనే ఇల్లుచేరవలసి వచ్చింది. సంవత్సరానికి కానీ పూర్తిగా కొలుకోలేదు. మళ్ళీ తనకెంతో ఇష్టమైన వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.ఈ సమయంలోనే అప్పటి గాంధీ స్మారకనిధి రాష్ట్ర బోర్డు మెంబర్ కొండపాక రామనాథం గారు గాలిరెడ్డి గారి గురించి తెలుసుకొని ఆ సంస్థలో 1964లో ఉద్యోగాన్ని ఇప్పించారు.ఇక్కడి నుండే తన సామాజిక సేవా ప్రస్థానం ప్రారంభమయ్యింది గాంధేయవాదంలో...

ఉద్యోగం - సామాజిక కార్యక్రమాలు :

జాతిపిత మహాత్మా గాంధీ గారు అనుసరించిన, నమ్మిన సిద్ధాంతాలను ఆధారంగా చేసుకొని వాటి వ్యాప్తి కొరకు దేశవ్యాప్తంగా గాంధీ స్మారక నిధి కృషి చేస్తుంది.ఏ వ్యక్తి అయిన ఉద్యోగంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. కానీ సామాజిక సేవా కార్యక్రమాలనే తన ఉద్యోగముగా చేసే అవకాశం గాలిరెడ్డి గారిని వరించింది.చిత్తూరు జిల్లాలోని కార్వేటి నగరంలో ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి 1964-66 మధ్య రూ.60 జీతంతో గ్రామసేవక్‌గా విధులు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, చదువు చెప్పడం, గాంధీ ఆశయాలను, సిద్ధాంతాలను వ్యాప్తి చేయడమే వారి పని. ఆయన పనితనాన్ని గుర్తించిన అప్పటి గాంధీ స్మారక నిధి రాష్ట్ర కార్యదర్శి కోదాటి నారాయణరావు బెంగుళూరుకి దగ్గరలో గల విశ్వనీడం అనే ప్రాంతంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ సంస్థలో కర్ణాటక గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి గాలిరెడ్డిని ఎంపిక చేశారు. వారు గాంధీ సిద్ధాంతాలు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం వంటి పలు అంశాలపై శిక్షణ పొందారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గాంధీ స్మారక నిధి సహాయి ఆర్గనైజర్‌గా నియమితులయ్యారు. తన స్వగ్రామానికి దగ్గరగా సిద్ధిపేట శివారు గ్రామమైన పొన్నాల కేంద్రంగా పనిచేస్తూ తన సేవలను రాష్ట్ర వ్యాప్తంగా అందించారు. దీనిలో భాగంగా గాంధీ సిద్ధాంతాలను, పరిశుభ్రతను, అక్షరాస్యత ఆవశ్యకతను గురించి ప్రచారం చేస్తూ శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయవాడ, పెనమలూరు, కొవ్వూరు ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అప్పుడే తన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొని స్వగ్రామం రంగధాంపల్లి చేరుకొన్నారు.కరువు పరిస్థితిని ఎదుర్కొనేందుకు అప్పటి ప్రభుత్వం అధిక దిగుబడినిచ్చే విత్తనాలను అందిస్తుందని తెలుసుకొని తన పొలంలో వాటిని సాగు చేసి, ఇతర రైతులకు వాటిపై అవగాహన కల్పించి ఆదర్శంగా నిలిచారు.ఇలాంటి కరువు పరిస్థితుల్లో 1969లో గాంధీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వాడవాడల భజన చేస్తూ అప్పటి మున్సిపల్ ఛైర్మన్ రాజమల్లయ్య, గాంధేయవాదులు అరిగె సదానందం, సావిత్రమ్మ, రామనాథం, కనకయ్య శాస్త్రి మరియు ప్రజలతో కలిసి 'పిడికెడు బియ్యం' అనే కార్యక్రమం చేపట్టి ప్రజల వద్ద బియ్యాన్ని సేకరించి పేదలకు పంచిపెట్టారు.

నిరక్షరాస్యత నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షరప్రభ కార్యక్రమంలో భాగంగా ఆయన మిత్రులు విలేకరి అంజయ్య మరియు సిద్ధిపేట వయోజన విద్యా కార్యక్రమ ఇంచార్జీ మోహన్ రావు సహకారంతో అందరికీ పలకలు, బలపాలు, పుస్తకాలు అందేలా చేసి తన గ్రామంలో విద్యను అందరికీ నేర్పించే ప్రయత్నం చేశారు.అంతేకాకుండా అప్పటి సిద్ధిపేట శాఖ గ్రంథాలయం యొక్క గ్రంథపాలకులు ఫసియోద్దీన్ సహకారంతో ముగ్గుల పోటీలను నిర్వహించి అందరినీ అక్షర ప్రభలో చేరేలా ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించారు. సిద్ధిపేట సమీప గ్రామం దుద్దెడ ప్రక్క

గ్రామం ఆరేపల్లి వద్ద మోతయ్య అనే ఉపాధ్యాయుడు మరియు గ్రామస్తుల సహకారంతో పాఠశాలను ఏర్పాటు చేశారు. మంచి ఫలితాలు రావడంతో కుకునూరుపల్లి దగ్గర గల సింగాటం,తిప్పారం గ్రామలల్లో అప్పటి సర్పంచ్ దయానంద్ రెడ్డి (ఆర్యసమాజ్ కార్యకర్త) సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేశారు. తద్వారా నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేశారు.

1970లో అప్పటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో నిధులు లేక గాంధీ స్మారక నిధి మూత పడటంతో తన సేవలను తన గ్రామాభివృద్ధికి పరిమితం చేశారు.రంగధాంపల్లిలో విద్యుత్తు సౌకర్యం, ఇందిరా గ్రంథాలయం, రైతులకు అవగాహన కార్యక్రమాలు, అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలతో పాటు ప్రజలకు పొదుపు పట్ల అవగాహన ఉండాలని ఆర్థికంగా నిలదొక్కు కోవాలంటే పొదుపు చేయాలని హన్మకొండ సహకార వికాస్ సంస్థ సహకారంతో 1999లో మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా పొదుపు సంఘాలను ఏర్పాటు చేశారు.వీరిని ఆదర్శంగా తీసుకొని చుట్టుపక్కల గ్రామాల వారు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. ఆ సంఘాలన్నిటికి ప్రస్తుతం గాలిరెడ్డి గారు వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్నారు.

తెలంగాణ ఉద్యమంలో దీక్షా శిబిరం-వంగా గాలిరెడ్డి :

తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండ్ ఉన్నదని, రాష్ట్ర సాధనకు 2001లో కె.చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో పార్టీ ఏర్పాటు చేయడంతో ఆకర్షితుడైన వంగా గాలిరెడ్డి గారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.పార్టీలో పూర్తికాలం సభ్యునిగా లేకపోయినా కెసిఆర్ పిలుపు మేరకు అనేక ఉద్యమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. 29 నవంబర్ 2009న రంగాధంపల్లి అమరవీరుల స్తూపం వద్ద ఆమరణ నిరాహార దీక్షను తల పెట్టిన కెసిఆర్ ను కరీంనగర్ అల్గునూరు వద్ద అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించడం, తెలంగాణలో ఉద్రిక్త పరిస్థితులు, ప్రజల నిరసనలు, కేసిఆర్ 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రకటనతో తెలంగాణ ప్రజలు సంతోషించే లోపే తెలంగాణ అంశం సున్నితమైనది అని అందరి ఆమోదం కావాలని ప్రకటన వెనక్కి తీసుకోవడంతో మళ్ళీ తెలంగాణ అంతటా నిరసనలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సిద్దిపేట అధ్వర్యంలో అప్పటి ఎమ్మెల్యే టి.హరీష్ రావు గారి సూచనతో పాత బస్టాండ్ వద్ద 2012 సెప్టెంబర్ 24 న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.దీనికి నిర్వహకులుగా వంగా గాలిరెడ్డి గారు నిర్విరామంగా 2014 మార్చి 14 (విజయోత్సవ ముగింపు సభ) వరకు 1531 రోజులు నిర్వహించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం.ఈ దీక్షా శిబిరం విజయవంతం కావడానికి ఎమ్మెల్యే టి.హరీష్ రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, జెఏసి ఛైర్మన్ డా.జి.పాపయ్య, ప్రముఖ కవి డా.నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, గ్రామాల సర్పంచులు, నాయకులు, కవులు, కళాకారులు, విశ్రాంత ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలే కారణమంటాడు వంగా గాలిరెడ్డి.

1531రోజులు విజయవంతంగా దీక్షా శిబిరాన్ని నిర్వహించేంత ఓపిక, పట్టుదల గాలిరెడ్డి గారికి గతంలో గాంధీ స్మారక నిధిలో అనుభవం వల్లనే సిద్ధించి ఉంటుంది.ప్రతీ రోజు ప్రణాళికను రూపొందించుకోవడం, వాటిని అమలు చేయడం, అందరినీ కలుపుకుపోతూ వారికి ప్రోత్సాహాన్ని అందించడానికి కవులు, కళాకారులను ఆహ్వానించడం ఇలా 1531 రోజులు సుమారు ఒక లక్ష యాభై వేల మందిని దీక్షా శిబిరానికి రప్పించగలిగారు గాలిరెడ్డి గారు.ఈ సందర్భంగా 2010లో 'కదం కదం' తెలంగాణ ఉద్యమ కవితలు అనే పేరుతో కవితా సంకలనాన్ని, 'నా నోట తెలంగాణ పాట' అనే పుస్తకాన్ని ప్రచురించి అందరిలో ఉద్యమం పట్ల ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేశారు.దీనికి తన మిత్రుల సహకారం తోడైంది ఈ సందర్భంగానే 'మైత్రి మిత్ర మండలి' అనే సాహిత్య

సంస్థను స్థాపించి పుస్తకాలను ప్రచురిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దీక్షా శిబిరం ముగిశాక 1531 రోజులు శిబిరంలో ఏ ఏ కార్యక్రమాలు నిర్వహించారో, ఏ ఏ ప్రముఖులు హాజరయ్యారో వంటి వివరాలతో పాటు ఉద్యమ నాయకులు, కవులు, కళాకారులు,దీక్షా శిబిరంలో కీలకంగా వ్యవహరించిన వారి వివరాలతో 'మహాదీక్ష' అనే పుస్తకాన్ని 2014 నవంబర్ లో విడుదల చేశారు. ఇలా ఉద్యమంతో సాహిత్యాన్ని మమేకం చేసి దీక్షా శిబిరాన్ని ముందుకు నడిపించారు వంగా గాలిరెడ్డి గారు.

వంగా గాలిరెడ్డి - రచనలు :

విద్యార్థి దశలోనే వీరి రచనా ప్రస్థానం ప్రారంభ మయ్యింది. సిద్దిపేటలోని డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ సెంటర్‌లో డిగ్రీ చదువుతున్నప్పుడు అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో యూనివర్సిటీ స్టడీ సెంటర్లలో సార్వత్రిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కవితలను సేకరించి 1985-86లో 'సార్వత్రికం' పేరుతో తొలి సంకలనాన్ని అప్పటి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.సినారె గారితో సిద్దిపేటలో ఆవిష్కరించడం విశేషం. ఆ పుస్తక ప్రచురణ బాధ్యతలతో పాటు, సభా నిర్వహణ బాధ్యతలు గాలిరెడ్డి గారు దగ్గరుండి చూసుకోవడంవల్ల చిన్నప్పుడే సినారె గారి అభినందలు పొందారు. తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉద్యమ కవిత లను సేకరించిన 'కదం కదం' (2011) అనే సంకలనాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలనే సందేశాన్ని ఇస్తూ 'నేలతల్లి వందనం'(2012) అనే సంకలనాన్ని, ఉద్యమానికి బాసటగా నిలుస్తూ ప్రజలకు ప్రేరణ కల్పించడం కోసం 'నా నోట తెలంగాణ పాట' (2012) అనే సంపుటిని, ఉద్యమ కాలంలో నిర్వహించిన దీక్ష శిబిరం విశేషాల్ని తెలియజేస్తూ 'మహాదీక్ష' (2014) అనే పుస్తకాన్ని, తాను కాశీ యాత్ర చేసినప్పుడు తాను చూసిన ప్రదేశాలు,తన అనుభూతులు,విశేషాలతో యాత్రచరిత్రను 'కాశీయాత్ర' (2017) అనే పుస్తకాన్ని,ఈ ప్రపంచంలో గాలి పుట్టకపోతే?, ఒక ఆలోచన పుట్టకపోతే?, భూమి పుట్టకపోతే? లాంటి ప్రశ్నలను తన కవితలుగా తాత్విక దృష్టితో రాసిన 'ఆ ఒక్కటి పుట్టకపోతే' (2017) అన్న కవితా సంపుటి, 'మాట'(2021) అనే దీర్ఘ కవిత, తెలంగాణ పల్లె సంస్కృతిని వివరిస్తూ 'పదహారెడ్ల బండి'(2022) అనే సంపుటిని విడుదల చేశారు.దానికి కొనసాగింపుగా 'బండెన్క బండి'(ముద్రణలో ఉంది) ఇలా తొంభై రెండేళ్ళ వయస్సులో సైతం తన రచనా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. యువ రచయితలకు కవితలు రాయడం సులభంగా ఉంటుందని ప్రాస పదాలను సేకరించి తెలుగు ప్రాసపద సంపద-జమిలి ప్రాస అనే పుస్తకాన్ని తీసుకు రానున్నారు.తాను రాసిన రచనలు, సేకరించిన కవితలను పుస్తకాలుగా తీసుకురావడమే కాకుండా తోటి రచయితల పుస్తకాలకు ఆర్థిక సహకారం అందించి త్రిశేఖర్ 'పాటల ప్రభంజనం' (2011), ఫసిబాయి తెలంగాణ పాటలు(2011), కందుకూరి తెలంగాణ రథం(2013),దాగుడు మూతలు-సంపుటి (2015), అమ్మ అమ్మనే -సంకలనం(2015), పోలేరమ్మ పలుకులు (2017) తదితర పుస్తకాలు ముద్రణలోకి వచ్చేలా కృషి చేశారు వంగా గాలిరెడ్డి.

ఆయన నిర్విరామ కృషిని గుర్తించిన ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారు 'సిద్దిపేట గాంధీ' అని, శ్రీ వేముగంటి నరసింహాచార్యులు గారిచే 'సాహితీ బంధు' అని శ్రీ రామాచంద్రమౌళి గారిచే 'ఆచరణాత్మక సాహిత్య-సృజనశీలి' అని శ్రీమహమూద్ పాషా గారిచే 'గౌరవ శ్రీ' అనే బిరుదులతో పాటు అనేక సన్మాలను, సత్కారాలను అందుకున్నారు వంగా గాలిరెడ్డి గారు.ఇలాంటి వారి గురించి మరింతగా పరిశోధనలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సంప్రదింపులు :

1. బాలశ్రీనివాసమూర్తి గుమ్మన్న గారి. సాహితీ మంజీర. 1st ed., సిద్దిపేట, జాతీయ సాహిత్య పరిషత్, ఖీవఎ.1993.
2. గాలిరెడ్డి వంగా. ఆ ఒక్కటి పుట్టకపోతే. సిద్దిపేట, మైత్రి మిత్రమండలి, చీశీజ. 2017.
3. గాలిరెడ్డి వంగా. కాశీయాత్ర. సిద్దిపేట, మైత్రి మిత్రమండలి, చీశీజ. 2017.
4. గాలిరెడ్డి వంగా. కదం కదం. 1st ed.. సిద్దిపేట, మైత్రి మిత్రమండలి, జీబశ్రీఎ 2011.
5. గాలిరెడ్డి వంగా. మాట. సిద్దిపేట, మైత్రి మిత్ర మండలి, ఖీవఎ. 2021.
6. గాలిరెడ్డి వంగా. మహాదీక్ష. సిద్దిపేట, మైత్రి మిత్ర మండలి, చీశీజ.2014.
7. గాలిరెడ్డి వంగా. నా నోట తెలంగాణ పాట. సిద్దిపేట, మైత్రి మిత్ర మండలి, చీశీజ.2012.
8. గాలిరెడ్డి వంగా. నేలతల్లి వందనం. సిద్దిపేట, మైత్రి మిత్ర మండలి, 2012.
9. రాజిరెడ్డిపప్పుల.సిద్దిపేట జిల్లా సాహిత్య చరిత్ర. 1st ed.., హైదరాబాద్, తెలంగాణ సాహిత్య అకాడమి, Aug. 2019.
10. గాలిరెడ్డివంగా.పదహారెడ్ల బండి. సిద్దిపేట, మైత్రి మిత్ర మండలి, Aug. 2022.
11. గాలిరెడ్డివంగా."వంగా గాలిరెడ్డి గారి జీవితం,సామాజిక సేవ,రచనలు-విశేషాలు." Received by భరత్ పరుమల, 11 Sept 2022.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రపంచీకరణ - వ్యవసాయ రంగం - గ్రామీణ స్థితిగతులు

- - డా॥ వి. శాంతిలక్ష్మి, ఎమ్.ఎ. సైకాలజి, ఎమ్.ఎ. తెలుగు, పిహెచ్.డి., అతిథి ఉపన్యాసకురాలు,
తెలుగు విభాగం, బెంగుళూరు విశ్వవిద్యాలయం, బెంగుళూరు, కర్నాటక.

మన భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా గ్రామాల మీద ఆధారపడి ఉంది. యాభై ఏళ్ళపాటు ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి విధానాలను మన రాష్ట్ర ప్రభుత్వం అనుసరించింది. మన గ్రామీణ రంగం దేశంలోని ఇతర ఆర్థిక రంగాలతో, ఇతర ప్రపంచ దేశాలతో సజీవ సంబంధాలను ప్రభుత్వపరంగా కొనసాగిస్తూ పురోగతి, రకరకాల అభివృద్ధి పథకాలను అమలు చేసింది. మన ప్రభుత్వం ఒక నియమంగా, బాధ్యతగా వ్యవసాయ రంగాన్ని సంరక్షించి, ప్రోత్సహించింది. ఐతే ఆంధ్రదేశ గ్రామాల స్థితిగతులలో మార్పులు చాపకింద నీరులా వచ్చాయి.

భారతీయ ఆర్థిక వ్యవస్థ నేటికి కూడా ప్రధానంగా గ్రామీణ రంగం మీదే ఆధారపడి ఉంది. ఆదాయం, జీవన ప్రమాణాల విషయంలో గ్రామాలకూ పట్టణాలకూ మధ్య అంతరం చాలా వేగంగా పెరిగిపోతోంది. గ్రామాల్లో ప్రధాన జీవనోపాధి మార్గం వ్యవసాయం. మన దేశంలో మొత్తం శ్రామికుల్లో వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవిస్తున్నవారి సంఖ్య చాలా ఎక్కువ. కానీ జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా రోజురోజుకూ వేగంగా పడిపోతోంది. మొత్తం జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం నుంచి వస్తున్న వాటా కంటే వ్యవసాయరంగం మీద ఆధారపడి ఉన్న జనాభా సంఖ్య ఎక్కువని చెప్పవచ్చు. చిన్న, సన్నకారు రైతులు, దినసరి కూలీల సంఖ్య పెరిగింది. మన వ్యవసాయ రంగంలో అమలవుతున్న ఆర్థిక సంస్కరణల ఉత్పత్తి తీవ్ర సంక్షోభంలోనికి నెట్టివేయడం వలన చివరికి దేశవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దుర్భర దయనీయ పరిస్థితి నెలకొంది.

ప్రపంచీకరణ - వ్యవసాయ రంగం :

ఆర్థిక సంస్కరణలు గ్రామీణ ప్రాంతం మీద తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. వ్యవసాయ రంగం మార్పులకు లోనవుతూ మార్కెట్ వర్గాల కబంధ హస్తాల్లోకి జారిపోతోంది. అన్ని తరగతుల్లో సగటు సాగుభూమి విస్తీర్ణం తగ్గిపోతోంది. ధనిక రైతాంగం ప్రాబల్యం పెరిగింది.

గ్రామాల్లోని భూవిస్తీర్ణంలో సగభాగం ధనిక రైతు కుటుంబాల చేతుల్లో ఉండగా అధిక సంఖ్యలో ఉన్న చిన్న సన్నకారు రైతాంగం చాలా తక్కువ శాతం అందులోనూ నిస్సారమైన భూమిని కలిగి ఉంది. ధనిక రైతుల ఆధీనంలోని భూములు పేదరైతు భూముల కంటే చాలా మెరుగ్గా ఉన్నాయి. దున్నేవాడికే భూమి దక్కేలా చేసేందుకు ఉద్దేశించిన కౌలుదారుల చట్టం ఆ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. సంస్కరణలన్నీ కొన్ని వర్గాల ప్రయోజనాలకే పరిమితమవుతున్నాయి. భూ సంస్కరణల వల్ల అంతిమంగా లాభ పడుతున్నవారు మాత్రం పెట్టుబడిదారీ భూస్వాములు.

వ్యవసాయంపై రాజకీయ - ఆర్థిక పరిణామాలు:

కొత్తగా ప్రవేశ పెట్టిన సాంకేతిక పరిజ్ఞానం లాభదాయకమైన అవకాశాలను ముందుంచింది. కానీ ఈ అవకాశాలను కేవలం ధనిక రైతాంగం మాత్రమే అందుకోగలిగింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగమయిన 'సస్య విప్లవం' లేదా 'హరిత విప్లవం' ప్రవేశపెట్టిన కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని చిన్న, సన్నకారు రైతులు చేరుకోలేకపోయారు. భూ పంపిణీ విషయంలో భూ సంస్కరణలు ఎటువంటి మార్పునూ తేలేకపోయింది. ధనిక రైతులకు, చిన్న సన్నకారు రైతులకు మధ్య తీవ్ర

ఆర్థిక వ్యత్యాసాలు ఏర్పడ్డాయి. పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోగలిగిన తెలివితేటలు ఉండి కేవలం ఆర్థిక సామర్థ్యం లేక ఆటుపోట్లను తట్టుకునే శక్తి లేకపోవడం వల్ల కళ్లముందే కొత్తమార్గాలు కనపడుతున్నా కూడా ఏమీ చేయలేని నిస్సహాయమైన, దుర్భరమైన విపత్కర పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు చిక్కుకుపోయారు.

1991 నుండి మనదేశం అధికారికంగా సంస్కరణలను చేపట్టి వివిధ రంగాల్లో నయా ఆర్థిక సంస్కరణలను అమలు చెయ్యడం ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రపంచ వాణిజ్య సంస్థ [WTO] ఆవిర్భవించింది. వ్యవసాయంలో అంతర్జాతీయ వాణిజ్యాన్ని బాగా సరళీకరించారు. దీంతో మన వ్యవసాయ రంగంలో మార్కెట్ శక్తుల పాత్ర వాటి ప్రమేయం బాగా పెరిగింది. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా భారతీయ వ్యవసాయ రంగానికి సంబంధించి తీసుకున్న కొన్ని కీలక విధాన నిర్ణయాలు, వాటి పర్యవసానాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.

"ఎ.డబ్ల్యూ.టీ.ఓ ఒప్పందాలకు అనుగుణంగా 1997 నుండి మొత్తం భారతీయ ఉత్పత్తులన్నింటినీ జనరలైజ్డ్ సిస్టం ఆఫ్ ప్రిఫరెన్సెస్ [GSP] కిందకు తెచ్చారు. 1998లో దాదాపుగా 470 వ్యవాసాయిక ఉత్పత్తులపై అప్పటి వరకూ కొనసాగుతున్న పరిమాణాత్మక నియంత్రణలను [QRS] ఎత్తివేశారు. దీనికి తోడుగా 1999లో మరో 1400 వ్యవసాయక ఉత్పత్తులను ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ ళిూ+ూరి విధానం కిందకు తెచ్చారు. మన వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం ఆధ్వర్యంలో విదేశాల్లో విక్ర యించే విధానాలను చాలా వరకూ తిరోగమన మార్గం పట్టించారు. వ్యవసాయిక దిగుమతుల మీద విధించే సుంకాన్ని గణనీయంగా తగ్గించి వేశారు. 1990లలో సగటున 100 శాతం ఉన్న సుంకాలను 1997 నాటికి 30 శాతానికి తగ్గించారు. దేశ ఆహారపరమైన అవసరాల్లో కొంత శాతం తప్పని సరిగా దిగుమతి చేసుకోవాలని సూచించే 'మినిమమ్ కామన్ యాక్సెస్'కు మన దేశం విధానపరంగా, సూత్రప్రాయంగా విముఖమే అయినా వాస్తవానికి ఇప్పటికే మన ఆహార అవసరాల్లో 2 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసు కుంటున్నాం." (డి. నరసింహారెడ్డి - ఆర్థిక సంస్కరణలు వ్యవసాయ సంక్షోభం - గ్రామీణుల దుస్థితి - 2006, పుట - 15)

"1991 నుండీ మన విత్తన పరిశ్రమల్లో నూరుశాతం విదేశీ వాటాలను అనుమతించారు. విత్తనాల దిగుమతిని మరింతగా సరళీకరించారు. ఎరువులపై ఇస్తున్న రాయితీ లను 1991 నుంచీ క్రమేపీ తగ్గిం చుకుంటూ వస్తున్నారు. ప్రపంచ బ్యాంకు ప్రోద్బలంతో 1997 నుంచీ ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విద్యుత్ సంస్కరణలను ఆరంభించారు. దీంతో విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరిగిపోయాయి. విద్యుత్ రంగంలో ప్రైవేటు రంగానికి తలుపులు తెరిచారు. కొన్ని రాష్ట్రాల్లో నీటి తీరువా చార్జీలు బాగా పెరిగాయి. సాగునీటి నిర్వహణలో రైతులకూ భాగస్వామ్యం కల్పించాలన్న ప్రయత్నాలు మొద లయ్యాయి. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు భారీ నీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టి వాటికి కావల్సిన పెట్టు బడుల్లో వాటి వినియోగదారులు కూడా తమ వంతు భాగస్వామ్యం పంచుకోవాలన్న నిబంధనను తప్పనిసరి చేశారు. వాణిజ్య బ్యాంకులు రైతులను ప్రాధాన్యత వర్గంగా గుర్తించి రుణాలు మంజూరు చేయటాన్ని ఖుస్రో కమిటీ, నరసింహన్ కమిటీ ళి1992రిలు బాగా నిరుత్సాహ పరిచాయి. రుణాలు ఇచ్చే విషయంలో మొదట నుంచీ గ్రామీణ ప్రాంత బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చిన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు [RRB] 1997 నుంచీ క్రమేపీ బలహీన వర్గాలను నిర్లక్షం చెయ్య నారంభించాయి. నిత్యావసర వస్తువుల చట్టంలో మార్పులు, రాష్ట్రాల మధ్య వ్యవసాయ ఉత్పత్తుల రవాణాపై ఉన్న నియంత్రణలను సడలించటం, నమూనా - ఆదర్శ వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని తీసుకురావడం, కాంట్రాక్టు సేద్యాన్ని ప్రోత్సహించటం, వ్యవసాయ ఉత్పత్తుల 'పార్వర్డ్ మార్కెట్ల'ను పెంచటం

వంటి మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి'' (డి. నరసింహారెడ్డి - అర్థిక సంస్కరణలు వ్యవసాయ సంక్షోభం -గ్రామీణుల దుస్థితి - 2006, పుట - 16, 17)

ఇందులో భాగంగా విత్త, ద్రవ్య లోటును తగ్గించటమే ప్రధాన లక్ష్యంగా దిగుమతి సుంకాల తగ్గింపు, ప్రభుత్వ వ్యయం తగ్గింపు వంటి విత్త సంస్కరణలు చేపట్టారు. ఫలితంగా వ్యవసాయం మీద, గ్రామీణ మౌలిక సదుపాయాల మీద ప్రభుత్వ, ప్రజా ధనాన్ని వెచ్చించ టమన్నది బాగా తగ్గిపోయి, తీవ్ర విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి.

ఉపసంహారం :

ప్రపంచీకరణ అనేక రంగాలపై చూపిస్తున్న ప్రభావం దేశ అభివృద్ధికంటే దేశ సంక్షోభానికే ఎక్కువ దారి తీస్తోందన్న విషయం స్పష్టమవుతున్నది. వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ వాణిజ్యాన్ని బాగా సరళీ కరించారన్న విషయం కూడా అవగతమవుతున్నది. దీని కారణంగా మన వ్యవసాయ రంగంలో మార్కెట్ శక్తుల పాత్ర, వాటి ప్రమేయం బాగా పెరిగిందని చెప్పవచ్చు. భారత దేశానికి సంబంధించిన వివిధ వస్తువులను, ఉత్పత్తులను 'జనరలైజ్డ్ సిస్టం ఆఫ్ ప్రిఫరెన్సెస్ [GSP] కింద ఉంచడం వల్ల డబ్ల్యూటీవో సభ్యదేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం ప్రత్యేకంగా ఎటువంటి ఉదార వాణిజ్య విధానాలనూ అనుసరించాల్సిన అవసరం ఉండదు. పరిమాణాత్మక నియంత్రణల నుంచి [Quantitative Restrictions - QRs] తొలగించటం వల్ల సుంకం కడితే చాలు ఎంత పరిమాణంలోనైనా దిగుమతి చేసుకోవచ్చన్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా నిర్వహించే పద్ధతికి దాదాపుగా స్వస్తి చెప్పటంతో ఓపన్ జనరల్ లైసెన్సింగ్ [OGL] విధానం వలన వాణిజ్యం చాలా వరకూ ప్రైవేటుపరమైంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆనందరావు పట్నాయక్ కథలు – సామాజిక విశ్లేషణ

– తోట రామకృష్ణ, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, అదికవి నన్నయ విశ్వావిద్యాలయం, రాజమహేంద్రవరం.

ఆనందరావు పట్నాయక్ తెలుగు రాష్ట్రేతర రచయిత. వీరి జన్మస్థలం ఒడిశా రాష్ట్రం రాయగడ వీరు రాసిన మూడు కథా సంపుటాలలో ప్రతికథా విలక్షణమైనదే.వీరి కథలు తేలిక పదాలతో వ్యవహారిక భాషలో ఉంటాయి. గ్రాంధిక పదజాలం వీరి రచనాశైలిలో ఉండదనే చెప్పాలి. ప్రస్తుతం నా పరిశోధనాంశం కథలకు సంబదించినది కాబట్టి వీరి కలం నుంచి వెలువడినా 'అమూల్య కానుక' కథా సంపుటాలోని, అమూల్య కానుక, పరిమళించిన మానవత్వం, పందిరిమంచం, బికరి నిలయం, కథల్లో సామాజికాశాలను విశ్లేషిస్తాను.

అమూల్య కానుక :

ఈ కథ వెయ్యి అబద్ధాలు ఆడైన ఒక పెళ్ళి చెయ్యాలనే తెలిపే ఈ కథలో ప్రణీత్ తన భార్యతో కలిసి తన స్నేహితుడైన అనురాగ్ పెళ్ళికి విజయవాడ వెళ్ళితాడు. బస్సు ప్రయణంలో నిద్రలో జారుకున్న ప్రణత్‌కి తన భార్యతో కలిసి ఐదు నక్షత్రాల అందమైన హోటల్లో శోభనం జరిగినట్లు కలగంటాడు. మైలకువ వచ్చిన తరువాత తన వంటి మధ్యతరగతి వాడికి జరిగే పని కాదని మనసులో అనుకుంటాడు. అప్పటికే విజయవాడ స్టేషన్‌లో వున్న అనురాగ్, ప్రణీత్ దంపతులను ఆహ్వానించి విడిదింటికి తీసుకెళ్తాడు. ముహూర్త సమయం దగ్గర పడటంతో తాళికట్టు సమయంలో అనుకున్నంత కట్నం పూర్తిగా ఇవ్వలేదని పెళ్ళికొడుకు తండ్రి అగ్గిమీదగుగ్గిలం అవుతాడు. ఇటువంటి పరిస్థితులలో ప్రణీత్ పెళ్ళికొడుకు తండ్రి దగ్గరకు వెళ్ళి మామా మన ఎదురుగా ముగ్గురు పోలీసు ఆఫీసర్లు వాళ్ళు మారువేషంలో వచ్చారు మనం గొడవ చేస్తే పోలీసు స్టేషన్‌లో వేస్తారని కావాలని పెళ్ళికొడుకు తండ్రిని భయపెడతాడు. పెళ్లి జరిగిపోతుంది. మర్నాడు ఫైవ్‌స్టార్ హోటల్లో శోభనం. కాని పెళ్ళికూతురు అమూల్యకు హోటల్లో కంటే సొంత ఇంటిలో ఇష్టమని తన భర్తతో చెబుతుంది.స్టార్ హోటల్‌లో ఉన్న రూమ్‌ను ప్రణీత్ దంపతులకు ఎలాట్ అవుతుంది.మెన్నటి వరకు తాను కలగా భావించిన ఫైవ్‌స్టార్ హోటల్లో శోభనం ఈనాడు నిజమయ్యింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని తెలిపే ఈ కథ పురుషాధిక్య సమాజంలో స్త్రీలు తరతరాలుగా అణీచివేయబడటం,ముఖ్యంగా పెళ్ళి, కట్నకానుకల విషయంలో మగపెళ్ళివారు ఎక్కువ డిమాండ్ చేయడం, అడిగినంత కట్నం ఇవ్వకపోతే పెళ్ళిపీటల మీద పెళ్ళి ఆపడం వంటి ఇతివృత్తంతో ఈ కథ వుంది. మానవ సంబంధాలను ఆర్థిక సంబంధాలు ఏవిధంగా ప్రభావాతం చేస్తాయో రచయిత మనకు ఈకథ ద్వారా తెలియ చేశారు.

పరిమళించిన మానవత్వం :

వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సామాజిక,నైతిక విలువలను తెలిపే ఈ కథలో తాజుద్దీన్ ముఖ్య పాత్రధారి. తాజుద్దీన్ వృత్తిరీత్యా కారుడ్రైవర్. తన ప్రయాణీకులైన రావ్, ఘోష్ దంపతులను కలకత్తా నుంచి మాయాపూర్ బయలు దేరుతారు. మాయాపూర్ కేంద్రంగా చేసుకొని ఉన్న ఇస్కాన్ సంస్థ నందుగల చైతన్య ప్రభువును దర్శించడానికి వెళ్ళతారు. తాజుద్దీన్ డ్రైవింగ్‌ను రావ్, ఘోష్ దంపతులు మెచ్చుకుంటారు. దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు తాజుద్దీన్ కారు వేగంగా నడుపుతాడు దారిలో ఒక పల్లెటూరి అల్లరిమూక కారు ట్రాలీని డీకొట్టిదని నెపంతో తాజుద్దీన్ నుండి డబ్బులు ఇమ్మని అడుగుతారు. ట్రాలీకి డ్యామేజేమి జరగలేదు కదా ఎందుకు కట్టాలని త్యాజుద్దీన్ ప్రశ్న వేస్తాడు.''కార్లో కూర్చున్న బడాబాబులను బయటకు లాక్కురండి''

అంటూ ఆర్డర్ వేస్తాడు అల్లరిమూక నాయకుడు. డ్రైవర్ చేతులు జోడించి వారు నా అతిథులు వారినేమీ చెయ్యొద్దు అంటూ బ్రతిమాలడుతాడు. ఇది చూస్తున్న కారులో ప్రయాణికులు తమ వద్ద ఉన్న నగలు దోచుకోరుకదా అని అనుకుంటారు ఆడాళ్ళిద్దరూ. నగలు కనపడకుండా పైటల్ని మెడచుట్టూ కప్పుకుంటారు. అల్లరిమూక నాయకుడు ఒక వెయ్యి రూపాయలు మాకు కావాలి నీ దగ్గర లేకపోతే మీ యజమానులను అడిగి తీసుకురా అని కోపంగా అడుగుతాడు. ''నేనడగను వాళ్ళు ఇస్తానన్న ఇవ్వనీయను'' ఇది అన్యాయం వాళ్ళు నా అతిథులు అని మరింత స్థిరంగా చెప్పుతాడు తాజుద్దీన్. అయితే నీకు హజామత్ తప్పదని తాజుద్దీన్‌ను చెట్టుకి కట్టేసి కొడతారు. ఇదంతా చూసిన రావ్,ఘోష్ దంపతులు వేరే టాక్సీ ఎక్కి వెళ్ళిపోతారు. మరునాడు ఉదయం ఆరుగంటలకు త్యాజుద్దీన్ ఒంటినిండా గాయలు,చిరిగిన దుస్తులతో ఘోష్ ఇంటికి వెళ్లతాడు తాజుద్దీన్ చూసిన పెద్దలు తమ మీద పగతీర్చుకోవడానికి వచ్చాడని అనుకుంటారు. ''సాబ్ ఆప్‌కా పర్స్ గాడీమే గిర్‌గయా'' డబ్బు లెక్కపెట్టుకోండి'' అంటూ ప్రయాణంలో రావు జేబులోంచి కారులో పడిపోయిన మనీపర్సును ఘోష్, రావ్‌ల ముందుంచాడు. తన కర్తవ్యం నెరవేరినట్లు నిరిష్తంగా వెనుదిరుగుతాడు తాజుద్దీన్.

ఈ కథలోని తాజుద్దీన్ పాత్ర మానవత్వ విలువను, సామాజిక బాధ్యతలను తెలుపుతుంది. తనను నమ్ముకొని వచ్చిన ప్రయాణికుల కోసం అల్లరి మూక జనంతో దెబ్బలు తింటాడు. కారు ప్రయాణంలో తాజుద్దీన్ డ్రైవింగ్ మెచ్చుకొని బహుమతులు ఇస్తామన్న పెద్దలు తాజుద్దీన్ ఆపదలో ఉన్నప్పుడు పట్టించుకోకుండా కారుదిగి వేరే టాక్సీ ఎక్కి వెళ్ళిపోతారు. తాజుద్దీన్ అవి ఏవి తన మనసులో పెట్టుకోకుండా కారులో పడిపోయిన పర్సును వారి ఇంటి వద్దకు వెళ్ళి ఇస్తాడు. ధనం కంటే గుణం గొప్పదని ఈ కథ తెలియచేస్తుంది.

పందిరిమంచం :

వృద్ధనారీ పతివ్రత: అన్నట్లు తెలిపే ఈ కథలో చిట్టెమ్మ ప్రధాన పాత్రధారి.చిట్టెమ్మ పన్నేండేళ్ల పరువంలో అరమగ్గిన జామపండులా ఉండేది. తొమ్మిదో తరగతి చదువుతున్న చిట్టి పెద్దమనిషి కావడం, ఆ తర్వాత మగ పిల్లల కళ్ళన్నీ చిట్టి మీదే ఉండేవి.ఆ వయసులో క్లాసులు ఎగొట్టి ఏటిఒడ్డున పరింకాయలు తింటూ,కొండ గుహల్లో మగపిల్లలతో దోబూచులాటలు ఆడుకొనేది. ఫలితంగా ఆ సంవత్సరం పరీక్ష తప్పింది. దాంతోపాటు నెల తప్పింది ఇది తెలిసిన తల్లీదండ్రులు నెత్తీనోరూ బాదుకున్నారు. నెత్తి బాదుకుంటే లాభం లేదని చిట్టి పెద్దమ్మ ఉంటున్న ఊరికి వెళ్ళి కడుపు తీయించారు. కొన్నాళ్ళు పెద్దమ్మ ఇంటి వద్ద ఉంచారు. కొన్ని నెలల తరువాత చిట్టి పెద్దనాన్న చిట్టి వెంటకొని వచ్చి వాపోతాడు. అక్కడ ఏ పాలేరుతోనో, పాపాల్రావ్ తోనో పడుకుంది మళ్ళీ కడుపు! దీని లాంటిది ఇంట్లో ఉంటే మిగతా ఆడపిల్లలకి కూడా కడుపు లొస్తాయని 'రామ్ రామ్'' అంటూ వెళ్ళిపోతాడు. ఊర్లో అబార్షన్ స్పెషలిస్ట్ ఒకాయన చేత రహస్యంగా కడుపు తీయించి ఇంట్లోనే అట్టిపెట్టుకున్నారు చిట్టిని అయిన ఉదయిస్తున్న సూర్యుణ్ణి చేత్తో ఆపే శక్తి ఎవరి కుంటుంది చిట్టి ప్రక్కింట్లో బ్రహ్మచార్లుండేవారు వాళ్లకీ వీళ్లకీ కంబైన్డ్ లెట్రీన్ ఫలితంగా చిట్టికి మూడోసారి కడుపు వచ్చింది. చిట్టి తండ్రి రుద్రుడై పోయాడు. చిట్టిని తంతుంటే కిమ్మన లేదు. అదే టైములో చిట్టి మేనమామ వచ్చి అయిందేదో అయింది జరగవలసిన సంగతి చూడు అన్నాడు. ఇద్దరు బామ్మర్దులు మంతనలు చేసి కూడ బలుక్కున్నారు. వెంటనే సంబంధాలు చూడటం మొదలు పెట్టారు.చిట్టి మేనమామ నక్కబుద్ధి ఉపయోగించి తన ఊళ్లో ఉన్న గుర్నాధానికి కట్టబెట్టాడు. గుర్నాధానికి కొన్ని సరదాలున్నాయి. జరదా కిళ్ళీ, చీట్ల పేక, బీడీ కాల్చడం అతని హాబీలు. వాడిని పోషించడం - ఊర్లో అంబోతుని పోషించడం ఒకటేనని గుర్నాధం తల్లిదండ్రులు చిట్టిని కట్టబెట్టి చేతులు కడుకున్నారు. పెళ్లి రోజునే కార్యం

గుర్నాధం పుంగవుడే కాని పురుషుడు కాదని కార్యంనాడే తెల్సిపోయింది. చిట్టికి తండ్రిచ్చిన ఇల్లు ఆ ఊరి నడిబొడ్డున ఉంది అక్కడొక చిల్లరకొట్టు నడుపుతుండేది. చిట్టికి పాప పుట్టింది.చేతకాని భర్త కావడం, రుచి మరిగిన దేహం, డబ్బులేమి చిట్టికి చిల్లరకొట్టుతో పాటు తనను కూడా అమ్మకానికి పెట్టాల్సిన అవసరం ఏర్పడింది.సరకు చక్కగా ఉంటేచాలు కొనుగొలుదారుడు ఎంతైనా ఇచ్చి కొనుక్కుంటారు. సరుకులకు చిల్లరకొట్టు చిట్టెమ్మ మదనకేళి గృహం అయింది. రోజులు మారుతున్నాయి చిల్లర కొట్టు మూడంతస్థుల మేడ అయ్యింది. ఎక్కడ వడితే అక్కడ జాగాలు కొనడం, అమ్మడం ప్రారంభంచింది. అప్పటి నుంచి జాగాలు చిట్టెమ్మ అని పిలిచేవారు. చిట్టికి వయసు మళ్లిన తరువాత తన వద్దకు వచ్చిన వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది.ఈ విషయం చిట్టి అర్థంచేసుకుంటుంది. 'వృద్ధనారీ పతివ్రత:' అన్నట్లు చిట్టెమ్మ దినచర్య మారిపోయింది.వేకువఝామున లేవడం గుళ్ళు, గోపురాలు తిరిగిరావడం, ఒంటిపూట భోజనం ఇలా కార్యక్రమం మొదలైంది విష్ణు ఆలయం పూజారికి సంవత్సరం, సంవత్సరం గ్యాస్ పోయ్యి, కుక్కర్ లాంటివి బహుమతులివ్వడం అనవాయితీ అయ్యి పోయింది. కొద్ది రోజుల్లో చిట్టెమ్మ దానధర్మాలు అందరిని ఆశ్చర్యంలో ముంచాయి. వెంకటేశ్వరుడి గుడికి అరఎకర భూమి దానం ఇచ్చింది చిట్టెమ్మ. గుడి నిర్మాణం కూడా పూర్తి అయ్యింది.

అప్పటి నుండి చిట్టెమ్మను మహా ధర్మాత్మురాలిగా ఊరి ప్రజలు గుర్తించారు. ఈ కథ సమాజంలో జరుగు తున్న సంఘటనలకు ఆధారంగా చేసుకొని వుంది. డబ్బు ఉంటే చేసిన తప్పులును సమాజం మరిచిపోతుందని, డబ్బు ఉన్న వారినే సమాజం గౌరనిస్తుందని సమాజ పోకడలను ఆనందరావ్ పట్నాయక్ గారు ఈ కథ ద్వారా మనకు తెలియ చేసారు.

బికారి నిలయం :

మేలు చేసిన వ్యక్తులను మరిచి పోకుండా వారి పట్ల కృతజ్ఞత భావం కలిగివుండాలని తెలిపే కథ అప్పలనాయుడు శ్రీకాకుళం జిల్లా మారుమూల ఒక గిరిజన పాలెంలో హెడ్‌కానిస్టేబుల్ గిరిజన ప్రాంతం కావడం వల్ల నాయుడుగారి మామ తన కూతుర్ని పంపించడు. నాయుడు మిగతా కానిస్టేబుల్స్‌తోపాటు స్టేషనులోనే ఉంటాడు. ఆఫీసు తాళాలగుత్తి నాయుడు దగ్గరే ఉంటాయి. ఒక నాడు చెరువులో స్నానం చేసినప్పుడు తాళాలగుత్తి పోతుంది. తెల్ల ప్రభుత్వం ఉద్యోగం నుండి తొలిగిస్తుంది. నాయుడు కృంగి పోకుండా తన వద్దనున్న డబ్బులతో వెండి వ్యాపారం చేస్తాడు. అంతానజావుగా సాగుతున్న సమయంలో దేశంలో కరువు రావడం, వల్ల నాయుడు బాగా దిగాలు పడిపోయాడు.

తనకు ఈ ఊరు అచ్చిరాదని వేరే ఊరు వెళ్ళాలని నిశ్చయించుకుంటాడు. షాపు ప్రారంభమైన నాటి నుండి రోజు తన దగ్గరకు వచ్చే బిచ్చగాడు ఆఖరి రోజున వచ్చి బిక్షం అడుగుతాడు. "లేదు లేదు వెళ్ళవయ్యా" అన్నాడు నాయుడు ''ఏటి బాబయ్యా'' ఇయ్యాల మనసు బాగానేదా? ఆప్యాయంగా అడిగాడు. ముష్టివాడు. నాయుడు నుంచి సమాధానం లేదు "మదిలోని దుక్కము మనవి సేయండి దొరా సులకన అవుతుంది" అన్న మాటలకు బికారి అప్పుడిలా కనిపించాడు. వ్యాపారంలో నష్టపోయానని పెట్టుబడికి కావాల్సిన డబ్బు లేదు చెప్పాడు."అయితే దొరా! కొద్దిగా కూకో ఉప్పుడొస్తా!" అని బికారి వెళ్ళిపోయాడు. సాయంత్రం కొట్టుమూసి ఇంటికి వెళ్ళబోయే టైముకి బికారి వచ్చి తన బొంతలోన ఉన్న చిల్లర మెత్తాన్ని అప్పలన్నాయుడుకి ఇస్తాడు.బికారి నోటు రాయించుకోవడానికి కూడా ఒప్పుకో లేదు.అవసరం పడితే ఒక్క రూపాయి మాత్రమే తీసుకొనే ఒప్పదం మీద బికారి వెళ్ళిపోయాడు. అప్పలనాయుడు సుడి తిరిగింది. ఊరంతటికీ, ఆపై జిల్లాకి, ఆ తరువాత రాష్ట్రానికంతటికి మంచి బంగారు నగలు వర్తకుడని పేరు వచ్చింది లెక్కతెలీని డబ్బుకి యజమాని అయ్యాడు.

రెండువేలకు రెండు రూపాయలు మాత్రమే అందుకున్న బికారి కన్పించలేదు. బికారి చేసిన మేలును మర్చిపోకుండా అప్పలనాయుడు ప్రతి పుణ్యక్షేత్రంలో ఒక భవంతి కట్టించి దానికి ''బికారి నిలయం'' అనే పేరు పెట్టారు.బీద విద్యార్థులకు 'బికారి' పేరుమీద కొన్ని స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేసి కొంతలో కొంతైనా ఋణం తీర్చుకున్నానని అనుకుంటాడు నాయుడు.

అప్పలనాయుడు ఆదర్శ జీవితాన్ని తెలిపిన ఈ కథలో అప్పలనాయుడు వ్యాపారం చేసి నష్ట పోయినపుడు బికారి వద్ద సహాయం పొంది బంగారు నగలు వ్యాపారం చేసి లాభాలు పొందుతాడు బికారి చేసిన మేలును మర్చిపోకుండా 'బికారి' పేరుతో వసతులు, స్కాలర్‌షిప్‌లు ఇచ్చి బీద విద్యార్థులను ప్రోత్సహించాడు. మేలు చేసిన వ్యక్తులను మరిచిపోకుండా, అదే స్ఫూర్తితో ఇతరులకు సహాయపడాలని ఈ కథ తెలుపుతుంది. అమూల్య కానుక కథా సంపుటిలో భిన్నకథలు ఎన్నో వున్నాయి. ప్రతి కథలో విలక్షణమైన పాత్రలు ఉన్నాయి. ప్రస్తుత వ్యాసంలో తీసుకున్న కథలు ఇతివృత్తం విభిన్నమైనవి. ఆనందరావు పట్నాయక్ గారు ప్రతి కథలో సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఇతివృత్తంగా తీసుకొని మన కళ్ళకు కట్టినట్లు ఆ కథలు రాసారు. ఈ కథల ద్వారా సమాజంలో జరుగుతున్న వరకట్నము లాంటి దురాచారాలను, వ్యభిచార వ్యవస్థను, ఆనంద రావు పట్నాయక్ ఖండించారు. మానవత్వపు విలువలను, కృతజ్ఞత భావం కలిగేవుండాలని తెలిపిన పరిమళించిన మానవత్వం, బికారి నిలయం వంటి కథలు సమాజ హితాన్ని కోరేవిగా ఉంటాయి.

ఆధార గ్రంథాలు :

1) అమూల్య కానుక (కథా సంపుటి) (జయంతి పబ్లికేషన్స్-2006) - ఆనందరావు పట్నాయక్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దేశ భక్తిని ప్రబోధించే ఖండ కావ్యం - పృథ్వీసూక్తమ్

- యాదగిరి, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా యునివర్శిటీ, తార్నాక, హైదరాబాద్.

మ॥ ఇది నాదేశము, వీరు నా యనుజులిందే
నాకిహంబున్ పరం
బిది నా కోరికలల్లుకొన్న దివి ఇందే పుట్టి,
జీవించి, పొం
దుదు చిత్సంగతి ఈ ధరా రజములో దొర్లాడి
ఈ గాలులన్
హృదయాశావధి నిల్పి ఈ జనని నర్చింతున్ పరాదేవిగా

శ్రీ భండారు సదాశివ రావు గారి ప్రసిద్ధ కావ్యం పృథ్వీసూక్తంలోనిదీ పద్యం. ఇందులో దేశభక్తిని, దైవభక్తిని మేళవించి చెప్పారు. ఇవి రెండు ప్రతి వ్యక్తిలో ఉండా లన్నారు. అందులో తనను అనుసంధించుకొని ఆత్మ నివేధనతో చెప్పుకొన్న పద్యమిది. ఇదొక నాందీ పద్యం. నాటకానికి నాందీ శ్లోకం ఎంత ప్రధానమో అది కావ్య వస్తువునెలా సూచిస్తుందో అలాగే ఈ పద్యం సదాశివ రావు వృదయాన్ని వారి సాహితీ వ్యానంగ ఉద్దే శ్యాన్నింతటినీ ఆవిష్కరిస్తోంది. ఈ భావనయే సదాశివరావు ఆత్మ, ప్రాణము, ఊపిరి.

ఇది నా దేశము. వీరందరు నా సోదరులు. నాకు ఈ భూమే స్వర్గం. నా కోరికలకు పుట్టినిల్లు ఈ పుడమి. ఇక్కడే పుడతాను. జీవిస్తాను. పరమాత్మలో కలిసిపోతాను. ఈ మట్టిలో దొరలుతాను. ఈ గాలులను గుండెనిండా నింపుకొని ఈ నేలతల్లిని ఆది పరాశక్తిగా పూజిస్తానన్నారు. ఇలా దేశం పట్ల సదాశివ రావు తన తాదాత్మ్యభావాన్ని వ్యక్తం చేశారు. ఈ గొప్ప దేశభక్తి అనుభూతి మూలాలు మనకు ప్రాచీన, ఆధునిక సాహిత్యంలోనూ కనపడతాయి.

"మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః - ఈ పుడమి మా తల్లీ మేమామె పుత్రులము" అని అధర్వణ వేదం పృథ్వీసూక్తం చెపుతుంది. ఈ భావన హృదయంలో నిలిచి పై పద్యంగా పరిణమించింది.

॥అపి స్వర్ణమయీ లంకా నమే లక్ష్మణ రోచతే। జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ॥

లక్ష్మణా! బంగారు లంక అయినా నాకు ఈ రాజ్యం అక్కరలేదు. కన్న తల్లీ, జన్మభూమి స్వర్గంకంటే గొప్పవి" అని శ్రీరాముడు అన్నాడు. ఈ జన్మభూమి స్వర్గం కంటే గొప్పది అనే భావంలో నుంచి పుట్టిందే పై పద్యం.

"త్వంహి దుర్గా దశప్రహరణ ధారిణీ... / వందే మాతరం" నీవు సాక్షాత్ దుర్గామాతవు. పది రకాల ఆయుధాలను చేతపట్టుకున్న పరాశక్తివి, సరస్వతివి, లక్ష్మి దేవిగా పూజలు అందుకుంటున్న తల్లీ! నీకు వందనం" అని బంకించద్ర చటర్జీ తన ఆనంద మఠ్ నవలలో వర్ణించారు. ఈ భూమి పరాశక్తి అనే భక్తి భావనతో పుట్టిన పద్యం అది.

కం॥ దేవుడన మాతృదేశము / దేవతలన ప్రజలు, యజ్ఞదీక్షయనంగా
సేవావ్రతనిష్ఠయు, ఇవి / జీవన సూత్రములుగా ప్రసిద్ధింగనుమా

జన్మనిచ్చిన దేశమే దేవుడు. ప్రజలు దేవతలు. సేవా వ్రతమే యజ్ఞం. ఇవే ప్రసిద్ధమైన జీవిత సూత్రాలు. అని తుమ్మల సీతారామ మూర్తిగారు సూత్రీకరించారు. ఈ ఆలోచనలకు అక్షరరూపమే పై పద్యం అని చెప్పవచ్చు.

"మన దేశంలో స్వధర్మం, సత్యం, సంస్కృతి పట్ల స్వాభిమాన భావనే దేశభక్తి"... "To be proud of Dharma, Sanskriti to be proud of being a Hindu" అని స్వామి వివేకానంద అన్నారు. స్వామీజీ చికాగో విశ్వమత మహా సభలో పాల్గొని స్వదేశానికి తిరిగి వచ్చినపుడు... భారత గడ్డపై కాలుపెడుతూ ఇలా అన్నారు. ఇంతకు ముందు ఈ భూమి పవిత్రమైనది అను కున్నాను. కాని ఇప్పుడు అణువణువు పరమ పవిత్రమైనదే అంటూ నేలపై దొర్లాడి

మట్టిని ముద్దాడి నాడట. స్వామి వివేకానందుల వలే ఈ భూమిలో పొర్లాడుతామన్నారు భండారు సదాశివ రావు.

"హిమాలయాలు నా కిరీటం. కన్యాకుమారి నా పాద పీఠం. తూర్పు, పశ్చిమలు నా విశాల బాహువులు... నేను నడిస్తే భారతమే నడుస్తుంది. నేను మాట్లాడితే భారతమే మాట్లాడుతుంది..." ఇది భారత దేశం అంటే స్వామి రామతీర్థకు ఉన్న భావన. దేశము, దేహము ఒక్కటే అనే అద్వైత స్థితి రామతీర్థ స్వామిది. ఈ ఆలోచననే సదాశివ రావు కొనసాగించారు. ఈ ఒక్క పద్యంలో ఇన్ని భావాలు నింపినందు వల్ల శ్రీ భండారు సదాశివ రావు వ్యక్తిత్వానికి మూర్తి మత్వానికి ఈ పద్యం దర్పణంగా నిలిచిందనే చెప్పాలి.

దేశం కోసం జీవించడమే ఆశయంగా కలిగిన మహానుభావులెందరో ఉన్న ఈ దేశంలో సదాశివ రావు గారొకరు. ఆజన్మాంతం అణువణువునా భారత భక్తిని నింపుకొని జీవించిన మనీషులు. వీరు నిజ జీవితంలోను సాహితీ జీవనంలోను ఎన్నో ఒడిదుడుకులు, కష్టసుఖాలు చవిచూశారు. అయినా ఒక చేత సంఘ సంస్కరణను, మరొక చేత జాతీయ, సాంస్కృతిక, సాహిత్య రంగాలను చేపట్టి ముందుకు నడిచిన స్వాతంత్ర్య సమరయోధులు, సాహితీ మూర్తి శ్రీ సదాశివరావు.

సాహిత్యంలో దేశ భక్తి పరంపర :

చిలకమర్తివారి 'భరతఖండంబు' అన్న పద్యము తెలుగులో భారత జాతీయోద్యమసంబంధ తొలిరచన అని చెప్పవచ్చును. ఈ పద్యంతో జాతీయోద్యమ కవిత్వానికి అంకురార్పణ జరిగినది. 1905 సంవత్సరం నాటికి శైశవ దశలో ఉన్న జాతీయాభిమానము అనంతర కాలంలో ఇంతింతై వటుడింతై.. అన్నచందంగా ఎదిగింది. రాజమండ్రిలో బిపిన్‌చంద్రపాల్ గారి ఉపన్యాసం విన్న చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు...

భరత ఖండంబు చక్కనిపాడియావు / హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు / పితుకుచున్నారు మూతులు బిగియగట్టి

ఈ పద్యం సభలో ఉత్సాహం నింపింది. తెలుగునాట నిత్య పఠనంగా మారింది. సభలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పై పద్యాన్ని తప్పక పాడేవారు. ఆబాలగోపాలం పాడుకున్నారు. దేశభక్తితో ముందుకు నడిచారు. విదేశీ వస్త్రాలను, వస్తువులను బహిష్కరించారు. సంగ్రహాంధ్ర విజ్ఞానకోశంలో దిగవల్లి వేంకటశివరావు వందేమాతరం ఉద్యమ తీవ్రతను గురించి.... "చిన్నపిల్లలు, తుదకు గోరువంకలుగూడ 'వందేమాతరం, మనదేరాజ్యం' అని పలుకుట పరిపాటియైనది..." అని వ్యాసం రాసారు.

1907 మే నెలలో ప్రభుత్వం లాలాలజపతిరాయ్ అరెస్టు చేసింది. అందుకు నిరసనగా ఆంధ్రప్రాంతమంతా సమ్మె చేశారు. వందేమాతరం పతాకాలు చేతపట్టి ఊరేగింపులు సాగించారు. ఈ దారుణ దమనకాండకు చలించిన చిలకమర్తి వారు

చెరసాలల్ పృథు చంద్రశాలలె యగున్, చేదోయి గీలించున / య్యెరదండల్ విరిదండలయ్యెడును..... స్థిరుడై యే నరుడాత్మ దేశమును భక్తింగొల్చు నవ్వానికిన్

చలించని భక్తితో మాతృదేశాన్ని కొలిచే వారికి జైలే ఏసీ గదులు, బేడీలే పూలమాలలు, సహించనిదైన జైలుకూడే పరమాన్నం, మొరటు కంబళ్ళే పట్టు శాలువాలు అంటారు.

మంగిపూడి వెంకటశర్మగారు 'భారతమాత' అను శీర్షికతో భారతదేశ ప్రాచీన వైభవాన్ని గానం చేశారు. జన్మభూమి గొప్పతనాన్ని వెల్లడించారు. 1911 ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో

చెలగినేను విదేశ సీమలయందు / బహుసుందరో ద్యాన వనములయందు / విహరించు చున్నాను, వేవేగమునను /
నా జన్మభూమికి నన్ను గొంపోవ / వాయువునకు నేను స్వాగతం బిడుదు

ఇలా సంప్రదాయ సహజత్వం ఉట్టిపడే విధంగా జాతీయాభిమాన కవితా రేఖలు మంగిపూడి శర్మ రచనలలో కనిపిస్తాయి. భావకవులలో భారతజాతీయతను ప్రబోధించినవారిలో దువ్వూరి, బసవరాజు, రాయప్రోలు తదితరుల ఉన్నారు. వీరి రాకతో దేశభక్తి కవిత్వం వృద్ధి చెందింది. రాయప్రోలు వారు భారత జాతీయతకు సంబంధించి రాసిన శీర్షికలు మకుటాయమానంగా నిలిచాయి. వారి జన్మభూమి గేయం జాతీయ కవిత్వానికి తలమాణికం.

ఏ దేశ మేగినా, ఎందుకాలిడినా / ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీతల్లి భూమి భారతిని / నిలుపరా నీజాతి నిండు గౌరవము...

తెలుగు ప్రజలలో జననీ జన్మభూమి గౌరవాన్ని చాటిచెప్పే చైతన్యాన్ని రగిలించారు. ఇంతకు ముందెవ్వరూ ఇలా గానం చేయలేదు. 'లేదురా యిటువంటి భూదేవి యెందు...' అనుటలో మాతృదేశంపై వారికిగల అభిమానమును, మక్కువను తెలుపుతుంది. భారతదేశ ప్రాచీన వైభవము, ఆధ్యాత్మిక శక్తి, పౌరుషపరాక్రమాలు స్మరించారు. కీర్తిపతాకలు రెపరెపలాడినవి. అవమానమేలరా, అనుమానమేలరా, / భారతీయుడనంచు భక్తితో పాడు... అంటూ స్వాభిమానాన్ని రగుల్కొల్పిన ప్రబోధ గీతం. దేశమంతా వందేమాతరానికి ఎంత ప్రాధాన్యం వచ్చిందో, తెలుగునాట ఈ గీతం అంతే ప్రఖ్యాతి పొందింది. అసంఖ్యాక సభలలో గానం చేశారు. జాతీయ భావ జాగృతి కల్గించడంలో అగ్రస్థానంలో నిలిచింది.

దువ్వూరి రామిరెడ్డి గారు దేశీయాత్మను మేల్కొలిపారు. వీరు జాతీయతకు అస్థిపంజరాలను ఆడించే శక్తి ఉందని గుర్తించారు. స్వాతంత్ర్యభావ రథం వినువీధులలో సాగుతుంది. అధిష్టాన దేవత స్వాతంత్ర్య దేవి ఒక చేత రక్తపు పాత్ర, వేరొకచేత అమృతపాత్ర పూని... కరుణావేశంతో.. పచ్చినెత్తురు నమృతంపు పాత్రబోసి... దివ్యదుగ్ధంబుగా... మార్చినదని అభివర్ణించారు. పచ్చినెత్తురు అమృతం కలసిపోయినట్లుగా పార తంత్ర్యము విరిగి స్వాతంత్ర్యము పొందడం అని అర్థం చేయిస్తాయి 'మాతృమందిరం' లోని పద్యాలు.

వేదుల సత్యనారాయణ శాస్త్రి గారు తమను తాము ఒక పువ్వుగా భావించికొని భారతమాత పాదాలందు వాలిపోవాలనుకున్నారు గౌతమీకోకిల. కానుకగా రాజుల కాళ్ళదగ్గర పడిపోవాలనిలేదు. ఇంటి గుమ్మాలకు తోరణంగా ఉండలేను. దోసిట చేరి తనువు కోల్పోలేను... అంటారు. మరి తనకు ఇష్టమేమై ఉంటుందో కింది పద్యంలో వివరించారు.

నీచపు దాస్యవృత్తి మననేరని శూరత మాతృదేశ సే / వా చరణమ్ముసం దనువులర్పణ జేసినవారి పార్థివ శ్రీ చెలువారుచోట దదసృగ్రుచులన్ వికసించి, వాసనల్ / వీచుచు, రాలి పోవగవలెం దదుదాత్త సమాధి మృత్తికన్

బానిసత్వాన్ని అంగీకరించని వీరులు మాతృదేశ సేవలో తమ ప్రాణాలు అర్పించిన చోట పూసి, సుమధుర వాసనలు వెదజల్లుతూ ఆ సమాధుల మట్టిలో రాలిపోవాలని ఉంది. ఇదొక విలక్షణమైన రీతి. తానొక పూవుగా మారి దేశభక్తుల ఋణం తీర్చుకోవాలనే తపన వారి అకుంఠిత దేశభక్తికి మచ్చుతునక.

గుఱ్ఱం జాషువా తన ఖండకావ్యం మూడవ సంపుటిలో భారతమాతను అమ్మలగన్న అమ్మగా కీర్తించారు. చక్రవర్తులను, కాళిదాసులు మొదలుగాగల సత్కవులను, బుద్ధాదులైన మునులను కన్న తల్లీ. మా భారతమాత పచ్చిబాలింతరాలు అని కీర్తించారు.

సీ॥. సగర మాంధాతాది షట్చక్రవర్తుల, / అంకసీమల నిల్పినట్టి సాధ్వి...
...పచ్చి బాలెంతరాలు మా భరతమాత, / మాతలకు మాత సకల సంపత్సమేత ॥

ఆంగ్లేయుల కళ్ళుగట్టి భారత్‌లో మాయమై కాబూలులో కాలుపెట్టిన అపూర్వ చమత్కారి సుభాష్

చంద్రబోస్ ఆయనకు ఎవరు సాటిలేరంటారు జాషువ... బోసు పేరు వింటేనే బ్రిటీష్‌వారు ఉలిక్కిపడేవారట. అంత సింహస్వప్నమైనాడు.

అదిగో! వచ్చె సుబాసుబోసనెడు భీతాహంబు గర్భంబులో / బదివేల్గాడిద తన్నులై మెలగ సప్తద్వీప సామ్రాజ్య సం
పద సాధించిన రాచవారలకు సింహస్వప్నముల్ సేసె, చా / లది మా జాతి చరిత్రయం దొక సువర్ణాధ్యా యమై నిల్చెడిన్

భావకవులు రచించిన జాతీయగీతములలో గాంధీని కీర్తించిన వారిలో బసవరాజు అప్పారావుగారు ముఖ్యులు. "కొల్లాయి గట్టితేనేమి..." అనే పాట ఆనాడు ఆబాల గోపాలమును, పండిత పామరులను రంజింపజేసిన గుళిక. విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖాదీ, స్వదేశీ ఉద్యమం సందర్భంగా ప్రచారంలో ఉన్న గీతం...

సిగ్గులేదానీకు శెరములేదా, అన్నమైనా లేక బీదలల్లాడుతుంటేను, సీతాకోక చిలుకలాగ సీమగుడ్డ గట్టితిరుగ।
పూటకూడు లేని ప్రజకు రాట్నమొకటే పెన్నిదుండ, మోటంచు పవిత్రమైన రాట్నం ఖద్దరు వెక్కిరింప ॥

అని విదేశీ బట్టలు కట్టువారిని తీవ్రంగా మందలించి ఖద్దరు పవిత్రతను, ప్రాధాన్యాన్ని, ఆవశ్యకమును బోధించారు బసవరాజు అప్పారావు. దువ్వూరివారు "తిప్పవే రాట్నమా దేశచరితంబు, విప్పవే రాట్నమా విజయ కేతనము" అని గానం చేశారు. ప్రచార గీతాలతో ప్రజలలో స్వాతంత్ర్య శంఖారావం చేసిన కవులలో గరిమెళ్ల సత్య ఎనారాయణ అగ్రగణ్యులు. "మాకొద్దీ తెల్లదొరతనమూ..." అనే పాట యువకుల పెదవులపై నాట్యమాడేదట. ఈ విధంగా అనాటి జాతీయోద్యమంలో ప్రతి అంశం కవులను కదిలించింది. ఈ విధంగా పౌరాణికమో, చారిత్రికమో ఏదోక వస్తువును తీసుకొని భారత జాతీయతను ప్రభోదించిన కవులు, రచనలు ఉన్నాయి. "ద్రౌపదీ సందేశం" రూపంలో దువ్వూరి రామిరెడ్డిగారు. "పాంచాలీ సాంత్వనం" అనుశీర్షికతో చామర్తి రాజశేఖర రావు గారు, కరుణశ్రీ గారు "ధనుర్భంగం" అనుశీర్షికన జాతీయతను గుబాళించారు. తుమ్మల సీతా రామ్మూర్తిగారు "ఆదర్శవీరుడు" అను కావ్యంలో సిక్కువీరులను భారతజాతీయ శక్తికి ప్రతినిధులుగా కీర్తించారు.

భారతజాతి గర్వించతగ్గ రెండు కావ్యాల గురించి తప్పకుండా గుర్తుచేసుకోవాలి. మొదటిది "రాణా ప్రతాపసింహ చరిత్ర". ఇందులో భారతీయులు బానిసత్వంలో నలిగిపోరని "స్వాతంత్ర్యం భారతీయుల జన్మహక్కు" అను సత్యం నిరూ పించుటయే ప్రధాన ధ్యేయంగా రాజశేఖరావధాని మలిచారు. "ఈ కావ్యం అస్వతంత్ర జాతికొక స్మృతిగ్రంథం వంటిది" అని విశ్వనాథ సత్యనారాయణ గారన్నారు. రెండవది "శివభారతం". దీనిలో గడియారం వెంకటశేష శాస్త్రిగారు శివాజీని వీరుని గానే గాక ధర్మ తత్పరునిగా తీర్చిదిద్దారు. దాదాజీ, రామదాసుల రాజనీతి బోధనలతో ధర్మసంగ్రహం జరిపి హిందూ పద పాదుషాహిగా పట్టం గట్టుకొన్నాడు. ఈ కావ్యాలు దేశ స్వాతంత్ర్య దీక్షను సడలకుండా చూశాయి. పోరాటయోధులకు దారిచూపాయి.

ఇలా భారత మాతృవైభవాన్ని ఖండకావ్యాలుగా, కావ్యాలుగా రచించిన వారున్నారు. పద్యాలు, గేయాలు, కవితలు, నాటకాలు, దేశభక్తుల జీవిత చరిత్రలను తీర్చిదిద్ది, తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ దారిని నడిచిన వారే శ్రీభండారు సదాశివ రావు. వారి ఖండ కావ్యమే పృథ్వీసూక్తమ్.

పృథ్వీసూక్తమ్ :

కీ.శే. శ్రీ భండారు సదాశివ రావు, స్వాతంత్ర్య సమర యోధులు, న్యాయవాది, వరంగల్ వాస్తవ్యులు. అఖిల భారతీయ సాహిత్య పరిషత్ వ్యవస్థాపక సభ్యులు. అఖిల భారతీయ అధ్యక్షులుగా పనిచేశారు. వారు రాసిన "పృథ్వీసూక్తమ్" ఖండ కావ్యాన్ని పరిశీలిస్తే...

పృథ్వీసూక్తమ్‌లో మొత్తం 19 ఖండికలున్నాయి. ఇదం నమమ, సందేశ ధుని, ఎవనిదా?, పృథ్వీసూక్తమ్, ఆత్మగతం, జీవనశీలము, ఉభయసంధ్యలు, చేదు కోవయ్యా!, కోజాగర్తి, కవి, వైతాళికుడు, అద్వైతం, ఆహ్వానము, ప్రజాకవి, దురహంకారి, సంక్రాంతి, శునిచైవ, అన్నదాత!, అవతారిక.

పృథ్వీసూక్తం పద్య కావ్యం. సదాశివరావు గారి సమర్పణా భావాన్ని ఆవిష్కరించే మొదటి పద్యం "ఇదం నమమ". మాతృ భూమిని ఇలా స్మరించారు...

శా॥ నీ కానంద మొసంగు గాథ మది నన్వేషించగా నెంచ ని / న్నే కావ్యంబుగ పాడ ఊహపాడ గంటిన్ తల్లీ! విశ్వాకృతీ
శ్రీ కైవల్య పద ప్రసూత రస రాశీభూత సారస్వతా! / నీకై వ్రాయుట కర్పురమ్మగ నెదన్ నీరాజనమ్మిచ్చుటే.

తల్లీ విశ్వాకృతీ! మోక్షదాయిని! నవరస సాహితీ రాశీరూపమా! నీకు ఆనందం కలిగించే కథను మనసులో అన్వేషించగా... ఈ కావ్యం పాడాలనే, రాయాలనే ఊహ తట్టినదమ్మా! నీకై రాయటం నా హృదయాన్ని కర్పూర దీపంగా వెలిగించటమే తల్లీ. భారతమాత పట్ల తన సమర్పణా భావాన్ని ఈ పద్యంలో వ్యక్తీకరించారు సదాశివ రావు. రచయితకు భారతమాత, భారత దేశం అంటే ఎనలేని భక్తి ఉందని తెలుస్తుంది. విశ్వాకృతీ అనడంలో ఈ భూమండలం అంతా ఒకే శక్తి స్వరూపం. అమే భూదేవి. ఆది పరాశక్తి. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకు రాలు భారతమాతనే అనే భావాన్ని సదాశివరావు గారు ఆవిష్కరించారు. ఈ అమ్మలగన్న అమ్మను గురించి కావ్యాన్ని రాయాలను కున్నప్పుడు భారతమాత స్వరూపం తన మనసులో మెదిలిందీ అని రచయిత అన్నారు. సదాశివ రావు ఈ భూమిలో దేవీతత్వాన్ని చూశారని తెలుస్తుంది. రచయిత తన హృదయ పరిపక్వతను ఈ విధంగా వివరిస్తారు...

కం॥ ఇది నా ఎద పండిన సం / పద నా బ్రతుకంత దీన పదిలమొనర్తున్
మది పొంగి ఒసంగిన దీ / ని దయామతివై గ్రహింప నిష్కృతి కలుగున్!

అమ్మా! ఇది నా గుండెలోతుల్లో గూడుకట్టుకున్న భావ సంపద. నా బ్రతుకంతా ఈ అనుభూతినే పదిలంగా దాచుకుంటాను. నా మనస్సులో పొంగిన కవిత్వాన్ని నీకు సమర్పిస్తున్నాను. దయతో ఈ కృతిని స్వీకరిస్తే నాకు ప్రాయశ్చిత్తం చేసుకున్న ఫలితం కలుగుతుంది. నిష్కృతి అనే పదానికి ప్రాయశ్చిత్తం అని శబ్దరత్నాకరం వివరిస్తుంది. శాస్త్రోక్తంగా అమ్మవారికి అర్చన చేశాక, పూజా విధి విధానంలో చేయని తప్పుకు అడిగేది ప్రాయశ్చిత్తం. తెలియకుండా ఏదైనా తప్పు జరిగుంటుదేమోనని భావించి, అత్యంత భక్తిపూర్వకంగా, వినయంతో పూజ చివరలో ప్రాయశ్చిత్తం చెప్పుకుంటారు. ఈ భావమే సదాశివరావుగారిలో మనకు కనిపిస్తుంది. వారిలోని హృదయ సంస్కారం అది. అందుకే ఈ ఖండికను "ఇదం నమమ" అన్నారు. సాధారణంగా ఎవరైనా కావ్య రచన గణపతి స్తుతితో మొదలుపెడతారు. సదాశివరావు మాత్రం జగన్మాత అయిన భారతమాతను అధిష్టాన దేవతగా స్తుతించారు. తరువాత ఖండిక "ఎవనిదా...?" ఇందులో ఈ భూమికి వారసులెవరో వివరించారు...

ఈ భూమికి వారసులెవరు ?

ఆంగ్లేయుల డివైడ్ & రూల్ పాలసీలో భాగంగా ఈ దేశం ఒకటి కాదు. ఈ దేశం ఎవరిదీ కాదు. ఇక్కడ భిన్న జాతుల సమూహం ఉంది. ఆర్యులు, ద్రావిడులు బయటి నుండి వచ్చిన వారే అనే భ్రమను నిర్మాణం చేశారు. ఇదే ఆర్యాద్రవిడ సిద్ధాంతం. ముస్లింలు, చివరికి ఆంగ్లేయులమైన తాము... ఇలా అందరు బయటినుండి వచ్చినవరే అని నమ్మించారు. భారతీయుల మనస్తత్వాన్ని మార్చేశారు. దీనికి ఇంగ్లీష్‌ను చదివిన భారతీయ మేధావులు తలలూపి, బ్రిటీష్ విదేశీ చరిత్రకారులు చెప్పిందే నిజమని నమ్మారు. ఈ థియరీనే నిరూపించే

ప్రయత్నం చేస్తూ... ఉన్నారు. దీనిపై అనేక పరిశోధనలు జరుగుతూ... ఉన్నాయి.

గమ్మత్తేమిటంటే ఈ ఆర్యద్రవిడ సిద్ధాంతం ఇప్పటికి "వచ్చి ఉండవచ్చు, - వచ్చారట..." అనే ఊహలతోనే సాగుతున్నది. "అంతటి తెల్లవాళ్ళు చెప్పగా వాళ్ళ భాష, చదువూ నేర్చి గొప్పవాళ్ళమైన మనం వారి వాదనను కాదనడం బాగుంటుందా!" అనే సూత్రమే మన చరిత్ర రచనకు, రాజకీయ సిద్ధాంతాలకు ఆధారమైంది. హిందూకుష్ పర్వతాగ్రాల మీద కూర్చుని దూరదర్శినితో ఆర్యులనబడే పసులకాపరుల తండాలు అలా వస్తూం డగా సాక్షత్తూ చూచినట్టే చరిత్ర వ్రాయ బడుతున్నది."

భారతీయులు ఎక్కడి నుండీ రాలేదు. వాళ్ళు ఈ దేశంలోని వాళ్ళే అని ప్రామాణికంగా పలికిన చరిత్ర కారులున్నారు. కాని మన పూర్వప్రభువులు, వారి సిద్ధాంతానుచరులైన నేటి మేధావులు ఆ ప్రత్యామ్నాయ వాదాన్ని త్రొక్కిపడుతున్నారు. ''ఆర్య ద్రావిడ వాదం"సామ్రాజ్యవాదుల కుట్ర అని చెప్పలేక పోతున్నరు. అని సదాశివరావు తన ''నాల్గు మాటలు'' పేరుతో ముందు మాటలో రాశారు. ఇదే విషయాన్ని "ఎవనిదా?" అనే ఖండికలో ఈ భూమికి వారసులెవరో వివరించారు ఇలా...

సీ॥. ఈ కాశ్యపీ ఖండ మెవనిదా? ఎవడు స్వత్వ స్థైర్య ఖనియెు అవ్వాని దవుట
దేవ దుర్లభమైన ఈ వసుధ ఎవనిదా? మగటిమిగల స్వామి దవుట
ఈ రత్నగర్భకు ఎవడు ప్రభుండనియ? ఎవడు దక్షుడో ఆతడె యగుట
ఈనేల ఏలగ నెంచ అర్హత ఎవనిద? వీర సంపద అదియునగుట

తే.గీ. కాల సాక్షి ఎరుంగు అఖండ శస్త్ర । కౌశలశ్రీ గలట్టి విక్రమమెరుంగు,
ఎరుగు రాఘవు కోదండ, మెరుగు సవ్యసాచి గాండీవ నారీ ప్రసార రవము

ఈ కాశ్యపీ ఖండం ఎవరిది? ఎవడు సత్వము, ధైర్యము గలవాడో వానిదే అవుతుంది. దేవతలకు లభించని ఈ భూమి ఎవరిది? పౌరుషంగల స్వామిది అవుతుంది. రత్నాలను తనలో దాచుకున్న ఈ వసుధకు ఎవడు రాజు? ఎవడికి సామర్థ్యంగలదో వాడే రాజు అవుతాడు. ఈ నేలను పాలించాలంటే అర్హత ఎవరి కున్నది? ఇది వీరుల సంపదే అతుంది. కాలమే దీనికి సాక్షమని తెలుసుకోవాలి. నశించని ఆయుధ శక్తి, విజయాన్ని సాధించే బుద్ధికుశలత, పరాక్రమము గురించి తెలుసుకోవాలి. రఘురాముని కోదండం గురించి తెలుసు కోవాలి. అర్జునుని గాండీవ ధ్వనిని గురించి తెలుసుకోవాలి.

అందరు బయటినుండి వచ్చారు. ఈ నేల ఒక బంజరు భూమి. ఒక ధర్మ సత్రం. ఎవడు బలవంతుడో వాడిదీ భూమి. మీరు వచ్చిన వారే, తాము వచ్చిన వారమే అనే ఇంగ్లీషు వారి వాదనకు సమాధానం ఈ విధంగా చెప్పారు సదాశివరావుగారు. అదే సమయంలో ఇక్కడి ప్రజలకు రాముడు, అర్జునుడు... వీరు మన పూర్వీకులు అని గుర్తుచేశారు. బుద్ధికుశలతకు, పరాక్రమానికి పుట్టినిల్లు ఈ దేశం అని జ్ఞాపకం చేశారు అనిపిస్తుంది. భారత దేశానికి ప్రాచీన కాలం నాటి పేరు ''కాశ్యపీ ఖండం''. అందుకే ఈ విశేషణాన్ని రచయిత వాడారనిపిస్తుంది. ఇవే కాకుండా అజనాభము, జంబూద్వీపం, భరతవర్షం, భరతఖండం, భారతదేశం, నేటి ఇండియా (ఆంగ్లేయులు పెట్టిన పేరు) ఇలా అనేక పేర్లున్నాయి. భారత దేశ ప్రాచీన వైభవాన్ని గుర్తుచేసి "ఆర్యద్రావిడ వాదం" ఒక చెల్లని సిద్ధాంతం అన్నారు. ఈ దేశానికి నిజమైన వారసులు ఇక్కడి వారే. ఇక్కడ పుట్టిన వారే. ఎవరు బయటి నుండి రాలేదని తెల్చేశారు. దేశం స్వాతంత్ర్యం పొందడానికి ఒకడి ఆమోదం అవసరం లేదంటారు. గుండెల నిండా దేశభక్తిగల సదాశివరావుగారు ఇలా...

మ॥. ఒకడామోదము చూపగా దొరకుచో ఊహించ స్వాతంత్ర్యమౌ /
నొకొ, ఎవ్వాని ఎడంద లోతుల మహోద్యోగమ్ము మేల్కాంచి, వె

ల్గు, కవాటమ్ములు భళ్ళు మంచు తెరిపిళ్ళున్ పొందు ఆ గుడెమం /
టకు, పైకెత్తిన బావుటా వలె ధరన్ స్వాతంత్ర్య మొప్పారెడున్

ఒకడు ఆమోదం చూపిస్తే దొరికిన స్వాతంత్ర్యము ఊహించవచ్చునా...! ఎవని గుండెలోతుల నుండి మహా ఉద్యమం మేలుకొని, వెలుగులు విరజిమ్ముతుందో అప్పుడే సంకెళ్ళ భళ్ళుమని తొలగిపోతాయి. ఆ గుండె మంట పైకి ఎత్తిన స్వాతంత్ర్య పతాకం వలె ఈ భూమిపై రెపరెపలాడుతుంది. దేశ ప్రజను నిద్రలేపినట్టుందీ పద్యం. ఉద్యమం చేయడానికి ఉసిగొల్పుతుంది. ఈ భూమి వీరులది. పోరాడి సాధించుకోవాలి గాని ఒకరి దయా దాక్షిణ్యాలపై ఆధారపడకూడదు అనే స్వాభిమానాన్ని సదాశివరావు వెల్లడించారు. కేవలం ఇది నా దేశం అంటే చాలదట...

శా॥. నాదీ మేదిని యంచు చాటుకొని నంతన్ చాలదీసృష్టిలో / నాదివ్యావని సీమమీరి ఎవడైనన్ ముందుకాల్వెట్టెనా
ఆ దుర్మార్గము సంహరించగల బాహాశక్తి, చైత్యమ్ము లీ / నాదేశాన సమీకరించుకొని చిన్నాదమ్ము విన్పించెదన్

ఇది నా దేశం అని చెప్పుకున్నంత మాత్రాన సరిపోదు. ఈ సృష్టిలో నా పుణ్యభూమి సరిహద్దు దాటి ఎవడైనా ముందుకు కాలు పెట్టాడా... ఆ దుర్మార్గుని సంహరించే భుజబలాన్ని, చైతన్యాన్ని నా దేశంలో కూడగట్టుకొని సింహనాదం వినిపిస్తాను. ఎంత ధైర్యమో, అంతే తెగింపు రచనలో కనిపిస్తుంది. అది కలమా, ఖడ్గమా అనిపించక మానదు. భారతమాత ఉపాసకులు, శక్తి ఆరాధకులు సదాశివ రావు గారు. శక్తి ఎందుకు అవసరమో ఈ పద్యం చదవండీ...

తే॥. శక్తి గాదన్న ఏతర్క యుక్తి నేని / పరిగణించదు లోకమ్ము పథ్యమిదియ
శక్తిగల వాడహింసాప్రశంస సేయ / పొగడు వాడర్భకుండాడ తెగడుచుండ్రు.

శక్తిలేని ఏతర్కాన్ని యుక్తి(ఉపాయం) అని ఈ లోకం గుర్తించదు. ఇది నిషేధము. శక్తిగలవాడు అహింసను గురించి మాట్లాడితే అందరు మెచ్చుకుంటారు. అంతే కాని అమాయకుడు, బలహీనుడు అహింసను గురించి చెపితే అందరు వెక్కిరిస్తారు. సదాశివ రావు దేశ ప్రజలకు శక్తి సాధించవలసిన ఆవశ్యకతను గుర్తుచేశారు. బలమున్న వాని మాటనే ప్రపంచం నమ్ముతుంది. బలహీనుని శాంతి వచనాలను ఎవరు పట్టించుకోరు. అందువలన శక్తి ఉంటేనే శివం, లేనిచే అది శవం అని ధ్వనిస్తోంది. ఈ ప్రపంచం ఒంచగలవానికే వంగుతుంది అంటారు రచయిత. ఈ దేశాన్ని ముందుకు నడిపించగలది ఏమిటో చెపుతున్నారు...

తే॥. ముందు తత్వ రథమ్ము విల్లంది నడచు / వీర యోధుడు వెనుక కన్పించు నపుడె
శస్త్రమైనను, శాస్త్ర ప్రశస్తియైన / పుడమి తలదించు, కీర్తించి పులకరించు.

ఈ దేశంలో తత్వ జ్ఞాన రథం ముందు నడుస్తుంది. జ్ఞానాన్ని రక్షించడం కోసం శక్తివంతులైన యోధులు వెనకాల నడుస్తారు. జ్ఞానానికి లోకం తలదించుతుంది. కీర్తితో పరవసిస్తుంది.

ఈ దేశం ధర్మం ఆధారంగా నడుస్తుంది. అదే భారతీయ తత్వం (ఫిలాసఫీ). దీనినే శాస్త్రం అని ఆధునిక కాలంలో సైన్స్ అంటున్నారు. ప్రపంచ శాంతిని కోరే ఆచారాల్ని రక్షించడానికే శక్తి అవసరం. భారతదేశంలో అనాదిగా ఇదే ప్రయత్నం జరుగుతూ వస్తుంది. దీనిని కొనసాగించాలని దేశ ప్రజలకు రచయిత సూచిస్తున్నారు. ఈ నేల తత్వం ఏమిటి? అనే అంశాలను ''పృథ్వీ సూక్తమ్''లో స్పష్టం చేశారు.

సీ॥. ధర్మమే బ్రతుకుగా, తపమునే క్రతువుగా, / జీవింప నేర్పిన సిద్ధవేది

ఇహపరంబుల మేళవించిన శ్వాసయే, /
ప్రాణమై వరలిన భవ్యమూర్తి
.....

తే॥ భరత భూమి యనంగ నీ భావమేమి /
కల్పపాదప శాఖ నీ కరముపట్ట
గంటముగ లభించె దిశల కాగితము / వ్రాయు
మిక మానవామృత రాగచరిత

ఇక్కడి ప్రజలు ధర్మాన్నే ఆధారం చేసుకొని బతికారు. వారు చేసిన యజ్ఞయాగాలే తపస్సుగా అనుకొని జీవింప నేర్పిన సిద్ధవేది ఈ భారత భూమి. మానవలోకము, స్వర్గము రెండు సమన్వయం చేసుకోవడమే శ్వాసగా, ప్రాణంగా కీర్తించబడిన భవ్యమూర్తి. అన్ని జీవులలో సమన్వయాన్ని సాధించి పరమేశ్వరుని చూసే పరమ ధన్య భారతదేశం. చీమలో, పాములో, సింహములో, ఏనుగులో దేవుడిని దర్శించే పవిత్ర చరిత్రగల పావన భూమి. భారతదేశం అనగానే యుగయుగాలుగా ఈ భావమే మనసులో మెదలుతుంది. చెట్టు కొమ్మలనే కలముగా పట్టుకొని దిశలనే కాగితమ్ముపై మానవ అమృత జీవన చరిత్రను రాయండి అంటారు.

ఈ పద్యంలో భారతీయుల జీవన తత్వ దర్శనాన్ని ఆవిష్కరించారు సదాశివరావుగారు. భూమండలం అంతా ఒకటే "వసుధైవ కుటుంబకమ్" అనే భావాన్ని అనుభూతి చెందారనిపిస్తుంది. తాత్కాలిక అంశాలతో కవిత్వం రాయకూడదు. శాశ్వతమైన మానవ జీవన అమృత చరిత్ర రాయమనడం "విశ్వశ్రేయః కావ్యం-విశ్వానికి మేలుచేసేదే కావ్యం" అనే కావ్య లక్షణానికి బలం చేకూర్చారని చెప్పవచ్చు.

వేదాలు భగవంతుని ముఖంనుండి వెలువడ్డాయి. శ్రీరాముడు కోదండంతో ఈ భూమి రక్షించాడు. ఇది ఈ నేల పొందిన గౌరవమ్ము. అందుకే ఇది వేదభూమిగా, శ్రీరామ జన్మభూమిగా పిలువబడుతుంది. శుక మహర్షి ముఖం నుండి వెలువడిన భాగవతంతో పుకరించిన పుడమి ఇది. చాణుక్యుని నీతి సూత్రాలతో వైభవ సామ్రాజ్యంగా పేరుగాంచిన భూమి. ధర్మము, సంస్కృతి మేళమించిన కర్మభూమి. దుర్మార్గులకు శిక్ష విధించినప్పుడే ప్రపంచ శాంతి అనే అభిప్రాయంతో ప్రకాశించిన దేశం.

"తల ఎత్తి హిమగిరి దైవసీమల గెల్చి.../ పరమ కల్యాణ గుణఖని భరత జనని.తల ఎత్తిన హిమాలయాలు దేవలోకాన్ని గెలిచి అమృతము వంటి గంగా జలాన్ని భూమిపైకి తెచ్చాయి. మూడువైపుల సముద్రం మహా రక్షణవలయంగా ఏర్పడి శత్రువులకు అడుగు పెట్టడానికి కూడా వీలులేకుండా ఉంది. గుండెల నిండా మంచి నీటిని నింపుకొని భూమిని సస్యశామలము చేస్తుంది. వింధ్యా పర్వత శ్రేణిని నడుముకు బంగారు ఆభరణంగా ధరించి గొప్ప తేజస్సుతో వెలుగొందుతోంది. రెండువైపులా పర్వతాలు అభయ హస్తాలుగా, పొడవైన ఖడ్గరీతిలో ఉన్నాయి. సృష్టి మొదలుకు ఆధారమైన పరమ శుభ గుణాలు కలిగినది ఈ భారత భూమి.

"శ్రుతి కల్పవల్లి కరుణ ప్రసవించిన... / పరమ కళ్యాణ గుణఖని భరతజనని" వేదాలకు నిలయం. మహాత్ములైన ఋషులకు జన్మనిచ్చిన ప్రాంతం. కామధేనువువలె అమృత జలాలను ఇచ్చే గోశాల. ఇతిహాసాల అలలు పొంగిపొరలి ప్రజలకు ప్రేరణను, ఆనందాన్ని కలిగించెడి సాధు భూమి. పురాణ పారిజాత సువాసనలు వెదజల్లిన దేవ భూమి. సంస్కృతి, గుణసంపదలతో ప్రాణి పుట్టుకకు తొలిదైవంగా నిలిచిన కర్మభూమి. పరమ శుభాలు కలిగించునది ఈ భారత భూమి.

"భవ్యగుణవల్లి, శివముల పాలవెల్లి / భారతావని పున్నెంపు పసిడి మూట" గొప్ప సుగుణాల తల్లీ. శుభాలనిచ్చే కల్పవల్లీ. అమృతాన్ని తన గర్భంలో దాచుకున్న దయాంతరంగ. భూలోకానికి, స్వర్గానికి వారధి. పుణ్యపు రాశి. బంగారు మూట ఈ భారత దేశం అని వర్ణించారు కవి.

ఈ పావన భూమి భగవంతుని ఇష్టమైనది. పరమాత్మ

అవతారాలకు వేదిక అయ్యింది. అనేక మంది ధర్మాత్ములకు జన్మస్థానం ఈ భారత దేశం. సదాశివరావుకు ఈ భూమిపైన భక్తి ఉన్నది. ఆరాధనా భావమున్నది. ఈ దేశాన్ని జగజ్జననిగా భావించారు. అందుకే ఈ భూమితో ఇక్కడి ప్రజలతో విడదీయరాని బంధాన్ని చెప్పుకున్నారు. ''ఇది నా దేశం వీరు నా యనుజులు...''అని అన్నారు. సత్యాన్ని, ధర్మాన్ని పట్టుకొని జీవించండి. అంతిమ విజయం ధర్మానిదే. ఇది సృష్టి నిలబడే మార్గం. ఇది నియమము. వేరే దారే లేదంటారు ఈ పద్యంలో...

తే॥ ఇది జగన్నియమము సత్యమిది ఋతమ్ము /
సృష్టి నిలబడు మార్గమ్ము శీలమిదియ
లోకమందున పరమ స్వత్వాకరుండు / బ్రతుక
గల్గును, వెరొక్కబాట లేదు.

శ్రీ భండారు సదాశివ రావు ప్రజలందరు దేశభక్తితో జీవించాలి. శక్తిసంపన్నులు, గుణ సంపన్నులు కావాలని కోరుకున్నారు. తన కలంతో వాడి, వేడి పుట్టించే కవిత్వాన్ని అందించారు. ప్రజలను ఈ ''పృథ్వీసూక్తమ్'' తట్టి లేపుతుంది. దేశసేవ చేయడానికి, స్వాభిమానంతో బతకడానికి బాట చూపుతుంది. ఇవన్నీ నేటి తరానికి అత్యవసరం. చివరగా ఒక్క వాక్యంలో చెప్పాలంటే దేశ భక్తిని ప్రబోధించే ఖండ కావ్యం - పృథ్వీ సూక్తం అనడం అతిశయోక్తి ఎంత మాత్రం కాదు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ దళిత కథ – విమర్శ, ప్రతి విమర్శ

– భీకురెం దిలీప్‌చంద్రు, పరిశోధక విద్యార్థి

కాలం పరిణామవంతం అవుతున్న నేపథ్యంలో అస్పృశ్యత దళితుని మొదటి సమస్య. తరాలుగా మర్యాదకూ. మన్ననకూ దూరమై సంపదకూ సమానత్వానికి కడుదూరమై, గ్రామం వెలుపలికి నెట్టబడిన వారే దళితులు. వీరు గ్రామం వెలుపల వాడల్లో నివసిస్తున్న వారు. మ్లేచ్ఛులు, చండాలురు, అస్పృశ్యులు, పంచములు, అంటరానివారు, హరిజనులు, ఈ పేర్లు అనంతర కాలంలో 'దళితులు'గా రూపాంతరం చెందాయి. రేపు మరో పేరు కూడా రావచ్చు.

"కథకులు కథల గురించి ఆలోచిస్తే. దళితేతర కథకులు ఎక్కువ దళిత కథకులు చాలా తక్కువ శ్రీపాదచలం, కరుణ కుమార కా.రా లాంటివారు తమ శక్తిమేర దళిత జీవితాన్ని తమ కథానికల్లో చిత్రించారు. బి.యస్.రాములు పులికంటి కృష్ణారెడ్డి కాలువ మల్లయ్య, స్వామి, చిలుకూరి దేవపుత్రలు దళిత సమస్యలను కథలుగా రాశారు. రాస్తున్నారు. దళిత కథకులు గురించి ఆలోచిస్తే 1972 అనంతరం కొలకలూరి ఇనాక్ ఊరబావి లాంటి దళిత కథానికలు రాయలేకపోయారు. బోయ జంగయ్య గ్రామీణ దళిత జీవితాన్ని శక్తివంచన లేకుండా కథలుగా రాస్తూనే వున్నారు. పైడి తెరేస్ బాబు నగర దళితుల జీవన చిత్రణకే పరిమితయ్యారు. నాగప్పగారి సుందరరాజు కథలు తెలంగాణాలోగానీ, ఉత్తరాంధ్రలో గానీ సామాన్య పాఠకుడు చదివి అర్థం చేసుకోవాల్సి ఉంది. సదలపల్లి స్వరూపారాణి సీరియస్‌గా ఎదగాల్సి ఉంది. గ్రామీణ దళిత జీవితం నుండి కథానికలు రావాల్సి ఉంది. దళిత సాహిత్యం స్తబ్ధతకు లోనయ్యింది దళిత సాహితీవేత్తలు మౌనం వహించారు. వీరు దళిత సమస్య గురించి కొత్త ఆలోచనకోసం ఒక కొత్త అనుభూతి కోసం ఒక కొత్త అభివ్యక్తి కోసం ఆలోచిస్తున్నారు.

కులవ్యవస్థ కారణంగా ఎవరైనా ప్రజలు అణచి వేయబడుతుంటే వారిని దళితులుగా, వారి సాహిత్యాన్ని దళిత సాహిత్యంగా అంగీకరించవచ్చు. దళిత ఉద్యమ నాయకుడు అంబేద్కర్ అంటరాని కులాలకు చెందిన ప్రజలనే దళితులుగా భావించాడు. తన రచనల్లో Touchables/Untouchables అనీ, Castes /Out castes అనీ స్పష్టంగా రాయడంలో ఉద్దేశం ఇదే. అంటరాని ప్రజల స్థితి బానిసలకంటె, నల్లజాతి ప్రజలకంటె ఏవిధంగా దారుణంగా వుందో అంబేద్కర్ తన రచనల్లో వివరించడానికి కారణము, అంటరానితనం ఒక ప్రధాన మయిన అణచివేత రూపంగా భావించడం వల్లే. ఇవాళ దళిత ఉద్యమం, దళితకవిత్వం నిర్ద్వంద్వంగా నిస్సందేహంగా పురోగామి శక్తులు. అవి బలపడినపుడు మాత్రమే, ఆ దళిత శక్తులు సంపూర్ణ వికాసం చెందినపుడు మాత్రమే మనకు భవిష్యత్తు వుంటుంది. అణచివేతకు గురైన వర్గాలన్నీ యివాళ దళిత, స్త్రీవాదాలవైపు చూస్తున్నాయి. ఏ కొత్త ప్రశ్నలకు ఏ కొత్త సమాధానాలు వెదుకుతున్నారా అని. ఎంతో నమ్మకం ఉంచుతున్నారు మనమీద. అందువల్ల దళిత స్త్రీవాదుల బాధ్యత ఎంతో పెరిగింది. మనం చేసే చర్చల్లో ఈ బాధ్యత కన్పించాలి. బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలందరూ దళితులనే వాదం ఒకటి బలంగా వచ్చింది. దాన్ని వ్యతిరేకిస్తూ కూడా నాదాలు వచ్చాయి. బీసీలు దళితులు కారనీ, వాళ్ళూ ఊరి దళితులనీ అంటున్నారు. ఇందులో నిజం లేకపోలేదు.

బి.దామోదరరావు రచించిన "ఊరిబాయి" కథలో అగ్రవర్ణాల వాళ్ళు దళితుల్ని నీళ్ళు చేదుకోనివ్వకపోతే పోచవ్వ తల్లి ఆబావిలో దూకి వాళ్ళకు బుద్ధి చెబుతుంది. మనుషులందరికీ జీవనాధార మైన నీటి విషయంలో అస్పృశ్యత అనే దురాచారం సృష్టించిన సామాజిక

సంఘర్షణను, దళితులు తమ సమస్యల్ని ఎట్ల కాలాను గుణంగా చైతన్యానుగుణంగా తమదైన పద్ధతిలో నిరసనను తెలపడం ప్రతిఘటించడం ఈ కథలు ప్రదర్శిస్తున్నాయి.

మాదిగ దానికి ఏం వైభోగం పట్టిందిరా'' ''దీన్ని ఉంచుకోరా.... నీ కూపడ్తుంది. వైభోగం'' ఉప్పునీళ్ళు (సదానంద శారద) వంటి సంభాషణలు సంస్కారం కోల్పోయిన జాతి జీవితానికి దర్పణాలు. తెలంగాణాలో ప్రజలు సాయుధ పోరాటం ముగిసిపోయి, పోరాటం విరమింపబడి, తెలంగాణా భారత యూనియన్లో విలీనమైపోయి పంచవర్ష ప్రణాళికలు అమల్లోకి వచ్చినా అక్కడి దళితుల పరిస్థితులో రావలసినంత మార్పు రాలేదని దాశరధి రంగాచార్య కథ 'చదువు' (1956) స్పష్టం చేస్తున్నది.

''అవ్వదొర కొడుకు చదువుకుంటాందే. నాకు సదవాలని ఉన్నది'' అన్నఎంకటితో ''కొడకా! దొర లెక్కడ? మనమెక్కడ ? దొరలు దొరలే - బాంచలు బాంచలే'' అని తల్లి అంటుంది. బి.ఎస్.రాములు కథ ''సదువు'' చదువుకి కొత్త అర్థం చెబుతుంది. దళితకులాల అంతర్గత వైరుధ్యాలకు ప్రతిబింబాల కాలువ మల్లయ్య ''వైరుధ్యాలు'' ఈ వైరుధ్యాన్ని మరింతగా చర్చకు పెట్టింది. ''బ్రాహ్మణులతో పోటీపడి పైకెదిగి ఎదిగి సివరకు ఆళ్ళలో కూరుకుపోయాడు. ఇప్పుడాడు హరిజనుడుకాడు. హరిజన బ్రాహ్మడు.'' అన్న ముసలివాని వ్యాఖ్య అభివృద్ధి చెందినదళితులు ఆలోచించవలసినది. అల్లం రాజయ్య ''మధ్యవర్తులు'' కథ ఈ సత్యాన్నే మరింత శాస్త్రీయంగా నిరూపించింది. ఇలా పరిశీలించుకుంటూ పోతే ఈ కథానికలు భారతీయ సమాజాన్ని ప్రపంచ వేదికమీద తలవంచుకొనేట్లు చేస్తున్న అమానవీయాంశ విరాట్ స్వరూపం మనల్ని తీవ్రంగా హెచ్చరిస్తుంది. ఒక అనాగరిక చారిత్రక తప్పిదం భారతీయ సమాజ జీవితంలో లేసిన సుడిగుండాలు కనిపిస్తాయి. పీడితుల మనోవేదనలు వినిపిస్తాయి.

సమాజం ఎలా ఉండకూడదో ఎలా ఉండాలో సూచిస్తాయి. భారతీయ సమాజంలో రావలసిన తీవ్రమైన మార్పుల గురించి ఆలోచించమని మేధావుల్ని నిద్రలేపుతాయి ఈ కథలు. కుల దురహంకారుల హీన సంస్కారాన్ని ఎండగడతాయి. ఉత్తమ సంస్కారాన్ని నేర్పుతాయి.

నిజానికి ఈ కథానికల్ని అగ్రవర్ణాల వాళ్ళు ఎక్కువగా చదవాలి. మారవలసింది అగ్రవర్ణాల వాళ్ళు. మానవత్వం కావలసింది అగ్రవర్ణాలవాళ్ళకు. సాహిత్యంలోని హితాన్ని ఈ కథానికలు చదివి తెలుసుకోవచ్చు. కులోన్మాద విష సర్ప పరిష్వంగంలో చిక్కుకున్న భారతీయ సమాజాన్ని విముక్తం చెయ్యడానికి ఈ కథానికలు అనేక మార్గాలను పరిష్కారాలను మనముందుంచు తున్నాయి. తెలుగు కథానికారచయితలు నిర్వహించిన మహత్తర సామాజిక బాధ్యతకు నిదర్శనాలు ఈ కథానికలు.

ఈ కథానికా రచయితల్లో దళితులున్నారు. దళితేతరులున్నారు. వీళ్ళు విభిన్న కాలాలకు విభిన్న భావజాలాలకు విభిన్న నేపథ్యాలకు విభిన్న చైతన్యాలకు చెందినవారు ఆయా భేదాలు, పరిమితులు వాళ్ళ కథానికల్లో కని పిస్తాయి. అయ్యో పాపం అన్న వాళ్ళున్నారు, చీ కొట్టిన వాళ్ళున్నారు, బుద్ధి చెప్పినవాళ్ళున్నారు, మొట్టికాయలు వేసిన వాళ్లున్నారు, పళ్ళు కొరికినవాళ్ళు, పిడికిళ్లు బిగించినవాళ్ళు ఉన్నారు. ప్రతీకారం తీర్చుకున్నవాళ్లున్నారు. మనం ఒకటి గమనించాలి. ఏ సమాజానికైనా ఒక చరిత్ర ఉంటుంది. దానికొక గతి ఆగతికోకరీతి అందుకను గుణంగా ఉంటుంది. ఈ చలన సూత్రాన్ని మనం మరచిపోకూడదు. ఈ కథల్లో తొలి రోజుల్లో అయ్యోపాపం కథలే వచ్చాయి. క్రమ క్రమంగా సామాజిక పరిణామ క్రమానికి అనుగుణంగా పిడికిళ్ళు బిగించే కథానికలు వచ్చాయి. అసలు ఏ సమస్యకైనా 'అయ్యోపాపం' నుంచే పరిష్కారం మొదలౌతుంది. ఈ పరిణామ దృష్టితో ఈ కథానికల్ని చదువుకోవాలి.

ఈ సంకలనాల్లోని కథానికలు సభ్యసమాజం ముందు ఈ వేదభూమిముందు ఈ పవిత్ర భూమిముందు వెదజలుతున్న ఆవేదనలు ఆక్రోశాలు ప్రశ్నలు సందేహాలు విమర్శలు వినండి. తిట్లు శాపనార్థాలు ఆలకించండి. ఎరుపెక్కుతున్న కంటి జీరల్ని గమనించండి. కులాల మధ్య సమన్వయం సాధించాలంటే కనీసం నాలాంటి ప్రేమ పెళ్ళిళ్ళయినా తల్లిదండ్రుల చేతుల మీదుగా జరగాలిగదా'' (బి.ఎస్.రాములు: బందీ)

రాయలసీమ వంటి ఫాక్షనిస్టు రాజకీయాలున్న ప్రదేశం సంగతెలా వున్నా సముద్ర కెరటాల్లా ఉద్యమాలు ఉవ్వెత్తున లేచిన తెలంగాణా గ్రామాల్లోనూ ఇంకా అస్పృశ్యత లాంటి దున్నదన్న విజం మధుసూదనకు మింగుడు పడడంలేదు''. (కాలువ మల్లయ్య:వైరుధ్యాలు)

సార్ ! దయచేసి కులాల మాటెత్తుకండ్రి. నేనీ కులంలో పుట్టినందుకేం చిన్నబుచ్చికుంట లేను. పైగా గర్వపడుతున్న. మారెక్కల కష్టంతోని మేంబతుకుతం. అన్ని పనులు చేస్తం. అన్ని పంటలకు సృష్టి కర్తలం మేం. అయినా ఏకులం గొప్పెనా ఏందిసార్...? ఎవ్వల కులం వాళ్ళకే గొప్ప'' (కాలువ మల్లయ్య - నా తెలంగాణా). యేమి ! బేపనోన్ని గోస్తే పాలు, మాదిగోన్ని గోస్తే నీల్లు వస్తయ్యా ! జాతి జాతి అంటుడదే నా ముంగలజాతి యాడుండది ?'' (ఎండ్లూరి సుధాకర్: జాతంటే యాంది)

పేదరికం అన్నింటికీ ఆటంకమే. టాగోరు గానీ, జిడ్డు కృష్ణమూర్తి గానీ, బుద్దుడు గానీ పేదరికం లేకుండా పెరిగారు గనక స్వేచ్ఛ విలువలను చెప్పగలిగే స్థాయికి, ఇతరులను అందుకు ఒప్పించగలిగే స్థాయికి ఎదిగారు. గంగధరి పుట్టిన కులం వల్ల పేదరికం వల్ల అతనికా అవకాశం లేదేమో'' (బి.ఎస్. రాములు:సదువు)

సద్వులు సద్విరాజ్యాలేలే రాతలు మనకేడివి బిడ్డా ! కూటికి లేనోల్లం''. (దేవరాజు మహారాజు- పాడవని పాద్దు) 1996లో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ద్వారా మొదటి సంకలనం వచ్చినప్పటికి, భార్గవీరావుగారి ''ఇంకానా ఇకపై చెల్లదు'' అనే పది కథల సంకలనం వచ్చింది. ఈ సంకలనాలన్నీ పూర్తయ్యే లోపల నాగప్పగారి సుందరరాజు గారి మాదిగోడు, మావూరి మైసమ్మ వచ్చాయి. ఎండ్లూరి సుధాకర్ అంటరానోళ్ళ ఆత్మకథలు రాశారు. పి.కనకయ్య గారు ఎదురు చూపులు మరో దళిత కథా సంకలనం తెస్తున్నారు. ఈ నేపధ్యంలో ఈ ఎనిమిది దళిత కథా సంకలనాలు పాఠకుల ముందు కొచ్చాయి. ఈ కృషిలో ప్రధాన భూమిక వహించిన శ్రామికుడు డా.లక్ష్మీ నారాయణకు అభినందనలు. ఆధునిక సాహిత్యంలో బోయజంగయ్య కథకుడుగా ప్రసిద్ధులు. బోయ జంగయ్య కథకుడుగా ప్రసిద్ధులు. బోయజంగయ్య కథలు బోజకథలుగా ప్రసిద్ధి.

తెలంగాణలో ఒక ప్రదేశాన్ని చదునుచేసి నాగళ్ళ ఇరువాలు బాగా దున్ని విత్తనాలు నాటడానికి వేసే సాళ్ళని బోజ అంటారు. ఈ బోజ వేసి కాలువలు, పీజలు చేసి, జంగ, జంగకు ఒక విత్తనం నాటి, వాటికి లవణం కల్గిన ఉప్పు నీరు పోసాడు జంగయ్య. అందుకే ఆ విత్తనాలు మొక్కలై. వృక్షాలై ఇప్పపూలు, అడవిపూలు పూసాయి. అందుకే అవి బోజకథలైనాయి.

బోజకథలు, ఉప్పునీరు కథలు, ఇప్పపూలు కథలు, అడవిపూలు కథలు. మొదలగు కథా సంపుటలు వెలువరించారు. జంగయ్య రచనల్లో సామూహిక నిబద్ధత అంతసూత్రంగా కనబడుతుంది. అందులోను తను పుట్టి పెరిగిన కులం కుదురుచుట్టూ జరిగిన రాజకీయ కుట్రను పసిగట్టాడు. లోకంలో ఉన్న అన్యాయాన్ని, అసమానతను, ఆకలినీ, అంటరానితనాన్ని, మూఢ నమ్మకాలని సూటిగా సహజసారళ్యంతో కథల్లో వ్యక్తీకరించాడు. జంగయ్య కథల్లో 'గొర్రెలు' 'దున్న' కథలు రాష్ట్రం లోని రెండు విశ్వవిద్యాలయాలలో, ఎం.ఏ. తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఎన్నికయ్యాయి.

బోయ జంగయ్య కథలు-దళిత దృక్పథం: స్వాతంత్ర్యానికి ముందు, వెనక తెలుగు కథా ప్రక్రియలో దళితుల గురించి చాలా కథలున్నాయి. అవి దళితులే రాయలేదు. దళితులు చేసే ఉద్యమాలే దళిత

ఉద్యమాలు గానూ, దళిత కవులు కథకులు రాసే సాహిత్యాన్ని దళిత సాహిత్యంగానూ భావించాలి అని ఎస్.వి.సత్యనారాయణ మొదలగు విమర్శకులు అభిప్రాయపడ్డారు. ఇతని కథలలో అస్పృశ్యత, నీటి సమస్య, రాజకీయాధికారం, నీచ కులవృత్తులను నిషేధించటం, కులపీడన, భూస్వామ్య పెత్తందారి వ్యవస్థ సమస్యలు జంగయ్య కథల్లో కనిపిస్తాయి.

పసునూరి రవీందర్ అవుటాఫ్ కవరేజ్ ఏరియా సంపుటిలోని మొదటి కథ "వెరెవర్ యూగో" లోనే ఈ లక్షణానికి నాంది పలుకుతాడు. ఇప్పటికీ మనలోని కొంతమంది "లౌకికులు" మనకు ఏ కులాలూ మతాలూ ప్రాంతాలూ లేవని వొక అమూర్త మానవ ముఖాన్ని (ఫుఎర్‌తీఫుఖీ ఫ్రబఫుఅ టుఫుఎవ) తొడుక్కొని వుంటారు. వాళ్లు తొడుక్కుంటే పర్లేదు కాని, ఇతరులు కూడా అలాంటిదేదో ముసుగు తొడుక్కోకపోతే అనుమానంగా చూస్తారు. కాని, కులాలూ మతాలూ ప్రాంతాలూ ఇంకా ఇంకా బలంగా మన ఉనికిని నిర్ణయిస్తూనే వున్నాయని, అవి వేరే రూపం దాల్చి మన మధ్యనే వున్నాయని గుర్తించడానికి నిరాకరిస్తారు.

వూరు మారినా, వృత్తి మారినా ఎంత పెద్ద చదువులు చదివినా కులం మారటం లేదు. అవమానం మారటం లేదు. "దళిత జీవితమంటే నిత్యం పచ్చిగాయాల కుండ కదా" ఈ విషయం అనుభవిస్తే తప్ప అర్థంకాదు. అందుకే రవీందర్ "వేరెవర్ యూ గో.... ది క్యాస్ట్ ఫాలోస్" అన్న వాస్తవాన్ని చెప్పగలిగాడు. ఈ తరంలో చదువుకున్న దళితులకున్న సమస్య గ్రామీణ కులవివక్ష కొనసాగింపుకు స్పృహతో ఎదురొడ్డి నిలబడటం.

ఎహే గీ కాలంల క్యాస్ట్ గీస్ట్ ఎక్కడిది ?' అని దబాయించే వాళ్లంతా ఆధిపత్య కులాల్లోని అవకాశాలను అనుభవిస్తున్నవాళ్ళే ! రవీందర్ తన కథలతో వాళ్లని టార్గెట్ చేసాడు. ప్రశ్నకు ప్రశ్న, సమాధానానికి సమాధానం తన కథల ద్వారా చెబుతున్నాడు. తనకు ఎదురైన ఏ సంఘటననీ రవీందర్ వొదులుకోలేదు. అందుకే చదువు, పెళ్లి, చావు, ఉద్యోగం, రాజకీయం, ఇల్లు కొనుక్కోవటం వంటి జీవితంలోని ప్రధాన సంఘటనలన్నీ రవీందర్ కథా వస్తువులుగా మారిపోయాయి. అలా మారడమే కాదు అయా సందర్భాలు దళితుల జీవితంలో ఎలాంటి పరిణామాలను తెస్తాయో, ఎలాంటి అవమానాల్ని దుఃఖాన్ని, గాయాల్ని మిగిలిస్తాయో ఈ కథల అద్దంలో చూడొచ్చు.

అనేక తరాల నుంచి తెలంగాణ పల్లెలు అగ్రకుల బూర్జువా భూస్వామ్య పాలనలో కుల అణిచివేతను ఎదుర్కొంటున్నాయి. అంటరానితనం అనేక రూపాల్లో దళితులను అణిచివేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్రాహ్మణ, దేశ్‌ముఖ్, వెలమ, రెడ్డి దొరల పాలన కుల విభజనని తూచా తప్పక అమలు పరచడం చారిత్రక సత్యం. దొరల దాష్టికం, గడీల నిరంకుశ పాలన కింద దళితులు తీవ్రమైన అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు. నిజానికి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ వంటి హైదరాబాదు అతి సమీప జిల్లాలో కూడా తీవ్రమైన అంటరానితనం వుంది. దొరల పాలన అధికారికంగా అంతరించినా, సామాజికంగా ఇంకా చాలా గ్రామాల్లో వివిధ రూపాల్లో దొరతనం కొనసాగుతూనే ఉంది.

అస్తిత్వ ఉద్యమాలు వెలుగు చూసాకే మరుగునపడిన తెలంగాణ దళితుల జీవన వాస్తవాలు సాహిత్యంలో వెలుగు చూస్తున్నాయి. అట్టడుగున మరుగున పడి కనిపించకుండాపోయిన చరిత్రలను లోలోతుల దాకా తవ్వి వెలికి తీస్తున్న దళిత సాహిత్యకారుల కాలమిది. మోసాలను, రహస్యాలను బట్టబయలు చేస్తున్న కాలం ఇది. తెలంగాణ నేల మీద సుదీర్ఘ కాలంగా దళితులు అనుభవిస్తున్న వెతలు కతలుగా, కవితలుగా వెలుగు చూస్తున్న కాలం ఇది.

తెలంగాణ అణిచివేతను భరించలేని దళితులంతా ఎంతో చైతన్యంతో, ఆశతో మార్క్సిస్టు ఉద్యమంలోకి వరదలా వెళ్లి ఉద్యమాల్లో పాల్గొన్నారు. దళితుల దప్పు, దళితుల పాట మార్క్సిస్ట్ ఉద్యమానికి గొంతుక అయింది.

కొన్ని తరాల పాటు ఎర్రజెండా ఉద్యమాలలో పాల్గొన్నా దళితుల జీవితంలో మార్పు రాలేదు. అందుకే పసునూరి రవీందర్ 'శేఖర్ని' ఎన్నుకున్నాడు. శేఖర్ లాంటి కొద్దీ గొప్పో చదువుకున్న దళితులే తమ సమాజానికి కావాల్సిందేంటో గుర్తించారు. సోమిరెడ్డి లాంటి నాయకులను నిలదీశారు. మరే మహోద్యమం ఆ పని చెయ్యలేదు. ఆనాటి తెలంగాణ సాయుధం పోరాటం నుంచి ఈనాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం దాకా దళితులు లేని ఉద్యమం లేదు. దళితుల రక్తంతో తడవని పోరాటం లేదు. కాని తెలంగాణ చరిత్రలో దళితులది గుర్తింపుకు నోచుకోని పాత్ర.

గ్రామాలు భారతీయ సంప్రదాయానికి పట్టు గ్రాములు, గ్రామాలు సంస్కృతిని ప్రతిబింబించే కేంద్రాలు. లాంటి జాతీయ అబద్దాలను సంప్రదాయ వాదులు బ్రాహ్మణీయవాదులు ఊదరకొడుతుంటే, చైతన్యవంతులైన దలితులు సైతం ఆ మాయలో పడి గ్రామాలు గొప్ప ఆదర్శ సాంఘిక నిలయాలని నమ్ము తున్నారు. ప్రపంచీకరలు కారణంగా ఆ సంస్కృతి ధ్వంసమయి పోతోందని వ్యధ చెందుతున్నారు. కన్నీరు పెడుతున్నారు గానం చేస్తున్నారు. నిజానికి ప్రపంచీకరణ ఎవరికేం చేసినా దళితులను మాత్రం వర్ణవ్యవస్త అంటగట్టిన నీచమయిన కులవృత్తుల నుండి బయటికి రప్పిస్తోంది. !

బీసీ, దళిత కులాల్లో పుట్టిన పిల్లలు నడక నేర్చు కోవడం కంటే ముందే ఆయా వృత్తుల్లో తల్లిదండ్రులకు సాయపడుతుంటారు. ఐదారేళ్ల వయసుకే పనిలోకి వంగుతారు. చిన్ని చిన్ని శరీరాలతో అత్యంత ఒడుపుగా డప్పు కొడతారు. చెప్పులు కుడతారు, మన్ను నొక్కుతారు, బట్టలుతుకుతారు. చాపలు, బుట్టలు, అల్లుతారు, పాములను పట్టుకుని ఆడిస్తారు, పశువులను అడవికి తోలుకెళ్లి మేపుకొస్తారు. వీటన్నింటికీ మించి గొడ్డు కారంతో చాలీ చాలని తిండి తిని, ఏ తప్పు చేయకుండానే అవమానాన్నీ, అంటరాని తనాన్ని మోస్తూ బడిలో ఫస్టు నిలబడి వెయ్యికి తొమ్మిదొందల ఇరవయ్యో తొమ్మి దొందల అరవయ్యో మార్కులు సంపాదిస్తారు. తెలివి వాళ్ల అయ్య జాగీరు కాదుని నిరూపిస్తారు. ఇంతా జేసి సమాజ నిర్మాణానికి ఉపయోగపడే ఈ ప్రతిభ ప్రతిభగా గుర్తింపు పొందలేదు. దళిత మహిళా వాదానికి గుండె బలాన్నిచ్చే పై రెండు కథలు 'అవుటాఫ్ కవరేజ్ ఏరియా' 'ఊగి ఊగి ఉయాల' ఈ రెండింటిలో దళిత మహిళలలకి శత్రువు పురుషస్వామ్యం కాదని అగ్రకులమేనని తేల్చాడు పసునూరి రవీందర్. అగ్రకుల ఆడశరీరాల్లో దాగి వున్న మనువుల్ని గుర్తించాడు. దళిత మహిళలు అగ్రకుల స్త్రీవాదం వరదలోపడి కొట్టుకు పోకుండా డప్పుకొట్టి 'ప్రమత్త' ప్రకటన చేసాడు.

ఇది దళిత మహిళలకి అగ్రకుల స్త్రీల నుండి ఏదో ఒక రూపంలో నిత్యం ఎదురయ్యే సంఘటనే. ఖైర్లాంజీ అంత పెద్ద సంఘటనలు కాకపోవచ్చు. కాని... అంత ప్రమాద స్థాయి సంఘటనలే !! తన కథలకు ఇంగ్లీషులో అవుటాఫ్ కవరేజ్ ఏరియా' అని పెట్టడంలోనే ఆధునికత, దళిత చైతన్యం కనిపిస్తయి. దళిత తాత్వికతను, అంబేద్కరిజాన్ని జోడించి తనదైన ఆలోచనతో ఆవిష్క రిస్తాడు. ఇట్లా ఆయన కథలన్నింటిలో ఆ జీవం కనిపిస్తది.అభ్యుదయ, దిగంబర.. పైగంబర, విప్లవ, స్త్రీవాద, తెలంగాణవాద సాహిత్య ఉద్యమాలన్నీ కులవాస్తవికతను నిరాకరించటమో లేదా గుర్తించి విస్మరించటమో చేశాయి. కానీ దళితవాదం, ముస్లిం వాదం మాత్రం కులవ్యవస్థకు మూలమైన బ్రాహ్మణవాద భావజాలం మీద అవిరామ పోరాటం చేస్తూనే వున్నాయి. దళితకథ నిజమైన జీవితాన్ని చిత్రించింది. మాదిగకథ సమాజ చలన సూత్రాన్ని వివరించింది. సామాజిక వాస్తవికతలోని సంభావ్యతలను దళితకథ చిత్రికపడితే, మాదిగకథ కులవాస్తవికతను సూటిగా నిర్మించింది. అందుకే, కులవాస్తవికతను నగ్నంగా ప్రదర్శించే కథా రూపం కూడా ఎలాంటి ఆభరణాలు లేకుండా నిరాడం బరంగా నిలబడి పకపకా నవ్వుతుంది. డా.పసునూరి

రవీందర్ రాసిన ఈ కథలు అగ్రకుల పాఠకులను చికాకు పెడుతాయి. ఆగ్రహం తెప్పిస్తాయి. అగ్రవర్ణ పాఠకులకు కోపం తెప్పించేలా, వారిలో మార్పు తెచ్చేలా కథలు రాసేవాడే నిజమైన కథకుడు.

దళితులు ఈ కథలో చిత్రించినట్టే ఎన్నో అవమానాల పాలవుతున్నారు. కథకుల చిత్రికకు దొరకనంత చిత్ర వధను అనుభవిస్తున్నది నిజమే ! వలస పాలనా కాలానికి ముందూ, అగ్రవర్ణాలకు అధికారం బదలాయించబడిన ఆరు దశాబ్దాల తర్వాత కూడా అంతే స్థాయిలో అతి భయంకరమైన అవమానాలకు, అత్యాచారాలకు, గురవుతున్నారు. బ్రిటీషు పాలన నుంచి విముక్తి లభిస్తే అన్ని సవ్యంగా మారిపోతాయని గాంధీ నమ్మబలికాడు గానీ, అంబేద్కర్ ఏ మాత్రం నమ్మలేదు. అధికారం అధిపత్యం కులాలకు అప్పగిస్తే దళితులకు బానిసత్వం వస్తుందని అంబేద్కర్ వారు. గాంధి కోరుతున్నది దేశానికి స్వతంత్రమా లేదా దేశంలోని ప్రజల స్వతంత్రమా స్పష్టం చేయాలని (Freedom of the Country or Freedom of the people of the Country) అంబేద్కర్ డిమాండ్ చేశాడు. ఆయన అడిగిన ప్రశ్నకు అనాడు ఎవరూ బదులివ్వ కుండానే దాటేశారు. అధికారం గాంధీ వారసులకిచ్చి బ్రిటీషువాళ్లు వెళ్లిపోయారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం విలువ తెలుసుకోలేక, ఆయన అడిగిన ప్రశ్నల లోతు తెలుసుకోలేక దళితులు కూడా గాంధీ వారసులకే తమ అధికారాన్ని అమ్ముకుంటున్నారు.

"కంప్యూటర్ హవా ముగిసింది. ఇప్పుడంతా రియల్ ఎస్టేట్ హవా నడుస్తుంది. గేటేడ్ కమ్యూనిటీలన్నీ అగ్రవర్ణ గేరీలయ్యాయి. అత్యాధునిక అపార్టుమెంట్ బిజినెస్ దళితులకు ఒక్క ప్లాటూ అమ్మటం లేదు. రియల్ ఎస్టేట్ వెంచర్లు దళితులకు ప్రవేశం లేదంటున్నాయి. 'గోవర్ణం' కథలో రియల్ ఎస్టేట్ నిజ స్వభావాన్ని చూపించింది. దళిత ఉద్యమకారుల వైఫల్యాలను 'ఊగి.. ఊగి.. ఉయ్యాల' చూపిస్తుంది. 'మేరా నెంబర్ కట్ అయేగా...?' కథ పల్లెసీమలను పట్టిపీడిస్తున్న కులాధిపత్యాన్ని ప్రతిఫలిస్తుంది. ఆధునిక కులరాజ్యం (మోడర్న్ క్యాస్ట్ స్టేట్) దళితులను సామూహిక నరమేధం చేస్తుంది. ఈ సామూహిక హనన క్రియ కోసం అది కొత్త ఆయుధాలను ఉపయోగిస్తుంది. తాగుడుకు బానిసను చేసి దళితులను చంపేస్తుంది. ఈ హత్యాకాండకు 'సంపుడు పంజెం' కథ సాక్ష్యం. కంప్యూటర్, క్యాస్టు రెండూ కలిసి జ్ఞానాన్ని కూడా వెక్కిరిస్తు న్నాయని జాగీర్ కథ వివరిస్తుంది. ఒక్కటేమిటి, ఈ సంకలనంలోని ప్రతికథ అమూల్యమైనది. ఇలాంటి కథలు రాయాలని ఈ కథకుడికి ఎలా తోచింది ? తెలంగాణ ఉద్యమంలో ఒళ్లు తెలియని పూనకంతో వూగిపోతున్న కాలంలోనే ఈ కథలన్నీ రాశాడు.

దళితవాదం, అంబేద్కరిజం తమ అంతిమ లక్ష్యం రాజ్యాధికారం అని చెబుతాయి. రాజ్యాధికార తొలి మెట్టు ఊరిలో సర్పంచి పదవి దగ్గరే మొదలవుతుంది. ఎన్ని ఒడిదుడుకులొచ్చినా తమను తాము పాలకులుగా నిరూపించుకునే అవకాశాన్ని వదులుకోవద్దని, ముఖ్యంగా దళిత మహిళలు రాజ్యాధికారం విషయంలో ఎలా ఆలోచించాలో ఈ కథల్లో చెప్పింది. సుభద్ర రాజరికాల కాలం పోయినా రాణిర్కమ్ రావాలని కాంక్షిస్తుంది.

ఆధార గ్రంథాలు :

1. వెంకటేశ్వరరావు,దార్ల. వీచిక(సాహిత్య విమర్శ వ్యాసాలు): స్వీయ ప్రచురణ: హైదరాబాదు, 2009.
2. లక్ష్మీనారాయణ, కె. దళిత కవిత్వం- పరామర్శ ; రమా పబ్లికేషన్, ఏప్రిల్ 2013.
3. అంబేద్కర్,బి.ఆర్. ఆధునిక భారతంలో అంటరానితనం (తెలుగు అనువాదం - కాత్యాయని) హైదరాబాదు బుక్‌ట్రుస్టు, సెంటర్ ఫర్ దళిత స్టడీస్, అక్టోబర్, 2006.
4. ప్రసాద్, కలేకూరి.దళిత ఉద్యమం - దళిత సాహిత్యోద్యమం, హైదరాబాదు:1999.

★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గ్రామదేవత - దండు మారెమ్మ గేయాలు

- పి. శాలిని, పరిశోధకురాలు, ఆచార్య మూలె విజయలక్ష్మి, పర్యవేక్షకులు, తెలుగు అధ్యాయనశాఖ,
శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఆదిమానవులు కొండల్లో కోనల్లో, అడవుల్లో నివసించే వారు నాడు ప్రకృతి వైపరీత్యాలకు, క్రూరమృగాలకు, విషసర్పాలకు రోగాలకు విపరీతంగా భయపడేవారు. తమకు తెలియని అదృశ్య శక్తి వల్ల కష్టనుఖాలు కలుగుతున్నాయని భావించి వారు దైవాన్ని సృష్టించు కున్నారు. ఈ విధంగా ప్రాచీన కాలంలో మానవుల మనసులో భక్తిభావం కలిగింది.

కాలక్రమంలో ఎన్నో మార్పులకు లోనైమానవులు నాగరికతను పెంచుకున్నారు. వేటమాని వ్యవసాయం ప్రారంభించారు. సంఘజీవితానికి ప్రతీకలుగా గ్రామాలు వెలిశాయి. తర్వాత గ్రామదేవతలను ప్రతిష్టించుకున్నారు. మానవ పరిణామంలో మతాలు ఆవిర్భవించాయి. మానవులు ఆరాధించే దృష్ట్యా ఎన్నోరకాలైన భక్తిమార్గాలు ఏర్పడ్డాయి.

గ్రామాన్ని అధిష్టించేదే గ్రామ దేవత. ప్రతి గ్రామ పొలిమేర్లలో గ్రామ దేవతలుంటారు. వీరు తమ గ్రామాల్లో సంభవించే కలరా, అమ్మవారు, పశువ్యాధులు వ్యాపించ కుండా అరికట్టారని, సకాలంలో వర్షాలు పడేట్టుచేస్తారని, ప్రజల విశ్వాసం. గ్రామ దేవత విగ్రహ రూపంలో ఉండలనే నియమం ఏమీలేదు. ఓ చిన్నరాయి రూపంలో కూడా ఉండొచ్చు.

ఆరాతికి పసుపు, కుంకుమబొట్లు పెట్టారు "ఈ శక్తి పూజా పద్ధతి ప్రాచీన వేదాల్లోనే కాక సింధూనది నాగరికతలో కూడా గమనించవచ్చునని డా॥ పుష్పేంద్ర కుమార్ గారి అభిప్రాయం. పురాణాల్లోనూ, ఉప పురాణాల్లోనూ శక్తి దేవత ప్రాధాన్యం వహించింది. ఆమె ఒక విశ్వమాత (World Mother)గా ఆరాధింపబడింది. దేవీ భాగవత పురాణం, దేవీ పురాణం, కాళికాపురాణం, మహాభాగవత పురాణాల్లో శక్తి దేవతకు అధిక ప్రాధాన్యమీయ బడింది".

డా॥ నాయని కృష్ణకుమారి గారు తెలుగు జానపద గేయగాథల్లో 'తల్లిదేవత' ను గూర్చి ప్రస్తావిస్తూ "మనుషు లను పీడించు ప్రేతాత్మల నుండి రక్షణకై ఆ మనుష్యుడే. భగవద్రూపమును కల్పించుకొని, తనకు సంరక్షకునిగా నిలబెట్టుకొనెను. ఇట్టి భగవద్రూపకల్పనమునందు మొదటి కల్పన తల్లిదేవత" అని పేర్కొన్నారు.

గంగమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, అంకాళమ్మ, మాతమ్మ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ, వేషాలమ్మ, నేరేళ్లమ్మ, నూకాలమ్మ వంటి గ్రామ దేవతలు ఊరురా పూజలందు కుంటున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు జాతర్లు జరపుకుంటారు. గ్రామదేవతారాధనలో బలులుంటాయి.

స్థానిక గ్రామ దేవత - దండుమారెమ్మ :

చిత్తూరు జిల్లాలోని మదనపల్లి నుంచి 23 కి॥మీ॥ దూరంలో ముదివేడు గ్రామం ఉంది. ఈ గ్రామాన వెలసిన తల్లియే దండుమారెమ్మ ఈమె కురబలకోట మండలంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన గ్రామదేవతగా విరాజిల్లుతోంది.చుట్టు పక్కల గ్రామాలు, మండలాల్లో కెల్లా దండుమారెమ్మ తిర్నాలు చాలా విశేషంగా జరుగు తుంది. ఈ తిర్నాలకు బయటి జిల్లాలు, రాష్ట్రాల నుండి కూడా కొంతమంది క్రమం తప్పకుండా వచ్చి మొక్కు బళ్ళు చెల్లించుకొని వెళ్తుంటారు.

ఈ తిర్నాల మార్చి నెలలో వున్నమి పోయిన 5వ రోజున చేస్తారు. ఒకవేళ 5వ రోజు సోమ, శనివారాలు గనుక వస్తే మరుసటి రోజుకి మార్చి దండోరా వేయిస్తారు ఊరిపెద్దలు.

చాటింపు తర్వాత ఆ తల్లికి అమ్మగారింటి నుంచి

(సిద్దేవారిపల్లి) పసుపు కుంకుమ సారె తీసుకొని వచ్చి ఆ అమ్మను రాత్రి నుండి తెల్లవారే వరకు మెరువని తీస్తారు. రేయి తిర్నాలు రోజు ఉదయాన్నే ఇల్లూ, వాకిలి శభ్రంగా అలుక్కోని, బోనాలు పెడతారు (పొంగల్లు పెట్టడం). మెరవని చేసేంత సేపు పైన పేర్కొన్న అన్ని కులాల వారూ ఊరేగింపుతోనే ఉంటారు.

ఇక్కడి ప్రజలందరూ కూడా గ్రామ దేవతలను ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తూ గ్రామ దేవత గూర్చి పాటలు పాడుకుంటూ ఉంటారు.

భక్తులు ఆ తల్లి కోరిన కోర్కెలు తీరుస్తూ కష్టాలు తొలగించి, భక్తుల పాలిట బంధువై, సిరిసంపదలిస్తున్న తల్లి అని ఎంతో పరవశంతో కీర్తిస్తారు. అంతేకాకుండా కష్టాలు కన్నీళ్లు బాపి, ఆరోగ్యాన్ని, సిరిసంపదలను, సంతాన భాగ్యాన్ని కల్గించమనీ, పిల్లాపాపల్ని చల్లగా చూడమని ప్రార్థిస్తారు.

అమ్మలు కన్న అమ్మ నీవు ఆదిశక్తివమ్మా అని భక్తితో భక్తులు వేడుకుంటున్నారు. శరణువేడిన వారికి వరాలు ఇచ్చి కాపాడమని, పాపాలు పోగొట్టి కష్టాల నుంచి రక్షించమని, ఆశీర్వదించమనీ వేడు కోంటారు.

అమ్మలు కన్న అమ్మనీవు ఆదిశక్తివమ్మా
కొలిచేదమ్ము నిన్ను తలిచేదమూ తల్లీ
శ్రీ ముదివేడు మారెమ్మా....మా దండు మారెమ్మా
శరణనివేడితి తల్లీ కరుణ చూడూ కల్పవల్లీ
కరములు జోడించే మొక్కెదమూ ఆ....ఆ....ఆ...
వరముల ఇచ్చే దీవించవమ్మా.... ॥అమ్మా॥

నమ్ముకొంటిమే అమ్మా...
మమ్ము ప్రోచే మారెమ్మా...
పాపవినాశినీ రాయమ్మా.....ఆ....ఆ....ఆ... ॥అమ్మా॥

పల్లె ప్రజలు మనసుల్లోని ఎంతో ఆత్రురతతో ఆ అమ్మ దగ్గరకు పోయి వద్దాము రారండీ అనే పిలుస్తూ పాటపాడుతన్నారు.

కష్టాలు కడగండ్లు తీర్చమనీ. యోగులైనా బోగులైనా వేడుకోగానే కరుణించే తల్లి భక్తివైరాగ్యాలనిచ్చే తల్లి, ముక్తి మార్గంజూపే తల్లిని దర్శించి దీవెనలు పొందుదామని, చక్కగా అలంకరించుకొని రారమ్మ అని పిలుచుకుంటూ పాడేపాట.

శ్రీ మారెమ్మ తల్లినీ సూసేవత్తాము రారండీ...
ముదివేడు మారమ్మ తల్లినే.....
ఇడుములు బాయమని వేడుకుందము...
ఆడమగయని తేడాలేకా ....ఆ.....ఆ.....ఆ...
అందరీ ముందర వేడుకుందము....
భవతీ బిక్షాందేహీ అనగా....
భక్తుల బాదలూ తీర్చే తల్లివే....
మాతాయనంచు మదిలో వేడగా ....ఆ....ఆ....ఆ....
మరవక బాదలు తీర్చే తల్లీనీ జూచే
యోగులకైన బోగులకైనా..
మాతాదేహీ అవతల నోగునే
హరహరనెరిగి పరుగునవచ్చి.....ఆ...ఆ...ఆ...

మా గ్రామదేవత దండుమారెమ్మ నిన్నే కొలుస్తాము. నిన్నే తలుస్తాము, నీ దయగల చూపు మాపై ఉంచి మా పిల్లపాపల్ని దీవించగా రావమ్మా అంటూ పల్లెవాసులు పాడుతున్నారు.

కొలిచేము నిన్నే దండుమారెమ్మ ॥2॥
తలిచేదము నిన్నే మా కన్న తల్లి
తొలిసూపుతో మమ్ము కరుణించరాయమ్మా
మీ సల్లని సూపుతో మెల్లగా రావమ్మా ॥2॥
నీ ముద్దు మోమైన సూపన ఓ సారీ.
ఈ కన్నుల్లో నిన్ను కనలేమా ఓ తల్లి
నిజరూపము గల తల్లివే నీవమ్మా ॥2॥
సత్యరూపము నీవమ్మా
నీ అడుగు జాడల్లో నిలుపు ఓ తల్లీ ॥2॥
రండి పోదము రారండీ...

ముదివేడులో ఏలేటి దండుమారెమ్మకు తలుపులు తీరినాయి అంటే తలుపులను తయారు చేయడం. అల్లం,

చెరుకు బెల్లం పండింది అవి ఆలయంలోని దేవుళ్ళకు ప్రసాదం చేయడానికి పండింది అని అర్థం. ఎగువ తిరుపతి అంటే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి, వాయల్పాడులో రామాలయం, మదనపల్లెలో మారెమ్మకు కురబలకోట కుచ్చులతల్లి, తెట్టు సంతాన వేణుగోపాల స్వామికి, ముదివేడు ఆంజనేయస్వామి వారి వారి ఆలయాలకు తలుపులు తయారు చేయబడ్డాయి అని అర్థం.

ముదివేల్లో వేలేటి, ముదివేల్లో వేలేటి
దండుమారెమ్మకు తలుపులు దీరినాయి
నందిలోన దాలమందరాలు. దీరినాయి నందిలోన
అల్లంబండిందిరా నందిలోన సెరుకు బెల్లం
బండిందిరా నందిలోన
ఎగ్వదిరుపతిలో వేలేటి ఎగ్వదిరుపతిలో వేలేటి
వెయ్యంకటేసున్కి తలుపులుదీరినాయి
॥నందిలోన॥ ॥అల్లం॥

వాయల్పాడు వేలేటి వాయల్పాల్లో వేలేటి
రామసామికి తలుపులు దీరినాయి
॥నందిలోన॥ ॥అల్లం॥

మదనపల్లి వేలేటి మద్నపల్లిలో వేలేటి
మారెమ్మకు తలుపులు దీరినాయి
॥నందిలోన॥ ॥అల్లం॥

కుర్లకోట వేలేటి కుర్లకోటల్లో వేలేటి
కుచ్చులమ్మకు తులుపుదీరినాయి
॥నందిలోన॥ ॥అల్లం॥

తెట్టు లోవేలేటి తెట్టులో వేలేటి వేణుగోపాలసామికి
తలుపులు దీరినాయి
॥నందిలోన॥ ॥అల్లం॥

ముదివేడు వేలేటి ముదివేల్లో వేలేటి
ఆంజనేయసామికి తలుపులు దీరినాయి
॥నందిలోన॥ ॥అల్లం॥

గ్రామ దేవతలను జానపదులు ఒక మూఢ విశ్వాసంతోనే ఆరాధిస్తారు తమకు కలుగబోయే వ్యాదులే కాక, పశువులకు వచ్చే రోగాలు కూడా నయమవుతాయనే విశ్వాసం నేటికీ జానపదుల్లో నాటుకొని వుంది. గ్రామదేవతల్ని ఆరాధించటం వల్ల వర్షాలు సకాలంలో పడతాయనీ, పంటలు బాగా పండుతాయనీ అంటారు. గ్రామ సంరక్షణ భారం గ్రామ దేవతదే అనే విశ్వాసం నేటికి ఉంది.

జాతరలు, తిర్నాళ్ళు మతదృష్టితో ఏర్పడ్డవే అయినా వీటిలో సామాజిక, సాంస్కృతిక దృక్పథం కనిపిస్తుంది. తిర్నాళ్ళు మూలకంగా జనులందరూ ఒకచోట గుమి కూడతారు. ఆప్తుల, బంధుమిత్రుల సమాగమం ఏర్పడుతుంది వార్తా ప్రసారాలు లేని నాటి కాలంలో జాతరలు వార్తాప్రసార మాధ్యమాలుగా ఉండేవనడంలో సందేహం లేదు. ఒక ప్రదేశంలోని పలురకాల భాషలు, జాతులు, కులాలు, సామాజిక అంతస్తు కల్గిన ప్రజా సముదాయాన్ని ఒకచోట చేర్చి వాళ్ళలో ఆస్తిక్య భావాన్ని పెంపొందించే సాంస్కృతిక, సామాజిక క్రియగా జాతర రూపొందింది. ఐకమత్యం, సమైక్యతా భావం జాతర్లు/తిర్నాళ్ళవల్ల వృద్ధి చెందుతాయి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మౌఖికం నుండి దృశ్య మాధ్యమంలోకి జానపద సాహిత్యం, కళలు

– డా॥. సకినాల శైలు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ప్రజల నాడి, సమాజం యొక్క గొప్ప సంపద జానపద విజ్ఞానం. ఈ భూమండలంపై తరతరాలుగా నివసిస్తున్న సమాజపు ఉనికిని, ఏ ఖండమైనా, ఏ దేశమైనా, ఏ ప్రాంతమైనా వారి బహుముఖీనమైన సంస్కృతిని, నాగరికతను, చరిత్రను, భవిష్యత్తును కొనసాగించటానికి మూలాధారం జానపద విజ్ఞానం. ఈ సమాజం ఎప్పటి నుండో పరస్పరాపేక్షతో తమకుతాము సాంఘిక, ఆర్థిక రంగాల్లో కొన్ని కట్టుబాట్లను, అలవాట్లను, ఆచార వ్యవహారాలను, కళాస్వరూపాలను ఆమోదయోగ్యంగా నిర్ణయించుకొన్న ఒక ప్రత్యేకమైన సంఘజీవన సమ్మేళనం. ప్రాచీన కాలం నుండి నేటి వరకు ఆయా సంస్కృతుల యొక్క ఛాయలు నేటి నవీన సంస్కృతిలోనూ చోటు చేసుకొని, సమాజిక జీవనం నుండి విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకొని వివిధ కళారూపాల్లో వ్యక్తీకరించ బడుతున్నది. జానపద విజ్ఞానం గురించిన అధ్యయనాలు పంతొమ్మిదవ శతాబ్దం కాలం నుండి ఐరోపాలో, ముఖ్యంగా జర్మనీలో జరిగినట్లు గుర్తించబడినాయి. పండితులు, మేధావులు వారి ప్రాంతాల్లోని సామాజిక మూలాలను తెలియపరచడానికి ఇతర శాస్త్రాలవలె జానపద విజ్ఞానాధ్యయనం ద్వారా జానపద కథలు, జానపద పాటలు, సాంప్రదాయ ఆచారాల అధ్యయనం, సేకరణలో తీవ్రమైన ఆసక్తిని కనబరచడం ప్రారంభించారు.

క్లుప్తంగా జానపద విజ్ఞాన నిర్వచనం, అర్థం :

జానపద విజ్ఞానకోశంలో జానపద విజ్ఞానంకు 21 నిర్వచనాలు అర్థవంతంగా ఇవ్వబడినాయి. పలువురు పాశ్చాత్య పండితులు ఇచ్చిన కొన్ని నిర్వచనాలు పరిశీలిస్తే ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

విలియం. ఆర్. బాస్కమ్ జానపద విజ్ఞానాన్ని "శాబ్దిక కళ, లేదా వాగ్రూప కళ" అని పేర్కొన్నాడు.

డాన్ బెన్ అమోస్"చిన్న సమూహాలలోని కళాత్మక సంభాషణ" అని నిర్వచించాడు.

అలన్ డండస్ ప్రకారం"ఏదైనా ఒక సాధారణ కారకాన్ని భాష, వృత్తి, మతం అనే పట్టింపులు లేకుండా పంచుకునే వ్యక్తుల సమూహం అని నిర్వచించాడు".

బి.ఎ. బోట్కిన్ అభిప్రాయంలో"శుద్ధమయిన వాగ్రూప సంస్కృతి ఏదైనా జానపద విజ్ఞానమే" అని నిర్వచించాడు.

క్లింట్‌బర్గ్ ప్రకారం "పదాలు, చర్యల ద్వారా వ్యక్తుల మధ్య సంభాషించబడే సాంప్రదాయ, సాంస్కృతిక రూపాలుగా వైవిధ్యంగా ఉనికిలో ఉండునది" అని నిర్వచించాడు.

విల్ హెల్మ్, జాకోబ్ అనే గ్రిమ్ సోదరులు తమ కాలంలో సేకరించిన ప్రసిద్ధి పొందిన జానపద కథలను 'పాపులర్ ఆంటిక్విటీస్'ను జర్మను భాషలో 'వోక్స్ కుండె' అనే పేరుతో పిలిచేవారు. ఈ పదానికి సమానర్థంగా1846 వ సంవత్సరంలో ఆగస్టు 22 వ తారీఖున డబ్ల్యు. జె. థాంస్ మహాశయుడు 'ఆంబ్రోస్ మెర్టన్' అనే కలం పేరుతో 'ది అథీనియం' అనే పత్రికకు లేఖరాస్తూ ఫోక్ లోర్ అనే పదం జానపద విజ్ఞానం అనే మాటకు సరియైనదేనా అని సూచించాడు. అప్పటి నుండి ఫోక్ లోర్ అనే పదం ఒక గ్రంథనామంగా కూడా ఉపయోగించడమైనది. 'ఫోక్' అనే పదానికి తెలుగులో జానపదం, జనపదము అంటే ఏదైనా ఒక జన సమూహము, గుంపు అనే అర్థంలో ఉపయోగిస్తున్నాము. 'లోర్' అనే పదానికి తెలుగులో తరతారాలుగా సంక్ర

మిస్తున్న జానపదుల, ప్రజల విజ్ఞానం లేదా పాండిత్యమనే అర్థంగా చెప్పబడింది. సాహిత్యకారులు జనపదం అంటే పల్లెటూరు, పల్లెటూర్లలో నివసించే వారిని జనపదులన్నారు. మానవ శాస్త్ర పండితులు గత కాలపు అనాగరిక, నాగరికపు ఆచార సంప్రదాయాల్ని పాటించే వారిని జనపదులన్నారు. కళాత్మక జీవితం గడుపుతూ కావలసిన నైపుణ్యాలు కలిగియుండటాన్ని విజ్ఞానం అంటారు. జానపద విజ్ఞానాన్ని మౌఖిక లేదా జానపద సాహిత్యం, సాంఘిక జానపదాచారం, వస్తు లేదా భౌతిక సంస్కృతి, జానపద కళలు అని నాలుగు రకాలుగా వర్గీకరించారు. జానవద విజ్ఞానం నహజమైనది, అనలైనది, అప్రయత్నంగా, సులభంగా, సుఖదుఃఖాలతో ముడిపడిన వ్యక్తీకరణ. జానపద విజ్ఞానం సహజమైనది, అసలైనది, అప్రయత్నంగా, సులభంగా, సుఖదుఃఖాలతో ముడిపడిన ధారావాహిక. అక్షర జ్ఞానం లేని కాలం నుండి ఎక్కడో, ఎప్పుడో అలవోకగా సృష్టించుకొని ఒక తరం నుండి తరువాతి తరాలకు సంక్రమిస్తూ వచ్చిన మౌఖిక జానపద సాహిత్యంలోని కథలు, గేయాలు, గాథలు, కళలు ఆయా సమూహ ప్రజలకు లేదా జాతులకు గుర్తింపునిచ్చాయి. జానపద విజ్ఞానాన్ని కేవలం ఒక సమాజానికో, సమూహానికో ముడిపెట్టలేనిది, ప్రజల మానసిక స్థితిగతులతో మమేకమైన జీవన తత్వం. అందుకే జానపద విజ్ఞానం ప్రకృతిలో, గ్రామీణ జీవితంలో పుట్టి పెరిగి ప్రతి మనిషికి ప్రత్యక్ష సంబంధం కలిగి వంశపారంపర్యంగా పట్టణ, నగర ప్రాంతాలుగా, విద్యావంతులుగా మారినా వారితో పాటే ఏదో ఒక సాంప్రదాయబద్ధమైన ఆచరణలో కనిపిస్తుంది. కానీ కాలగమనంలో ఆధునికత ప్రభావంతో విప్లవాత్మకమైన మార్పులకులోనైంది. ప్రధానంగా వాగ్రూప, ప్రదర్శన కళలపై తీవ్ర ప్రభావం ఏర్పడింది.

దృశ్య మాధ్యమంలోకి జానపద సాహిత్యం :

జానపద సాహిత్యం నిష్కళంకమైన, స్వచ్ఛమైన మేధోసంపద లేదా విజ్ఞానం, ఎటువంటి అహంకార భావాలు కనిపించక ప్రత్యక్షంగా జీవితంలోని కష్ట సుఖాలతో ముడిపడి వ్యక్తీకరించబడినదే జానపద మౌఖిక సాహిత్యం. జానపద సాహిత్యంలో అనేక రూపాలున్నాయి. అవి పాటలు, కథలు, వీరగాథలు, పురాణ కథలు, సామెతలు, పొడుపు కథల రూపంలో ఉంటాయి. దీనిని కళా దృష్టితో, సామాజిక కోణంలో చూస్తే ఇందులోని రసానుభవాలు శ్రోతల మనస్సుకు అత్యంత సమీపంగా చేరుతాయి. అందుకే జానపద సాహిత్య కూర్పు ఏ ఒక్కరి సొంతం కాదు కాబట్టి ఖండాంతరాలు దాటినా వ్యక్తీకరణలో ప్రాంతాన్ని బట్టి కొత్త కొత్త పదాల కూర్పు స్వాభావికంగా జరిగినా నష్టం లేనిదిగా శ్రోతలను భావోద్వేగాలకు గురిచేయగల లక్షణాలుంటాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే ఒక దేశంలో పుట్టిన ఒక సాంకేతిక ఆవిష్కరణ మరొక దేశానికి ప్రయాణించడం దానివల్ల జరిగే ఫలితాలు జాతిభేదం లేకుండా అందరికీ అందుబాటులోనికి రావడం అనే ప్రక్రియ కూడా ప్రపంచీకరణంలో ఒక ముఖ్యభాగమే అని సామాజిక శాస్త్రాలు చెబుతున్నాయి. పూర్వ కాలంలో ఆహార సేకరణ జీవన స్థాయి నుండి పశుపోషణ, వ్యవసాయం, స్థిర నివాసాలు ఏర్పరచుకొన్న తరువాతి కాలానికి కూడా తమకంటూ ఒక గుర్తింపు తెచ్చింది, ఇచ్చింది. ఇటువంటి మౌఖిక సాహిత్య ప్రక్రియ, వస్తువు, శైలి తదితర అంశాల పరంగా విప్లవాత్మకమైన మార్పులకు లోనైంది. ఈ మార్పుల వెనుక పలు రాజకీయ, సామాజిక, ఆధునికత ప్రభావాలు ఉన్నాయి. రాజుల కాలంలో తమ ఆస్థానాల్లో మనసును రంజింపజేసుకోవడానికి, వారి ప్రశస్తిని కీర్తించటానికి, శౌర్య పరాక్రమాలు పాడటానికి జానపద కళాకారులను నియమించుకొన్నారు. జానపద సాహిత్యానికున్న ప్రత్యేకతే మిటంటే భాష వేరైనా, ప్రాంతం వేరైనా ప్రతి జానపద గేయంలో, గేయగాథల్లో, కథాగానాల్లో పాండిత్యం కంటే తాళగతులకే ప్రాధాన్యత ప్రధానంగా కనిపిస్తుంది. అందుకే జానపద గేయాల విషయంలో పాల్కుర్కి సోమనాథుడు రచించిన 'బసవ పురాణం' సాహితీవేత్తలు, విద్యావంతులు ప్రామాణికంగా భావిస్తారు. 12,13 శతాబ్దాలకు

లకు సంబంధించిన ఇతర కవులు, అలంకారికులు, లలితకళా విద్వాంసులు కూడా ఆ కాలంలోనే జానపద గేయాల అస్తిత్వాన్ని ప్రస్తావించటమే జానపద సాహిత్యానికున్న ప్రాముఖ్యతను గమనించ వచ్చు. ఆనాటి నుండి కాలానుగుణంగా మార్పులకు, ఆధునిక ప్రభావాలకులోనై నిర్లక్ష్యానికి గురైన జానపద సాహిత్యం చలనచిత్రాల్లో అడపాదడపా కనిపిస్తున్న తరుణంలో ఊహించని ప్రత్యేకతను, ఆకర్షణను సంత రించుకుంది.

తెలుగు చలనచిత్రాల్లో జానపద గేయాలు, కథలు:

ప్రపంచీకరణం జరుగుతున్న నేపథ్యంలో అధునాతన సాంకేతిక యుగ సామాజిక జీవనంలో అన్ని రంగాలలో చాలా మార్పులు తీసుకొచ్చి తీవ్రమైన ప్రభావాన్ని చూపినవిధంగానే జానపద విజ్ఞానం అనువర్తనం ద్వారా ప్రభావితమైంది. ఆంగ్ల భాష అధ్యయనం, పాశ్చాత్య భావాలను తెలుసుకోవడం, అలవాటు చేసుకోవడం వంటివి, కథానికలు, నవలలు, పండిత సాహిత్య ప్రక్రియల అభివృద్ధి, సాహితీవేత్తలు, కవులు, రచయితలు జానపద సాహిత్యానికి మూలమైన వ్యవహారభాషను తమదైన సాహిత్యసృష్టికి ఉపయోగించుకున్నారు. జానపద సాహిత్య ప్రక్రియలను అనువర్తింపజేసుకొని భారత స్వాతంత్ర్య ఉద్యమం, కమ్యూనిజం వంటి రాజకీయ ఉద్యమాలు, ఆర్యసమాజం, బ్రహ్మసమాజం తదితర సామాజిక ఉద్యమాలు ప్రజలను వేగంగా చేరుకొనడానికి, ప్రేరణ కల్పించడానికి జానపదుల సాహిత్య సహకారంతో లోతుగానూ, విస్తృతంగానూ ప్రభావితం చేయగలిగారు. ఇక ఆంగ్ల సాహిత్యాధ్యయనం వల్ల జానపద సాహిత్య ప్రక్రియ, వస్తువు, శైలి వంటి విషయాల్లో పాశ్చాత్య సాహిత్య ప్రభావం మరింతగా విస్తరించుకున్నది. తద నంతర కాలంలో కాలంలో అచ్చుయంత్రపు వాడకం పెరిగిన కొద్దీ పుస్తకప్రచురణ పెరిగి ప్రతుల అమ్మకం ద్వారా కూడా కవి రచయితలకు ధనసంపాదన మార్గ మైంది. పత్రికలు సాహిత్యానికి ప్రధానమైన వేదికగా, సాహితీవేత్తలకు సంపాదన మార్గంగా నిలిచాయి. అదే విధంగా రేడియో రంగంలో నాటకరచన, కథారచన, గీత రచనలకు ఉద్యోగావకాశాలు ఏర్పడటంతో కవి, రచయితలకు సంస్థలో చోటుకల్పించింది. సినిమా రంగంలో శ్రీశ్రీ, సినారె, ఆరుద్ర, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి ఎందరో సాహితీవేత్తలు సినీకవులు, రచయితలుగా స్థిరపడ్డారు. తెలుగులో ప్రజాకవులుగా, రచయితలుగా పేరొందిన గూడ అంజయ్య, గద్దర్, సుద్దాల అశోక్ తేజ, గోరటివెంకన్నలు ప్రధానంగా జానపదుల మౌఖిక సంప్ర దాయాలైన జానపదాలు, గేయాల బాణీలపైన, జానపద కథలు, ఇతిహాసాలు, పురాణాలు, పురాగాథలు మొదలగు వాటిపై దృష్టి సారించారు. ప్రాచీన సందర్భానికి, వర్తమాన సందర్భానికి ఉన్న తేడాను, అవసరాన్నిబట్టి చూస్తే మౌఖికం నుండి గ్రంథస్థం, గ్రంథస్థం నుండి దృశ్య మాధ్యమాల్లోకి వాణిజ్య వస్తువుగా పరిణతి కనిపిస్తుంది.

ప్రపంచీకరణ ప్రభావం వల్ల వచ్చిన పత్రికలు, రేడియోలు, టీవీ ఛానెళ్ళు వాటి ప్రభావం వలన జానపద సాహిత్య ప్రక్రియలు అనువర్తన ప్రక్రియలుగా మార్పు చెందాయి. పురాగాథలు, కథలు, జేయగాథలు, పాడుపు కథలు, సామెతలు శిష్ట సాహిత్య ప్రక్రియల్లో విరివిగా ఉపయోగించబడుతున్నాయి. దీని వల్ల ఒక ప్రాంతంలో పుట్టిన మౌఖిక సాహిత్యం వివిధ ప్రాంతాల్లోకి విస్తరించి ఆ ప్రాంత బాణీల్లో, భాషలో, యాసలో స్థిరపడుతున్నది. సినిమాల్లో జానపద గేయాల బాణీలు, సాహిత్యాన్ని ఉ పయోగించి వందల్లో పాటలొచ్చాయి. తెలుగు సినిమాల్లో గమనిస్తే తడిక పాటలు, అత్తాకోడళ్ల పాటలు, బావ మరదళ్ళ శృంగార గేయాలు, హాస్య గేయాలు, భక్తి గేయాలు, పల్లెపడుచు పాటలు, రేల రేలా, ఓలియా ఓలియా, ఓ లచ్చా గుమ్మాడి, సారంగ దరియా, ఇలా వందల్లో పాటలు జానపద సాహిత్య సంపదనుండి గ్రహించబడినవే. కొన్ని జానపద గేయాలు యథాతథంగా సినిమాలలో ప్రవేశిస్తే, కొన్ని జానపద గేయాలు మటుకు సంధర్భ, సన్నివేశానుసారం రూపాం తరం చెందినా తమ ఉనికిని మాత్రం పోగొట్టుకోకుండా కనిపిస్తాయి. ఇలాంటివి విన్నప్పుడు సినీకవులు ఇంత అద్భుతంగా

ఎలారాసారా అనిపించేలా ఉంటాయి కానీ తరచి చూస్తే కొన్ని పాటల మాతృకలు, జాడలు, బాణీలు, పదాలు జానపద గేయాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. చలనచిత్ర పరిశ్రమకు నాంది జానపద సాహిత్యమే. ఆనాటి మూకీ నుండి ఇప్పటి సంబాషణల వరకు జానపద గేయాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఏడాదిలో 20 సినిమాలు విడుదలైతే సుమారుగా 15 సినిమాలలో సామాజిక మూలాలైన పల్లెల యాస నుంచి వస్తున్న ఈ పాటలను దర్శకులు తమ సినిమాల్లో ప్రదర్శింపజేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి పాటలే ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో కొత్త పరంపరను సృష్టిస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ మధ్యకాలంలో అనుకోని రీతిలో యూ ట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల్లో కొత్త రికార్డులను సొంతం చేసుకుంటున్నాయి.

నందమూరి తారకరామారావు, అక్కినేని నాగేశ్వరరావు, శోభన్ బాబు, కాంతారావు, కృష్ణ మొదలగు నటుల చలనచిత్రాల్లో అనేక జానపద గేయాలను ఉపయోగించు కున్నారు. అయితే జానపద మాద్యమంలోనే ఉన్నా, ఆధునిక సంగీతం పరికరాల హోరులో అచ్చ దనాన్ని కోల్పోయినట్లుగా గమనించవచ్చు. ఈ మధ్య కాలంలో విడుదలైన చలనచిత్రాల్లోని మరికొన్ని జానపద అనువర్తన సాహిత్య ప్రక్రియలను ఉదాహరణకు ఇక్కడ తెలియజేస్తున్నాను. సామాజిక మాధ్యమాల్లో లవ్ స్టోరి చలనచిత్రంలో వచ్చిన 'సారంగ దరియా' పాట వీక్షణల్లో ప్రదమస్థానంలో ఉంది. శ్రీకారం చిత్రంలోని 'వస్తానంటివో పోతానంటివో' పాట, పలాస చిత్రంలో ఉత్తరాంధ్ర జానపద గేయాలనుండి సేకరించబడిన 'నక్కిలీసు గొలుసు', 'బావొచ్చాడు లక్కా బావొచ్చాడు' పాట యూ ట్యూబ్‌లో రికార్డులు సృష్టించాయి. అల వైకుంఠ పురములో చిత్రంలోని 'సిత్తరాల సిరపడు' ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. కృష్ణార్జున యుద్ధం చిత్రంలోని 'దారి చూడు దమ్మూ చూడు మామ' అంటూ వచ్చిన చిత్తూరు జిల్లా జానపద గేయం తెలుగువారందరిని ఉర్రూత లూగించింది. బ్రహ్మోత్సవం సినిమాలోనూ 'నాయుడో రింటికాడ' అంటూ సాగే జానపదగేయం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. మగధీర చిత్రంలోని జానపదం 'ఏం పిల్లడో ఎల్దామొస్తవా' అంటూ సాగే జానపదం అప్పట్లో చర్చనీయాంశంగా మారినా ప్రేక్షకులకు కనువిందు చేసింది. రాజా ది గ్రేట్ చిత్రంలోని జానపద గేయం 'గున్నాగున్నా మామిడి' సినిమా హాలులోనే కేరింతలు కొట్టించింది. అనుభవమున్న, జానపద గీతాల రుచినెరిగిన సంగీత దర్శకులు జానపద గాయకులతోనే పాడిస్తూ వాటి ప్రత్యేకతను చాటుతున్నారు. ఒకరకంగా జానపద గాయకులను, గ్రామీణ కళాకారులను సినిమాల ద్వారా పరిచయం చేయడంవల్ల ప్రేక్షకాదరణ, గుర్తింపు పొందు తున్నారు.

దృశ్య మాధ్యమంలోకి జానపద కళలు :

గ్రామీణ జీవితంలో పుట్టి పెరిగి ప్రకృతి నుండి సమాజానికి అవసరమైన సాధన సంపత్తిని ఉత్పత్తి చేయడంలో, వ్యవస్థీకరించుకున్న పద్ధతుల్ని అనుసరిస్తూ వ్యక్తిగత నైపుణ్యంతో మెరుగులు దిద్దడమే కళ. ప్రాచీన కాలం నుండి సంప్రదాయాలను, ఆచారాలను అంటి పెట్టుకొని సమాజ విజ్ఞాన వినోద ప్రభోదాత్మక విషయా లను ఆలోచింపజేస్తూ అవసరాలకనుగుణంగా ఉత్పన్న మయ్యి నృత్య రూపంలో జానపదులచే ప్రదర్శించ బడినవే జానపద ప్రదర్శన కళలు. మానవుడు తన జీవితానికి కారణభూతమైన దైవశక్తిని ప్రాచీన కాలం నుండి ఆరాధిస్తూ దైవాత్మలను, తన మనస్సును నెమ్మది పరుచుకున్నాడు. ఈవిధంగా దేవతారాధన క్రమంలో పుట్టిన పాట, నృత్యంతో తనలోని అసాధారణ ప్రతిభను వ్యక్తపరుస్తూ, అర్థవంతమైన నేపథ్యం కలిగిన కళగా మార్చి సామాజిక వినోదం కోసం, జీవనాధారంగానూ మార్చుకున్నాడు. వీటినే జానపదుల కళలు అంటారు. ఈ కళల్లో అభినయ ప్రధానమైనవి, గేయ ప్రధానమైనవి, వాద్యప్రధానమైనవి, సంగీత ప్రధానమైనవిగా ఉన్నాయి. జానపద కళలు మానవుడు భౌతికంగా జీవించడానికి

గాలి, నీరు, వెలుతురు, ఆహారం ఎలా అవసరమో సంగీతం, సాహిత్యం, కళ అనేవి కూడా అతడు మానసికంగా, ఉల్లాసంగా జీవించడానికి అంతే అవసరమయ్యాయి. జానపద ప్రదర్శన కళలను గమనిస్తే జానపద నృత్యం, జానపద సంగీతం, వీధినాటకం, తోలుబొమ్మలాట, బుర్రకథ, యక్షగానం, జముకుల కథ, పిచ్చుకుంటుల కథ, పగటి వేషాలు, బయలాట, కోలాటం ఇలా ఎన్నో వందలాది కళారూపాలు పల్లె ప్రజలకు విజ్ఞానాన్ని, వినోదాన్ని కలిగించేవెన్నో ఉన్నాయి. మనిషియొక్క అనుభూతులకూ, మానసిక చైతన్యానికి, విజ్ఞాన వినోదాలకూ అనందోత్సాహాలకూ ప్రతీకలైన జానపద కళలు, కథాగేయాలు మొదలగు ప్రక్రియలపై సాంకేతికత తీవ్ర ప్రభావాన్ని చూపింది.

సాంకేతికత అనగానే మనకు గుర్తుకొచ్చేది రేడియో, టెలివిజన్, సినిమా, మొబైల్ ఫోన్ మొదలగు సాంకేతిక పరికల్పనలు. జానపద ప్రక్రియలపై టెలివిజన్, సినిమా, సామాజిక మాధ్యమాల ప్రభావం ఏవిధంగా ఉందంటే ఈ రోజు మొబైలు ఫోను లేని మనిషి, టెలివిజన్ లేని ఇల్లు, సినిమా హాలు లేని ఊరు లేదు అంటే ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. ఈ ప్రభావంతో సినిమా అన్నది ఎంతగా వ్యాపించింది అంటే ఎప్పుడో నెలకో రెండు నెలలకో ఒక రోజున పట్టణానికి పోయి సినిమా చూసిన గ్రామీణుడికి సినిమా చూడడం అన్నది దాని ద్వారా వినోదాన్ని పొందడం అన్నది ఈ రోజున నిత్యజీవితంలో ఒక భాగం అయింది. ఇక సీరియళ్ళ సంగతి చెప్పనే అక్కరలేదు. గ్రామీణ ప్రజలను బాగా ఆకర్షించిన ప్రక్రియగా వివిధ ఛానళ్ళలో ప్రసారం అయ్యే రోజువారీ సీరియళ్ళు ఈ రోజు ప్రజలను ముఖ్యంగా మహిళలను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ పరిణామం సామాజిక జీవితంపైన, జానపద ప్రక్రియలపైన తీవ్రంగా ఉంది. ఈ టీవీ ఛానళ్ళ ప్రక్రియ. ఈ సాంకేతిక మహమ్మారికి ముందు పొలంలో అలసిపోయి ఇంటికి వచ్చిన వ్యక్తికి, పగలంతా రకరకాల వృత్తులు నిర్వహించిన వ్యక్తికి ప్రతిరోజూ కాకపోయినా కొన్ని రోజులైనా జానపద కళలు వినోదాన్ని కల్పించేవి. జానపద కళలు ప్రదర్శించడానికి కొంత సమయం ఉండేది. వృత్తి కళాకారులు కాకపోయినా గ్రామీణులు తమకు తాము తమకు వచ్చిన జానపద కళలను ప్రదర్శించుకునేవారు. రాత్రిపూట నలుగురు ఒక చోటికి చేరడం సామూహికంగా కొన్ని జానపద కార్యక్రమాలు నిర్వహించడం జరిగేది. ఇప్పుడు ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ తీరిక సమయం అంతా ప్రజలు టీవీలు, సినిమాలు, మొబైల్ ఫోన్ చూడడానికి వాడుకుంటున్నారు. టీవీ ఆకర్షణనుండి అందులో వచ్చే అత్యంత జనరంజక కార్యక్రమాలను వదిలి బయటికి వచ్చి జానపద కళలను చూడడానికి వచ్చే గ్రామీణులు కనిపించడం అరుదు అయింది. జానపద కళల ప్రదర్శనలు లేకుండానే ఇది చేయడం ఒక ఎత్తు అయితే ఉన్నకొద్దిపాటి ప్రదర్శనలలో కూడా ఆధునిక నాగరికత ప్రవేశించి ప్రదర్శన రీతిలో కూడా చాలా మార్పులు తెచ్చింది. జానపద ప్రదర్శనలో వేష, భూషణాలలో, రీతిలో చాలా మార్పులు రావడానికి ఈ సామాజిక పరిణామం ఒక కారణం అయింది. ఇతర జానపద సాహిత్య ప్రక్రియలపైన కూడా టీవీ ప్రభావం చాలా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న పిల్లలు కూడా పోగో ఛానళ్ళు, కార్టూన్ నెట్ వర్కు చూసి ఆనందించే పరిస్థితి ఉంది.

సాంకేతిక ప్రభావం వల్ల జానపద కథలు సీరియల్ ద్వారా, ఇతర కార్యక్రమం ద్వారా జానపదులు కాకుండా నటీనటుల ప్రదర్శనలతో అందుబాటులోనికి వచ్చాయి. ఇది వృత్తి కళాకారులపై, వారి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపించాయి. అయితే జానపద కథ జానపద మాధ్యమంలో కాకుండా ఆధునిక దృశ్య మాధ్యమంలోనికి మారిపోవడాన్ని ఇక్కడ గమనించాలి. ఒక ఛానల్ పంచ తంత్ర కథలను బొమ్మలాట రూపంలో చాలా భాషల్లో ప్రసారం చేసి దేశ దేశాల ప్రజలకు అందుబాటులోనికి తెచ్చి చాలా విజయవంతం అయింది. ఇటువంటి

బొమ్మలాటలను నేపథ్యంగా తీసుకొని కథా రచయితలు అనువర్తింప జేసుకున్నారు. అప్పటి నుండి చాలా జానపద కళలు అనువర్తన జానపద కళలుగా మారిపోయి దృశ్య మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. ఉదాహరణకు బొమ్మలాటనే నేపథ్యంగా తీసుకొని దానిలో ఆధునిక కాలానికి అందుబాటులో ఉన్న మార్పులు అన్నీ చేసి వినూత్నమైన బొమ్మలాటగా దాన్ని మార్చింది. అంటే ఒక జానపద కళ తన నిజమైన రూపాన్ని టీవీ, సినిమా కారణంగా ఆధునిక రూపాన్ని సంతరించుకుంది. ఇలాగే పంచతంత్ర కథలు అనే జానపద కథా మాధ్యమం, క్వచిత్తుగా మౌఖిక మాధ్యమంలో ఉన్న ఈ కథలు దృశ్య మాధ్యమంలోనికి ప్రవేశించడం ఒక పరిణామం.

ఇక ప్రస్తుత సందర్భంలో మరికొన్ని ప్రభావాలు, పరిణామాలు కూడా జానపద కళలపై ఉన్నాయి. రాజకీయ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో జానపద సాహిత్య కళాప్రక్రియలు విరివిగా వినియోగంలోనికి వచ్చాయి. వ్యక్తులు, సంస్థలు జానపద కళలను వారికి అనుకూలంగా బాగా అనువర్తనం చేసుకొని ప్రదర్శిస్తున్నాయి. రాజకీయ పార్టీలు జానపద ప్రదర్శన కళలను తమ సామాజిక రాజకీయ అవసరాలకు అనువర్తనం చేసి వినియోగించుకోవడం. స్వాతంత్ర్యానికి ముందు కాలం నుండే వీటి వినియోగం ఉంది. ప్రజానాట్య మండలి ఇతర సంస్థలు, వ్యక్తులు, పార్టీలు జానపద కళలను బాగా వినియోగించుకున్నాయి. వివిధ సామాజిక ఉద్యమాలలో కూడా పాట, నృత్యం, నాటకం ఉపయోగపడ్డాయి. ఈవిధంగా జానపద కళల ప్రక్రియల అనువర్తన ప్రక్రియ ఇప్పటికీ కొనసాగుతూ వస్తూ ఉంది. పాట, బుర్రకథ, ఒగ్గుకథ, వీధినాటకం ప్రక్రియలు ఈ రోజు కూడా అనువర్తన ప్రక్రియలో చాలా వినియోగంలో ఉన్నాయి. విప్లవ గేయకారులు, ప్రదర్శన కారులు అయిన గద్దర్, వంగపండు ప్రసాదరావు వంటి కళాకారులు, ప్రజా కవులు, గాయకులు సృష్టించిన పాటల సాహిత్యం అంతా కూడా అనువర్తన జానపద సాహిత్యమే అవుతుంది. వారి కళారూపం కూడా అనువర్తన జానపద కళారూపం అవవుతుంది. వీరు ప్రత్యక్షంగా కొన్ని జానపద గేయాలను తీసుకొని వాటి భాషను, బాణిని గ్రహించి అదే పద్ధతిలో వారికి కావలసిన సామాజిక వస్తువును గ్రహించి కొత్త పాటలను సృష్టించుకుంటున్నారు.

తెలుగు చలనచిత్రాల్లో జానపద కళారూపాలు :

వర్తమాన సందర్భంలో అంటే ఆధునిక నాగరికతలో జానపద సంప్రదాయాలలో అసలు జానపద విజ్ఞానం, అనువర్తిత జానపదం, సార్వత్రిక జానపదం అని మూడు రకాలుగా కనిపిస్తుంది. సంగీతం, తాళం, లయ, నృత్యం, అభినయం, ఆహార్యం, వాయిద్యం, లయబద్ధమైన కలయికా, క్రమశిక్షణ కలిగిన జానపద కళలు, కళారూపాలను అన్ని భాషల్లోని చలనచిత్రాల్లో ఉపయోగించుకున్నారు. మరాఠి, భోజ్పురి, తమిళ, మళయాల చలనచిత్రాల్లో 90% జానపద ప్రక్రియల ఉపయోగాన్ని చూడవచ్చు. జానపద నృత్యాలను, వస్త్రధారణను, వేషధారణను అనుకరిస్తూ ఎన్నో పాటలున్నాయి, గేయ గాథల ఆధారంగా నిర్మించిన చిత్రాలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి. జానపద ప్రదర్శనా కళలు, కథలు, గేయగాథలు పిల్లల్ని, పెద్దల్ని అలరించడంలో వీటి పాత్ర విశిష్టమైనది. మంత్ర తంత్రాలు, పేదరాశిపెద్దమ్మలు, వింతమనుషులు, విచిత్ర వస్తువులు ఇలా ఎన్నో అద్భుతాలని తమలో నింపుకున్న ఈ కథలు ప్రేక్షకులను అద్భుత లోకాల్లో విహరింపజేస్తాయి. కథలోని సన్నివేశాలను, విశేషాలను వందల చలనచిత్రాలుగా అనువర్తించి, తెరకెక్కించి దర్శకులుగా గొప్ప గుర్తింపు పొందినవారెందరో ఉన్నారు. మంత్రాలూ, మంత్రాంగాలు, పరకాయ ప్రవేశాలు, గుర్రపు స్వారీలు, కత్తి ఫైటింగులు, వింత పక్షులు, జంతువులు, పురైలు అస్థిపంజరాలు మౌఖిక ప్రచారంలో ఉన్న కథలకు ప్రాణం పోసి ఒక రూపాన్నిచ్చి, చలనచిత్రాలుగా మలచిన వాటిని చూస్తుంటే ఓ కొత్తలోకం ఉండేదేమో అన్నట్టుంటుంది. అత్యంత ప్రజాదరణ పొందిన బాలనాగమ్మ కథ, సన్యాసమ్మ కథ, పల్నాటి వీర చరిత్ర, కాటమరాజుకథ మొదలగునవన్నీ జానపదుల మౌఖిక సాహిత్య జ్ఞాన

నంపదలు. అంతేకాకుండా జానపద కథలు, కథాగేయాలు, ఇతర ప్రక్రియల ఆధారంగా వచ్చిన తెలుగు సినిమాలు ఈవిధంగా ఉన్నాయి. అగ్గివీరుడు, ఆలిబాబా 40 మంది దొంగలు, గండికోట రహస్యం, జగదేక వీరుడు అతిలోక సుందరి, మాయాబజార్, రామాయణం, మహాభారతం, సింహబలుడు, పరమానందయ్య శిష్యుల కథ, పాతాళభైరవి కథలు, భైరవ ద్వీపం, యమలీల, ఈగ మొదలగు చిత్రాలన్నీ జానపద కథల్లోని వస్తువు ఆధారంగా చిత్రీకరణలో ఒకఅక పాత్రగా తీసుకొని విశేష ఆధరణపొందిన చలనచిత్రాలనెన్నో జానపద కథలు, ఇతిహాసాలు, ప్రదర్శనా కళల ఆధారంగా నిర్మించారు.

తెలుగు రాష్ట్రాల్లో జాతరలు, ఉత్సవాలు, పండుగల సందర్భంగా ప్రదర్శించే జానపద ప్రదర్శన కళలు, ఆటలు, బతుకమ్మ పాటలు, నృత్యం, ఉట్టికొట్టుట, బోనాల నృత్యం, గిరిజన నృత్యాలు, కోలాటం, వీధి నాటకం ఇటువంటి ప్రక్రియలన్నింటినీ దర్శకులు, డాన్సు మాస్టర్లు ఉపయోగించుకుంటున్నారు. తమిళ చలన చిత్రాల్లో నయ్యాండి నృత్యం, తెలుగు రంగస్థలం చలన చిత్రంలో తప్పెటగుల్లు కళాకారులు, గిరిజన నృత్యాలు, వేషభూషణలను అనుకరణ వందల తెలుగు చలన చిత్రాల్లో చూడవచ్చు. జాతరలలో ఫైటు, పాట, ప్రేమ సన్నివేశాలు, గ్రామీణ వాతావరణం, పండుగలు, ఉత్సవాలు సినిమా కథకు కేంద్రబిందువుగా వచ్చిన చలన చిత్రాలున్నాయి. ఈవిధంగా ప్రపంచీకరణ ప్రభావంతో మానవ జీవనంలో ఎన్నో మార్పులు సంభవించాయి. తద్వారా మనిషి జీవన శైలిలో, తన అలవాట్లలో విప్లవాత్మకమైన ప్రభావం చోటు చేసుకుంది. పగలంతా అడవుల్లో, పొలం పనుల్లో, కుటుంబ పోషణలో శ్రమించిన మనిషి తన శ్రమను మరిచిపోయి మానసిక ఉల్లాసాన్ని పొందేందుకు రాత్రివేళల్లో గ్రామంలో ప్రదర్శించే జాన పద కళలకు ప్రాధాన్యతమివ్వడం ప్రాచీన కాలం నుండి సంతరించుకున్న అలవాటు. ఈ క్రమంలో సాంకేతికంగా అభివద్ధి జరిగి మానవ జీవన శైలిలో, అలవాట్లలో మార్పు చోటు చేసుకుంది. దాంతో సాంకేతికతకు పెద్దపీట వేయడంతో సినిమా, టీవీలు ఆవిర్భవించాయి. కొత్తదనంతో ఆకట్టుకోవడంతో జానపద కళారూపాలకు ప్రజల నుంచి ప్రాధాన్యత కొరవడకుండా సినిమా కథ రచయితలు, నృత్య దర్శకులు, సినిమా దర్శకులు జానపద కళారూపాలకు ప్రాధాన్యతనిచ్చి కొంత ఆదరణకు, గుర్తింపుకు పరోక్షంగా కారకులయ్యారని చెప్పవచ్చు.

శతాబ్దాలుగా రాజులుపోయినా, రాజ్యాలు మారినా, జానపద కళలు మాత్రం ప్రజాహృదయాలలో అలాగే నిలిచి ఉండటానికి కారణం సామాజిక దృశ్య మాధ్యమాలలో ప్రసారమౌతుండటం. కానీ అసలైన జానపద కళాకారులకు జీవనాధారం లేకుండాపోయింది. వెనుకటి రోజుల్లో ఎన్ని ఆటుపోటులు వచ్చినా జానపద కళలను, కళాకారులను ప్రజలు పోషించారు, కన్నబిడ్డలుగా చూసుకున్నారు. నాటకం, సినిమా, రేడియో, టెలివిజన్ లాంటి ఆధునిక సాంకేతిక ప్రక్రియలు రావడంతో ఈనాడు వాటివల్ల కళలపై మోజు పెరిగింది కానీ కళాకారులను పోషించే వారు తగ్గిపోయారు. దృశ్యమాధ్యమాల్లోకి ప్రవేశించిన కళారూపాలపై ఉన్న ఆసక్తి నిజమైన కళాకారుల నుండి వినడానికి, చూడటానికి కనిపించడంలేదు. తప్పని పరిస్థితుల్లో కడుపుకోసం ఆ కళలనే పట్టుకుని దేశసంచారులుగా తిరుగుతూ అక్కడక్కడ కళా ప్రదర్శనలను ప్రదర్సిస్తూ చాలీచాలని ఆదాయలతో కడుపు నింపుకుంటూ జీవిస్తున్నారు. ఎన్నో కళా రూపాలు చితికి జీర్ణమై కాలగర్భంలో కలిసిపోయి వాటి స్వరూప స్వభావాలు ఎలా వుంటాయో కూడ తెలియకుండా శిధిలమై పోతున్న సమయంలో కొత్తగా రూపాంతరం చెంది వెండితెరలపై, బుల్లి తెరలపై, సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. ఏదేమైనా జానపద కళాకారుల సమిష్టి బృందాలు, సమిష్టి ప్రదర్శనలు నాశనమై వ్యక్తిగత పాత్రలుగా, చిల్లర వేషాలుగా మిగిలిపోయాయి. ఆ వేషాలతో రైళ్ళలో, గ్రామాల్లో బస్టాండుల్లో బిచ్చమెత్తుకుంటూ జీవిస్తున్న పరిస్థితులు దృశ్యవిదారకం.

ఆధారగ్రంథాలు:

1. ఆర్వీ.ఎస్. సుందరం.1983. ఆంధ్రుల జానపద విజ్ఞానం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణలు, హైద్రాబాద్.
2. జి.ఎస్. మోహన్, 2001. జానపద విజ్ఞానధ్యయనం, శ్రీనివాస పబ్లికేషన్స్, బెంగళూరు.
3. చిగిచెర్ల కృష్ణారెడ్డి, 2012, తెలుగు జానపద కళారూపాలు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం, హైదరాబాద్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కొర్రాజుల పటం కథ - చారిత్రక నేపథ్యం

- డా॥. పిట్టా శాంతి
తెలుగు అధ్యాపకురాలు,
గుంటూరు.

- డా॥. పెండ్యాల లావణ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

ఆదివాసీయులు భారతీయ సంస్కృతికీ మూల వాసీయులు. ఆంధ్రప్రదేశ్‌లోనే దాదాపు 33 తెగల ఆదివాసీయులు జీవిస్తున్నారు. 33 తెగల్లోని ఆది వాసీయుల్లో 'తోటి'తెగవారు ఒకరు. 'తోటి' తెగనే 'బిరుదు గోండ్' అని పిలుస్తారు. ఈ తెగవారు ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో జీవిస్తున్నారు. కాలక్రమేణా వీరిలో కొందరు కొర్రాజుల పేరుతో వివిధ ప్రాంతాలకు వలసపోయి జీవిస్తున్నారు. 'తోటి' తెగవాళ్లు గోండ్ల తెగల వాళ్లకి వారసత్వపు పాటలు వినిపించే ఆశ్రిత కులం వారుగా జీవిస్తున్నారు. తోటీలు గోండ్లు జరుపుకునే పండుగలు, కర్మకాండల్లో పాల్గొంటారు. తోటీలు గోండ్ల యొక్క వంశ చరిత్రను గానం చేస్తూ వారిచ్చిన దానాన్ని స్వీకరించి జీవనం సాగిస్తున్నారు.

గోండ్లు, ప్రధానులు, తోటీలు, కోలామ్‌లు అనే గిరిజన తెగలు ఒకేచోట నివశిస్తారు. వీరంతా ఒకే విధమైన సంస్కృతీ సంప్రదాయాలు అనుసరిస్తారు. ముఖ్యంగా 'తోటీ'లు గోండ్ల తెగల ఇళ్ళల్లో జరిగే శుభ, అశుభ కార్య క్రమాలకు కీకిరి, డక్కు, కాలికామ్, ప్రేపేర్ అనే వాయిద్యాల్ని వాయిస్తూ వాళ్ళ చరిత్రను చెప్పడం ఆన వాయితీ. గోండ్లు వాళ్ళ ఇళ్ళల్లో జరిగే ఏ కార్యక్రమానికైనా కథ చెప్పాలంటే అదే ఇంటి పేరుగల తోటి వారే కథలు చెప్పాలి. అలా చెప్పడం హక్కుగాను,ఆచారంగాను భావిస్తారు. కథ చెప్పినందుకు గోండ్లు తోటివాళ్ళకు మేక, దూడ, ఆవు, సొమ్ములు, చనిపోయినవారి ఆభరణాలు, బట్టలు కట్నంగా ఇస్తారు. కట్నం అనగా వీరి భాషలో కానుకలుగా భావించాలి. గోండ్లకు తోటీలకు మధ్య కంచం పొత్తు మాత్రమే ఉంటుంది కాని వివాహ సంబంధాలు ఉండవు.

తోటీలు, కొర్రాజులు, నాయకపోడలు ఎక్కువశాతం పటం కథలు చెప్పుకుంటూ పొట్టపోసుకుంటున్నారు. వీరి పటం కథలకి ఒక ప్రత్యేకత వుంది. ఆంధ్ర దేశంలో జానపద కళా రూపాల్లో కళారూపాలు ఆశ్రిత కళా రూపాలు నూట యాభైకి పైగా ఉన్నట్లు పరిశోధనల వలన తెలుస్తుంది. ప్రదర్శనా విధానాన్ని బట్టి జానపద కళారూపాలు తొమ్మిది రకాలుగా పేర్కొన్నారు. అవి బొమ్మలాట, ఆచార సాంప్రదాయమైన లేదా అనుష్ఠాన కళారూపాలు, వాద్య కళారూపాలు, పటం కథలు, ఇంద్రజాల ప్రదర్శనలు, నృత్యాలు, కథాగాన కళా రూపాలు వేషాలతో కూడిన కళారూపాలు, భజనలు మరికొన్ని ఇతర కళారూపాలను పేర్కొనవచ్చు.

జానపద కళారూపాల్లో ఒకటైన పటం కథలు పదకొండు రకాలుగా ఉన్నాయి. అందులో పద్మశాలి, మాదిగ, మాల, చాకలి, గౌడ, మంగలి, కుమ్మరి, యాదవులు, ముదిరాజు మరియు నాయకపోడు గిరిజన తెగ ఈ కులాలకు సంబంధించిన కుల పురాణాలను చెప్పే ఆశ్రిత కళారూపాలు వరుసగా కూనపులి, డక్కలి, గుర్రం, మాసయ్య, గౌడ జెట్టి, ఏనూటి, అద్దపువారు, కాకి పడిగెల, కొర్రాజులు వీరంతా తమ కుల పురాణాలకు సంబంధించిన ముఖ్యమైన సన్నివేశాలను బొమ్మల రూపంలో వరుసగా ఒక పటంపై చిత్రించి దాని ఆధారంగా కథ చెబుతారు. పటం తయారు చేయటానికి ప్రత్యేకమైన నకాశి కళాకారులున్నారు. నకాశివారు వరంగల్ జిల్లా చేర్యాలలో నివసిస్తున్నారు. ఈ పటాలు నాలుగు అడుగుల వెడల్పుతో ప్రారంభమై ఇరవై అడుగుల పొడవు వరకు పెంచుకుంటారు. అంటే కథలను బట్టి పటం తయారు చేయబడుతుంది. కథను చెప్పేటప్పుడు కథకు

సంబంధించిన బొమ్మలను కర్ర సహాయంతో పటంలో చూపుతూ కథ చెపుతారు.

పటం కథలు అతి ప్రాచీనమైన చరిత్ర వాడుకలో ఉంది. వైదిక వాఙ్మయంలోని యమ పటాల ప్రస్తావన కనిపిస్తుంది. యమ పటాల ద్వారా వైదిక సంస్కృతికి సంబంధించిన ప్రచారం జరుగుతుండేది. బౌద్ధ, జైన మతస్థులు తమ ధర్మ ప్రబోధనలకు, జాతక కథల ప్రచారానికి పటం కథలను ఉపయోగించుకున్నారు. బౌద్ధ, జైన మతాలు తమ బోధనలను ప్రజలు మాట్లాడే భాషల్లోనే ప్రచారం చేయడం వలన సామాన్య పామర జనులకు పటం కథలు ఆకర్షించబడ్డాయి. జైన, బౌద్ధ మతాలు క్షీణించడం వలన జానపదులు తమ కుల పురాణాల ప్రచారానికి పటం కథలను ఎంచుకుని నాటి నుండి ప్రచారంలోకి వచ్చి జనాదరణ పొందాయి.

పటం కథలు యావత్ భారతదేశమంతా కూడా విస్తృత ప్రచారంలో ఉన్నాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా ఈ పటం కథలను ప్రదర్శిస్తున్నారు. బీహార్, బెంగాల్, ఒరిస్సా, కర్ణాటకల్లో పటం కథలను 'పట' చిత్రాలని, మహారాష్ట్రంలో 'పట్'లని, రాజస్థాన్‌లో 'బాబుజీ కాపట్' అని వ్యవహరిస్తున్నారు. భారత దేశంలోనేకాక చైనా, ఇండోనేషియా, నేపాల్, బర్మా, టిబెట్ వంటి విదేశాల్లో కూడా పట చిత్రాల ప్రదర్శిస్తున్నారు. ఈ పటం కథలనే కులవృత్తిగా చేసుకుని జీవిస్తున్న ఆదివాసీ తెగలు ఆంధ్రదేశంలోని తెలంగాణా ప్రాంతంలో అధికసంఖ్యలో ఉన్నారు.

పటం చిత్రాలను తయారు చేసే నకాశి వారు వీరి పూర్వీకులు ఉత్తరదేశం నుండి వచ్చారని, సోమకుల క్షత్రియులని పేర్కొంటారు. వీరు పటాలను చిత్రించే శైలి మాచర్ల వీరభద్ర స్వామి దేవాలయంపై కప్పులోని చిత్రాలను పోలి ఉందని ప్రముఖ చిత్రకారుడు కొండపల్లి శేషగిరిరావు అభిప్రాయపడ్డారు. ఈ వీరభద్ర స్వామి ఆలయం కాకతీయుల కాలంనాటిది కావున పటం కథలోని చిత్రకళ మధ్యయుగం నాటిదని తెలుస్తుంది.

పటం చిత్రాల తయారీ విధానం :

పటం కథల కళాకారులు పటం కథల్లో ఏ కథలు జనాదరణ పొందుతున్నాయో గ్రహించి వాటినే పటంపై చిత్రించుకుంటారు. ముందుగా పట చిత్రాలు వేసే నకాశి వారిని కలిసి వారికి కథను వివరిస్తారు. ఆయా కథకు తగ్గట్టుగా నకాశి వారు పట చిత్రాలను వేస్తారు. పటం తయారు చేయటానికి పాడవైన తెల్లటి నూలు గుడ్డను తీసుకుని దానిని చదునుగా ఉన్న నేలపై పరుస్తారు. చింతగింజల అంబలి, గంజిని కలిపి మిశ్రమాన్ని తయారు చేసి దానికి వెడల్పయిన కుంచెతోగాని, గుడ్డతోగాని నూలుగుడ్డపైన సమంగా పూస్తారు. నూలుగుడ్డ ఎండి పోయిన తర్వాత బొగ్గుతో కళాకారులు చెప్పిన కథాంశాలకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరిస్తారు. బొగ్గుతో బొమ్మల అచ్చులను చిత్రించి వాటిని రకరకాల రంగులతో అలంకరిస్తారు. స్ఫటికరాళ్ళు, మసి, సుద్దపొడి, పిడకల బొగ్గు, తడికెచెట్టు, బంకలతో రంగులను తయారు చేసుకుని బొమ్మలకు వేస్తారు. చిత్రాల్లో నీలం, నలుపు, తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు పచ్చ రంగులను వాడతారు. పటం చిత్రాలను తయారు చేయటానికి నెలరోజులపైన పడుతుంది. నెలరోజులపాటు పటం కళాకారులు నకాశి వారి దగ్గరే ఉండి మరి పటం వేయించుకుంటారు. ఒక్కొక్క పటం పొడవు పదిమూరల నుండి పదిహేను మూరలు, వెడల్పు నాలుగు మూరలు ఉంటుంది. పటం తయారైన తర్వాత మంచిరోజు చూసుకుని పటాన్ని తీసుకెళతారు. పటం తయారు చేసినందుకు పదివేల నుండి పదిహేను వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది.

పటం కథలు ప్రదర్శనకు అందుబాటులో ఉన్న కళారూపాల్లో డక్కలి పటం కథ, మాసయ్య పటం కథ, గుఱ్ఱం పటం కథ, గౌడజెట్టి పటం కథ, ఏనూటి పటం కథ, అద్దం సింగులు పటం కథ, పెక్కర్ల పటం కథ, తెలచీర పటం కథ, కాకి పడిగెల పటం కథ, కూనపులి పటం కథ, పూజారి పటం కథ, కొర్రాజుల పటం కథ

(తోటి) మొదలైనవి చెప్పుకోవచ్చు. ఈ పటం కథలన్నీ వరుసగా మాదిగ, మాల, చాకలి, గౌడ, మంగలి, కుమ్మరి, యాదవ, ముదిరాజ్, పద్మశాలి, నాయక్‌పోడ్ కులాలకు సంబంధించిన కుల పురాణాలను కథాగాన పద్ధతిలో ప్రదర్శిస్తారు.

కొర్రాజులకి మూల పురుషుడైన కొర్రాజు రామ చంద్రయ్యకు సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు పటం ఇచ్చాడు. ఆ పటంపై పద్మనాయకుల వృత్తాంతం బొమ్మలు కథల రూపంలో చెప్పుకుంటూ త్యాగం చేసుకుంటూ జీవించమని వరం ఇచ్చారు. నాటి నుండి కథలను చెప్పుకుంటూ జీవిస్తున్నారు. స్థూలంగా కథను పరిశీలించినట్లయితే కొర్రాజులు అనగా 'కొర్రి' (అగ్ని) నుండి పుట్టినవారని అర్థం. కొర్రాజులు చెప్పే పద్మ నాయకుల వృత్తాంతం ప్రకారం శ్రీ మహా విష్ణువు శ్రీకృష్ణుని అవతారమెత్తినప్పుడు శ్రీ సాంబవుని పట్టణంలోని వెండి గుడిలో లక్ష్మీదేవి అవతరించింది. ఒకరోజు చెరువు దగ్గరకు వెళ్ళినప్పుడు ఆమె ఒంటిమీద ఉన్న చెమట బిందువులు చెరువు వికసించిన పద్మంపై పడి ఐదుగురు పద్మనాయకులు జన్మించారు. వీరందరిని పెంచి పోషించి లక్ష్మీదేవి సాంబవుని పట్టణానికి ఐదుగురుని రాజులను చేసింది. పద్మ నాయకులలో మొదటి వాడిపేరు పద్మ నాయకుడు. రెండవ వాడిపేరు భీమనాయకుడు, మూడవవాడి పేరు రామానాయకుడు, నాలుగవ వాడిపేరు సూర్యనాయకుడు, ఐదవవాడి పేరు చంద్రనాయకుడు, ఐదుగురు సాంబవుని పట్టణాన్ని పరిపాలిస్తూ లక్ష్మీదేవిని నిత్యం పూజిస్తూ శాఖాహారులుగా జీవించారు. లక్ష్మీదేవి యుక్తవయస్సు వచ్చిన పద్మ నాయకులకు పెళ్ళి చేయాలని సంకల్పించి తన చెల్లెలైన గంగాదేవి దగ్గరకు వెళ్ళి వరాలు కోరుకొమ్మని పంపిస్తుంది.

గంగాదేవి దగ్గరకు వెళ్ళి పద్మ నాయకులందరు ప్రార్థిస్తున్న సమయంలో గంగాదేవి మహిమ వలన ఐదుగురు ఆడపిల్లలు ఉద్భవించారు. వారికి పద్మ నాయకమ్మ, భీమ నాయకమ్మ, రామ నాయకమ్మ సూర్యనాయకమ్మ, చంద్రనాయకమ్మ అని నామకరణం చేసి అక్క దగ్గరకు అందరిని పంపిస్తుంది. పద్మ నాయకులు గంగాదేవి ప్రసాదించిన ఐదుగురు కన్యలను వివాహం చేసుకుని జీవిస్తుంటారు.

ప్రతిరోజు ఐదు జంటలు లక్ష్మీదేవిని ఆరాధిస్తు సుఖంగా జీవించసాగారు. పాండురాజు ఒకరోజు శిస్తు వసూలు చేయడానికి సాంబవుని పట్టణానికి వచ్చి పద్మ నాయకుల్ని శిస్తు చెల్లించమని అడుగుతారు. పద్మ నాయకులు పాండురాజుతో మా దగ్గర సొమ్ముతో లక్ష్మీదేవికి గుళ్ళు గోపురాలు కట్టించాము. ఇప్పుడు మా దగ్గర సొమ్ములేదు. మీకు శిస్తు కట్టే పరిస్థితిలో లేము అని చెప్పి పాండురాజును పూలమాలతో గౌరవిస్తారు. పద్మ నాయకుల అతిథి సత్కారాలను స్వీకరించి వారి ప్రార్థనను అంగీకరించి పాండురాజు మీ ఇలవేల్పు లక్ష్మీదేవిని నాకు దానంగా ఇమ్మని అడుగుతాడు. లక్ష్మీదేవి బాలిక రూపదాల్చగా పద్మనాయకులు ఆ బాలికను పాండురాజు చేతిలో పెడతారు. పాండురాజుతో వెళ్ళిపోతున్న లక్ష్మీదేవి 'పద్మ నాయకులారా! నేను మిమ్మల్ని విడిచి వెళ్ళిపోతున్నాను. మీరు నాకు ప్రతిరోజు పూజలు చేస్తూ మధుమాంసాలకు దూరంగా ఉంటూ జీవించండి అని చెప్పి వెళ్ళిపోతుంది.

లక్ష్మీదేవి చెప్పిన ప్రకారం పద్మనాయకులు తమ భార్యలతో కలిసి నిష్ఠగా పూజలు చేస్తుండేవారు. అయితే ఒకరోజు రెండవ వాడైన భీమా నాయకుడు, మూడవ వాడైన రామా నాయకుడు, నాలుగవ వాడు సూర్య నాయకుడు వీళ్ళ ముగ్గురు లక్ష్మీదేవి ఆజ్ఞను ధిక్కరించి అడవికి వెళ్ళి పంది, ఉడుము, కుందేలు మాంసాలను తిని ఇంటికి వస్తారు. పద్మ నాయకుడికి విషయం తెలిసి కోపంతో భీమనాయకుడిని కోయగాను, రామా నాయకుడికి యానాదిగాను, సూర్య నాయకుడికి చెంచుగాను జీవించమని శపిస్తాడు. తమ్ముళ్ళు చేసిన తప్పుకు బాధపడి పద్మనాయకుడు తీవ్ర మనోవేదనకు గురై

అగ్నిగుండం ఏర్పాటు చేసుకుని ఆత్మ త్యాగానికి సిద్ధపడతాడు. అగ్నిగుండంలో పద్మనాయకుని చెమట బిందువు అగ్గిలో పడి అందులోంచి కొర్ర (అగ్ని) రాజుకుంటూ కొర్రాజు అనేవాడు ఉద్భవించాడు. కొర్రాజు పద్మనాయకుడిని చూసి నమస్కరిస్తూ నేను ఏ విధంగా జీవించాలని అడుగుతాడు. పద్మనాయకుడు కొర్రాజుతో నువ్వు నా చెమట బిందువు వలన పుట్టినవాడివి నా ఆడబిడ్డవు అని అతడిని ఆదరించి కొర్రాజుల రామ చంద్రయ్య అని నామకరణం చేస్తాడు. నాటినుండి కొర్రాజుల రామచంద్రయ్య పద్మనాయకుడిలానే లక్ష్మీదేవి పూజచేస్తూ జీవించసాగాడు.

పాండురాజు కొలువులో ఉన్న లక్ష్మీదేవికి, శ్రీ కృష్ణుడికి వివాహం నిశ్చయిస్తారు. వీరి వివాహానికి పద్మనాయకుడు, నాలుగవ వాడైన చంద్రనాయకుడు, కొర్రాజు రామ చంద్రయ్యలు వెళ్తారు. వివాహానంతరం శ్రీకృష్ణుడు పారుటాకులు తెప్పించి దానిమీద దేవతల బొమ్మలు పటంగా వేయించి కొర్రాజు రామచంద్రయ్య చేతికి ఇచ్చి లక్ష్మీదేవి గుడిలో పూజలు చేస్తూ, పద్మనాయకుల కుల పురాణాన్ని చెప్పి త్యాగం తీసుకుని జీవించమని వర మిచ్చాడు. ఈ విధంగా నాటినుండి నాయపోడు (పద్మ నాయకులు) గిరిజనులకు ఆశ్రితులుగా ఉం టున్నారు. నాయపోడు కులదేవతలకు సంబంధించిన పద్మనాయక వృత్తాంతం పటం కథ చెబుతారు కాబట్టి వీరిని కొర్రాజుల వారని, మిగతా సమయంలో పాండవుల కథలు (మహా భారత కథలు) చెపుతారు కాబట్టి తోటి (పాండవుల) వారని పేర్కొంటారు. వీరి కులం తోటి గిరిజన తెగ కావడంతో 'తోటి' వాళ్ళ పేర్లతోనే పిలుస్తారు.

ముగింపు :

ఈ విధంగా పటం కథలు జానపద, గిరిజన సాహిత్యాలలో ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

ఆధార గ్రంథాలు :

1. జానపద కళోత్సవాలు, నల్లకొండ, యన్. భక్తవత్సలరెడ్డి.
2. పటం కథ, మడేలు పురాణం, డా॥. రావి ప్రేమలత, రాష్ట్రస్థాయి జానపద కళోత్సవాలు, నల్లకొండ.
3. జానపద సాహిత్యం - కొర్రాజుల సంస్కృతి, డా॥. శ్రీమంతుల దామోదర్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Understanding Cultural Poetics in *Pedigree*

- Aditi Bist
Research Scholar, Gurukul Kangri
(Deemed to be university),
Haridwar, Uttarakhand.

- Dr. Hemalatha K
Dept of English, Gurukul Kangri
(Deemed to be university),
Haridwar, Uttarakhand.

Abstract :

Stephen Jay Greenblatt is an American historicist and literary critic and one of the pioneers of understanding of the cultural milieu. He gave the term Cultural Poetics in the 1980s, moving away from the term New Historicism and defined it as studying the collective markers of society, the reasons behind its formation and its effects. By addressing this theoretical framework, the paper aims to analyse the merging of the personal with the historical in Patrick Modiano's *Pedigree*. The paper examines the post war Paris, and the cultural connotations of a defragmented society in the light of a defragmented family. The revisitation is nothing but an appeal by the author, to understand the nuances and the effects of the Second World War, both on the society, and its microcosm, the family.

Keywords: Stephen Greenblatt, Cultural Poetics, Patrick Modiano, Memory, New Historicism

Cultural Poetics is defined as 'the study of the collective making of distinct cultural practices and inquiry into the relations among these practices (Nayar, 212). During the late 1980s, Stephen Greenblatt termed this cultural poetics and replaced New Historicism. Poetics, is a theory of literature, where cultural theory is concerned

with the aspect of the study where the background is towards the cultural scenario and the understanding behind the why and how of the circumstances which surround a particular system of practices.

Clifford Geertz uses the term 'thick description' to help understand the method of studying cultures and to be present in the vicinity of the people whose culture one is incorporating. It is this difference in culture and what Matthew Arnold terms as high and low culture that the problems begin. Culture is a powerful tool for survival and nothing but a set of signifying practices. In Matthew Arnold, culture is often associated with class hostility, refinement of oneself and distinction between classes. Sir E.B Tylor in his *Primitive Culture* defines it as being encompassing of knowledge belief, art , morals, law and customs which are not given but gained by being a member of society. T S Eliot further calls culture as becoming the initial point of contact between man and society. He further writes in *Three Senses of Culture* that what is unearthed by archaeologists is not culture but culture patterns. Therefore culture is not acquired but is ordinary and comprises of inheritance also. Whenever any culture differs, the pattern of the society also metamorphose.

Patrick Modiano is a French Nobel prize winner who has extensively written about the memories and the intricacies of the past. He has portrayed it through his art of memory, through which he has been able to depict the socio-cultural aspect of the Occupation period

of France during the Second World War. Thus it would be safe to state him as a historical novelist. In the introduction to *Cultural Poetics and Social Movements Initiated by Literature,* Maryann P. DiEdwardo writes that 'Scholars in cultural poetics consider a literary phenomenon, literary work, writer, school, or style as something based on a specific cultural context, and consequently connect its emergence and development with various social and cultural factors.'(DiEdwardo,1). Patrick Modiano, through the revisiting of the past, has managed to create and bring to life the historical background also. In Pedigree, often considered to be his autobiographical novel,

When one travels in the world of Modiano, all one can think of is the solace he finds in his past, he builds it brick by brick in a manner which makes such a scenario for the reader so that they come across his life as if it's a cinematic experience The novel is autobiographical when he talks about his brother, mother, or the ever absent and dubious identity of his father. Being the product of post World War II society, Modiano's present affects him in ways that are incomprehensible to him, his present is bleak and shaky because his past is so, hence he is in awe of capturing and holding onto his bygone life, if only with the tiniest of detail. Like here as he talks about a cigarette case

I was so sure of it, of its presence, that I usually forgot all about it. Except when I was feeling down. Then I would ponder it from every angle. It was the only object that bore witness to a period of my life I couldn't talk to anyone about, and whose very reality I sometimes doubted. (Modiano, 119)

In his 2015 autobiographical work, *Pedigree*, Modiano assesses the past events in the context of its effect on the socio- cultural times, and especially in the post war generation. Modiano's father was lost in the midst of the cultural dichotomy prevalent in France at a time where the Jews were not only being ostracised but mass murders were being held all over Europe. The undertone of the predicament felt by the Jewish community is predominantly Modiano's theme. Pedigree traces the history of Modiano where he addresses his childhood, his parents lineage and his adulthood till the age of twenty-one. He entwines the history of Paris with his own, and in this process he depicts his own life. 'The city they called "capital of the ruins" had been flattened by bombardments during the Normandy invasion, and many survivors had lost all trace or proof of their identity.'(Modiano, 83) Henceforth *Pedigree* analyses the identity issues also dominant in the Parisian community. Unlike the other historical fictional novels, Pedigree is based on the true facts of Modiano's life, however straying in places to make the narrative lucid and fluid. The novel is replete with recurring names, and events with life continuing with 'no clear sense of why at a given moment you found yourself with certain individuals rather than others' (93)

The practice of hidden identity, and the lack of a source point to where one can go back to find the loss of self and identity hence become the defining cultural practices in the context of the society bearing the after effects of a society gone berserk with the war and its implications. Modiano further asserts, 'Perhaps all those people, whom I met during the 1960s and never

saw again, are still living in a kind of parallel world, impervious to time, with the same faces as back in those days.(Modiano, 108).

Hence the cultural and the social aspects are stated clearly in *Pedigree* and the heightened sense of nostalgia and the merging of the past and present is done through the lens of cultural poetics.

References :

1. Modiano, Patrick, and Mark Polizzotti. *Pedigree: A Memoir*. MacLehose Press, 2015.
2. Nayar, Pramod K. *Contemporary Literary and Cultural Theory: From Structuralism to Ecocriticism*. Pearson India Education Services Pvt Ltd, 2017.
3. Modiano, Patrick, et al. *Suspended Sentences: Three Novellas*. Yale University Press, 2015.
4. DiEdwardo, Maryann P. "Cultural Poetics and Social Movements Initiated by Literature." Accessed 27 Aug. 2022.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 10(1), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Kurt Vonnegut's *Breakfast of Champions* - A Metafictional Study

- ***Ch. Maruthi***, Ph.D Scholar, Department of English, Osmania University, Hyderabad

Abstract :

Metafiction is a prominent technique in writing postmodern literature. Postmodern writers used metafiction as a strategy to write fiction during the second half of the 20th century. Instead of focusing on human nature or reality, it focuses on the art of fiction writing. Hence, readers may conclude that "history" and "reality" are human constructions, and it is impossible to perceive the ultimate truth. Kurt Vonnegut is a prominent postmodern novelist whose works criticize American culture and war. The aim of this article is to examine metafiction in Kurt Vonnegut's *Breakfast of Champions*. Vonnegut's major works use metafiction to question the traditional notions of "history" and "reality."

Key words : Postmodernism, Metafiction, Realism, fiction,self-reflexive novel.

Authors of the Postmodern era mostly believed that there was no reality to reflect or imitate; there was no absolute truth and the universe had no center; consequently, coherence and meaning did not exist in the world nor in a text.

The term 'metafiction' itself was used for the first time in 1970 by the American novelist and critic, William Gass, in his essay *Fiction and the Figures of Life* (1970) (Waugh 2) . As Waugh stated, Gass labeled the novel's self-reflexive tendency as metafiction; fictional writing which " self-consciously and systematically draws attention to its status as an artifact in order to pose questions about the relationship between fiction and reality"(2).

In his critical book *Postmodernism* (2003) Glenn Ward expressed that "novel can be described as 'metafictional' when it wears its artificiality on its sleeve. As defined by Patricia Waugh, a work of this kind knowingly lays bare the conventions of fiction, and draws attention to the language(s) and literary style(s) it uses. In short, it is fiction about fiction" (Ward 37).

As Waugh stated, metafictional work is notable for its language and manner of writing, as well as its subject matter in the book, *Metafiction: The Theory and Practice of Self-Conscious Fiction* (1984), she mentioned *The French Lieutenant's Woman* (1969) by John Fowles as an example of metafiction.

As a form of creative expression, meta-fictional writers adhere to the traditions of fiction in a critical and ironic manner. As Waugh puts it, they aim to "simultaneously create a fiction and to make a statement about the creation of that fiction" (6). Metafiction, like the majority of postmodern elements, has existed for an extended period of time. The literary subgenre is nearly as old as fiction itself. Put it simply, metafiction has always been a part of the tradition of the novel. Patricia Waugh even claims that "metafiction is a tendency or function inherent in all novels" (5). Nevertheless, only in recent writings does this trend become predominant.

In the 1960s, several renowned American writers, such as John Barth, Robert Coover, Thomas Pynchon, and Donald Barthelme, used metafiction in some degree. These authors did

not invent metafiction , but they did develop it to the point that critical responses attempting to explain metafiction evolved. In 1975, writer and literary critic Raymond Federman said, "the main purpose of fiction will now be to show that it is fiction" (8–9). *The Life and Opinions of Tristram Shandy* (1767) by Lawrence Sterne was the first metafictional novel. Sterne departs greatly from the novel-writing traditions of his day in this masterpiece. Numerous critics at the time criticized the unconventional chronological structure and self-proclaimed discursive method. In contrast, Tristram Shandy has endured all of the formal and technical changes that novels have undergone throughout time. It is now regarded as a masterpiece and a predecessor to postmodern metafictional books.

The French Lieutenant's Woman (1969) by John Fowles is among the finest instances of metafictional fiction. This book is about a nineteenth-century romance, and up to the thirteenth chapter, the narrative is flawless. The reader follows the fortunes of Charles, his fiancée, Ernestina, and a mysterious woman named Sarah. Fowles begins chapter thirteen with a sly flirtation with the reader: "I do not know. This story that I am telling is all imagination. These characters I create never existed outside my own mind" (85).He attempts several interpretations, as the reader will not experience a genuine finish since these ends are not closed. According to Brain McHale "double ending represents a minimal structure of nonending "(110).

Kurt Vonnegut's *Breakfast of Champions* (1972) is the narrative of "two lonely, skinny old men on a planet that was dying fast" (7). One of these individuals is Dwayne Hoover, a "fabulously well-to-do" Pontiac dealer, and the other is Kilgore Trout, a "unknown" and unsuccessful science-fiction writer. These two characters are destined to meet in Midland City, and Kilgore Trout's novel "*Now It Can Be Told*" will transform Dwayne Hoover into a "homicidal maniac." Obviously, there are so many distractions and subplots that the reader occasionally loses focus of the primary storyline. The novel criticizes a variety of issues, including slavery, racism, commercial greed, jingoism, ecology, capitalism, imperialism, overpopulation, etc., many of which are specifically directed at contemporary American society.

The Breakfast of Champions has several illustrations by Kurt Vonnegut. In addition to their primary function within the setting of the novel, these drawings are designed to lessen the text's emphasis on language. However, taken out of context, they do not have the same significance as they do in the text and next to the words on the page. One of the main reasons Vonnegut uses these examples is to show that language can't be replaced by other ways of communicating and that you can't get out of the prison-house of language.

The other reason Vonnegut made these illustrations was to depict a sense of futility; his realization that "I have no culture and I can't live without a culture anymore" (5). Vonnegut's critique of contemporary American culture would not have had the same effect without this work's metafictional aspect,. Since Vonnegut belongs to the same culture, and it is difficult to criticize an institution from inside, metafiction helps Vonnegut to distance himself from contemporary culture and have a deeper awareness of the disadvantages of being an American.

Another characteristic of metafictional novels is the problematic role of the author. As Patricia Waugh suggests, in the realist tradition, especially in the case of nineteenth-century realism, the authorial power is generally "derived from a firm belief in a commonly experienced, objectively existing world of history." (6). Therefore, for Waugh, the forms of fiction, and the conflict of languages and voices, are "resolved through their subordination to the dominant 'voice' of the omniscient, god-like author"(6).According to Waugh, the god-like power of the author over the text refers to "the well-made plot, chronological sequence, the rational connection between what characters 'do' and what they 'are', the causal connection between 'surface' details and the deep', scientific laws' of existence" (7). For the first time, Vonnegut blurs the line between author and text in *Slaughterhouse-Five* (1969), where the autobiographical "preface" appears as Chapter 1, by problematicalizing the "Introduction" and "story". Things get a little weirder, though, when Billy and Co. arrive at the German P.O.W. camp. "I was there," Vonnegut tells us (86).

In *Breakfast of Champions*, Vonnegut makes it impossible to comprehend the difference between the author and the text, and not just as a "character." Vonnegut after beaming down into the cocktail lounge of a Holiday Inn to keep an eye on his characters, he announces, "I was on par with the Creator of the Universe" (200). Here, Vonnegut compares an author to a god since both are all-powerful to construct a universe. On occasion, Vonnegut flexes his authorial muscles by destroying and remaking his world and predicting the future, but he also acknowledges his limited ability to govern his characters: "I could only guide their movements approximately" (202). Vonnegut ultimately loses all of his authorial control over his characters. Vonnegut's strategy of narrative intrusion is even more frequently used in the novel. The characters need the author as much as the author needs his characters in the text. Vonnegut challenges the author's dominance over the text because the authorial intrusions undermine the omniscient power of the author. For example, some factual information in the ordinary life of the author disrupts the fictional world he is creating "Patty Keene hadn't heard the big news yet. Neither had Dwayne, Neither had Kilgore Trout. I only found out about it the day before yesterday"(143). Or "I do not know who invented the body bag. I do know who invented Kilgore Trout. I did"(32). In addition, the plot is disrupted by the relationship between real-world personalities and imaginary ones.

In the novel, the act of narrative intrusion doubles, fictionalizes, and trivializes the author's identity, making it less all-knowing and all-powerful than the author in the realistic narrative tradition. As Waugh points out clearly, "the author attempts desperately to hang on to his or her real identity as creator of the text we are reading. What happens, however, when he or she enters it, is that his or her own reality is also called into question...The 'author' discovers that the language of the text produces him or her as much as lie or she produces the language of the text (Waugh 133).

In metafictional fiction, the author intrudes into the very text he is composing, questioning the god-like power of the realistic author and

breaking the narrative coherence. Authorial intrusion makes the author powerless in terms of his position in the text and structural control over the text.

Works cited :

1. Waugh, Patricia. *Metafiction: The Theory and Practice of Self-Conscious Fiction*. Routledge, Taylor & Francis Group, 1984. *Slaughterhouse 5*. Dial Press, 2009. (1969)
